


ESTD: 1999
www.voodayam.com

# వుదయం




హైదరాబాద్ | 04-03-2026 బుధవారం | సంపుటి : 26 | సంచిక : 353 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily
Simultaneously Published from Hyderabad, Adilabad, Karimnagar, Khammam, Guntur & Warangal | Follow us on

# హోరాహోరీ

## అమెరికా, ఇజ్రాయెల్ x ఇరాన్ పరస్పర దాడులతో
## అగ్నిగుండంగా మారిన పశ్చిమాసియా

- ఇరాన్ అధ్యక్ష భవనం, సైనిక శిక్షణా సంస్థ, నతాంజ్ అణుశుద్ధి కర్మాగారంపై ఇజ్రాయెల్ దాడులు
- గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై, ఎంబసీలపై కొనసాగుతున్న ఇరాన్ ప్రతిదాడులు
- ఆరుగురు అమెరికన్ సైనికుల మృతి
- ఈ యుద్ధం నాలుగైదు వారాలు కొనసాగవచ్చు : ట్రంప్
- పశ్చిమాసియాలోని అమెరికన్లు తక్షణమే అక్కడి నుంచి తరలిపోవాలని సూచన



ఇరాన్‌లోని నతాంజ్ అణు శుద్ధి కేంద్రంపై దాడి దృశ్యం. ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ ధ్రువీకరణ, దాడుల తర్వాత సేకరించిన హై రిజల్యూషన్ ఉపగ్రహ చిత్రాలను విశ్లేషించినట్టు తెలిపింది

**వుదయం డెస్క్, మార్చి 3:** ఇరాన్ అధ్యక్ష భవనంపై వైమానిక దాడులు చేసినట్టు ఇజ్రాయెలీ సైన్యం ప్రకటించింది. అధ్యక్ష భవన సముదాయంపై, సుప్రీం జాతీయ భద్రతా మండలి కార్యాలయ భవనంపై పలు బాంబులను, క్షిపణులను వేసినట్టు టెలిగ్రాంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో ఐడిఎఫ్ పేర్కొంది. వీటితో పాటుగా, సైనిక శిక్షణా సంస్థను, అదనపు కీలక ప్రభుత్వ మౌలిక సదుపాయాలను కూడా లక్ష్యంగా చేసుకొని దాడి చేసినట్టు తెలిపింది. ఇరాన్ మాజీ సుప్రీం నాయకుడు అయతొల్లా అలీ ఖమైనీ ఈ ఆవరణను ఉపయోగించుకునే వాడని ఐడిఎఫ్ తెలిపింది. కాగా, ఖమేనీని శనివారంనాడు ఆయన ఇంటి ఆవరణలోనే యుఎస్- ఇజ్రాయెలీ దాడులలో హతమార్చిన విషయం తెలిసిందే.



రియాద్‌లోని యుఎస్ అంబాసీ పై ఇరాన్ దాడుల చిత్రం

### ఇరాన్ అణు భవన సముదాయం విధ్వంసం?

నతాంజ్ ప్రాంతంలోని ఇరాన్ అణు భవన సముదాయంలో

మిగతా 2లో

### గల్ఫ్‌లో కోటి మంది భారతీయులు

గల్ఫ్ ప్రాంతంలో దాదాపు కోటిమంది భారత పౌరులు పని చేస్తూ, నివసిస్తున్నారు. వారి సంక్షేమం, శ్రేయస్సు అత్యంత ముఖ్యం. వారిని ప్రతికూలంగా ప్రభావితం చేసే ఏ అభివృద్ధినీ మనం పట్టించుకోకూడదు. మన వాణిజ్యం, ఇంధన సరఫరా లంకెలు కూడా ఈ భౌగోళిక ప్రాంతాన్ని దాటుకొని వెడతాయి. ఇక్కడ ఏదైనా పెద్ద అంతరాయం ఏర్పడితే భారత ఆర్థిక వ్యవస్థపై అది తీవ్రమైన పరిణామాలను కలిగిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా శ్రామిక శక్తిలో భారత జాతీయులు ప్రముఖంగా ఉన్న దేశంగా, భారత్ కూడా వాణిజ్య నౌకలపై దాడులను గట్టిగా వ్యతిరేకిస్తుంది. గత కొన్ని రోజులుగా ఇటువంటి దాడుల ఫలితంగా ఇప్పటికే కొంతమంది భారతీయ పౌరులు ప్రాణాలు కోల్పోయారు లేదా తప్పిపోయారు, అని భారత ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది.



# ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయొద్దు

- 99 రోజుల ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలి
- ఈనెల 6 నుంచి జూన్ 12 వరకు జరిగే ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలి
- ప్రభుత్వం ఇస్తున్న రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు
- విద్యావ్యవస్థలో తీసుకువస్తున్న మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- ప్రభుత్వ ఆస్పత్రులను మెడికల్ కాలేజీలతో అనుసంధానం చేయాలి
- మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు ప్రతినెలా బిల్లుల చెల్లించాలి
- సచివాలయంలో కలెక్టర్ల సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి

**అయిదు దశల్లో 99 రోజుల యాక్షన్ ప్లాన్**

- ప్రణాళిక శాఖ ఈ కార్యక్రమానికి నోడల్ శాఖ గా వ్యవహరిస్తుంది
- ఏప్రిల్ 2న గ్రామ స్థాయిలో గ్రామ సభల నిర్వహణ
- ఏప్రిల్ 16న మండల స్థాయిలో కార్యక్రమం
- మే 2న నియోజకవర్గ స్థాయి కార్యక్రమం
- మే 22న జిల్లా స్థాయిలో కార్యక్రమం
- జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుక

**శాఖల వారీగా 10 వివిధ థీమ్ లతో 99 రోజుల కార్యక్రమం**

1. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పరిసరాల పరిశుభ్రత. ప్రభుత్వ ఆఫీసుల్లో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్
2. ఆరోగ్యం 3. అరైవ్.. అలైవ్
4. సంక్షేమం, 5. పిల్లల భద్రత.. డ్రగ్స్ కు అడ్డుకట్ట
6. రైతు సంక్షేమం.. వ్యవసాయం, 7. విద్య
8. యువత.. క్రీడలు, 9. మహిళలు
10. పర్యావరణం

**హైదరాబాద్, మార్చి 3 (వుదయం ప్రతినిధి) :** సంక్షేమ పథకాలు.. అభివృద్ధి పనులు, ప్రజోపయోగ కార్యక్రమాలను రాష్ట్ర ప్రజలకు మరింత చేరువ చేయాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో నిర్వహించతలపెట్టిన 99 రోజుల 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'కార్యక్రమంలో వార్డు సభ్యులు, సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు, ఛైర్మన్లు, కార్పొరేటర్లు, మేయర్లు, సెలబ్రెటీలను భాగస్వాములను చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. అందుకోసం వార్డు సభ్యులు, సర్పంచులు, ఛైర్మన్లు, కార్పొరేటర్లు, మేయర్లు అందరికీ జిల్లా కేంద్రాల్లో ఒక రోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని సూచించారు. వారి విధులు, బాధ్యతలకు సంబంధించి అవగాహన కల్పించడంతో పాటు ప్రింటెడ్ మెటీరియల్ అందించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకు జరగనున్న ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని సూచించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి... పరిపాలనలో వేగం, సమన్వయం, లక్ష్య సాధనపై కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ను నమ్మి పట్టం కట్టారన్న సీఎం వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ బృహత్తర యజ్ఞంలో కలెక్టర్లు భాగస్వాములై..

మిగతా 2లో

# ఇరాన్ క్షిపణులను అడ్డుకున్న గల్ఫ్ దేశాలు

**వుదయం డెస్క్,మార్చి 3 :** ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ చేసిన దాడుల అనంతరం, ఇరాన్ గల్ఫ్ దేశాలపై చేపట్టిన ప్రతీకార దాడులతో ఆయా దేశాలు కూడా తమ రక్షణ కోసం చర్యలు ప్రారంభించాయి. ఈ నేపథ్యంలో వారు అడ్డుకున్న క్షిపణుల సంఖ్యను ప్రతి గల్ఫ్ దేశం ప్రకటిస్తోంది. తాము 73 ఇరానియన్ క్షిపణులను అడ్డుకున్నామని మంగళవారం బహ్రెయిన్ కటించగా, శనివారం నుంచి ప్రారంభమైన దాడులలో 755 డ్రోన్లను, 172 ఇరానియన్ క్షిపణులను అడ్డుకున్నట్టు యుఎఇ తెలిపింది. శనివారం నుంచి ఇరాన్ ప్రయోగిస్తున్న క్షిపణులు, డ్రోన్లలో 73 క్షిపణులను, 91 డ్రోన్లను తాము అడ్డుకున్నామని బహ్రెయిన్ సైన్యం ఒక ప్రకటనలో తెలిపింది. దేశంలోని అమెరికా నావికాదళ స్థావరంపై ఇరాన్ పలు దాడులు చేసింది. ఖతార్ రెండు ఫైటర్ జెట్లను సోమవారం కూల్చినట్టు పేర్కొంది. ఖతారీ గగనతలంలోకి వస్తున్న బాంబర్లను పర్యవేక్షించి, నిబంధనలకు అనుగుణంగా వారు ఖతారీ గగనతలంలోకి వచ్చారని పైలెట్లకు తెలిపామని, ఆ సమయంలో

మిగతా 2లో





ప్రపంచ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సంపూర్ణ రక్తవర్ణ చంద్రగ్రహణం కనువిందు చేసింది. చందమామ పూర్తి రక్తవర్ణంలో మెరిసిపోయింది. భారతదేశంలోని పలు ప్రాంతాలతో పాటు.. ఉత్తర అమెరికా, న్యూజిలాండ్, ఫిలిప్పీన్స్, కాలిఫోర్నియాలో సంపూర్ణచంద్రగ్రహణం స్పష్టంగా కనిపించింది.

# మౌనం తటస్థత కాదు

## మోడీ ధోరణిపై సోనియా విమర్శ






**న్యూఢిల్లీ, మార్చి 3 (వుదయం) :** ఇరాన్ సుప్రీం నాయకుడు ఆయతుల్లా అలీ ఖమేనీ హత్యపై మోడీ ప్రభుత్వం మౌనం వహించడం తటస్థత కాదని, అది ఒక పరాజయమని, భారత విదేశాంగ విధానం దిశ, విశ్వసనీయతపై తీవ్రమైన సందేహాలను లేవనెత్తుతుందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ మంగళవారం మోడీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. బడ్జెట్ సమావేశాల రెండవ విడతకు పార్లమెంటు తిరిగి సమావేశమైనప్పుడు, అంతర్జాతీయ వ్యవస్థ విచ్ఛిన్నతపై ప్రభుత్వం కలవరపరిచే మౌనం గురించి

మిగతా 2లో

# రెండో సీటు కోసం హస్తం వ్యూహం


- రాజ్యసభపై కాంగ్రెస్ కసరత్తు
- రెండో స్థానం కోసం వ్యూహం
- రాష్ట్ర పర్యటనలో సీఎం, టీపీసీసీకి రాహుల్ దిశానిర్దేశం
- నేడో, రేపో ఢిల్లీకి రేవంత్, మహేశ్‌కుమార్ గౌడ్
- అభిషేక్ సింఘ్వీకి మళ్లీ అవకాశం
- ఒక పదవి కోసం ఎనిమిది మంది పోటీ



**హైదరాబాద్, మార్చి 3 (వుదయం ప్రతినిధి) :** తెలంగాణలో రాజ్యసభ అభ్యర్థులపై కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఒకటి, రెండు రోజుల్లో అభ్యర్థుల పేర్లను ప్రకటించేందుకు సిద్ధమవుతున్నది. ప్రస్తుత రాజ్యసభ సభ్యులు కేఆర్ సురేశ్ రెడ్డి (బీఆర్ఎస్ ), అభిషేక్ మను సింఘ్వీ (కాంగ్రెస్ )ల పదవీకాలం ఈ ఏడాది ఏప్రిల్ 9తో ముగియనున్న నేపథ్యంలో ఈ సారి రెండు స్థానాలూ తన ఖాతాలో జమా చేసుకునేందుకు వ్యూహాలు రచిస్తున్నది. అయితే ఈ రెండు స్థానాల్లో ఒక స్థానం మళ్లీ అభిషేక్ సింఘ్వీకే ఖాయం అనే చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతుంది. సీనియర్ నేత కావడం, న్యాయవాదిగా సుప్రీంకోర్టులో పార్టీ తరఫున అనేక కేసుల్లో వాదించిన సేవలు ఆయనకు అదనపు అర్హతలుగా ఉన్నాయి.. కే కేశవరావు రాజీనామా తర్వాత ఏర్పడిన రెండేళ్ల స్వల్పకాలం మాత్రమే ఆయనకు అవకాశం దక్కింది. దీంతో సింఘ్వీ పునర్నియామకం లాంఛనమే అనే ప్రచారం జరుగుతున్నది. కాగా మిగిలిన ఒక ఎంపీ పదవి కోసం ఆశావాహుల నుంచి తీవ్ర పోటీ ఉంది. దీంతో మిగిలిన ఒక్క అభ్యర్థిత్వాన్ని ఎవరికి ఖరారు చేయాలనే ఆలోచనతో ఉన్న అధిష్టానం.. అభ్యర్థిత్వాల ఖరారుకు మరో రెండు రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్‌లను ఢిల్లీకి పిలిపించుకునే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఇటీవల హైదరాబాద్ కు వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. రాజ్యసభ అభ్యర్థిత్వాలపై సీఎం, టీపీసీసీ చీఫ్‌లకు దిశానిర్దేశం చేసినట్లు ప్రచారం జరుగుతున్నది. అభ్యర్థులను ఖరారు చేసేందుకు ఢిల్లీకి రావాలని సూచించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ప్రస్తుతం మిగిలిన మరో సీటు కోసం సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీ వీహెచ్, మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, వినయ్‌కుమార్, జెట్టి కుసుమకుమార్‌లు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. వీరిలో ఎవరివైపు మొగ్గు చూపుతారన్నది ఆసక్తికరంగా మారింది. తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఇటీవల ఢిల్లీ వెళ్లారు.. జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేని కలిశారు. వీహెచ్, జెట్టి కుసుమకుమార్‌లో ఎవరో ఒకరికి టికెట్ ఇవ్వాలని జగ్గారెడ్డి ఖర్గేను కోరారు. వంశీచంద్‌రెడ్డి పేరు కూడా గట్టిగానే వినిపిస్తోంది. వీరిలో పాటు బీసీ, మైనార్టీ కోటాలో మరికొందరు కూడా ఎంపీ పదవి కోరుతున్నారు. బెల్లయ్య నాయక్, దొమ్మాటి సాంబయ్య పేర్లు కూడా ప్రస్తావించినట్లు తెలిసింది. కాగా అధిష్టానం సామాజిక సమీకరణలు దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయని బలమైన నేతలకు అవకాశం ఇస్తారనే చర్చ కూడా జరుగుతోంది.

మిగతా 2లో

# ఇబ్రహీంపట్నం ఎన్నికకు మూడు వారాల గడువు




**హైదరాబాద్, మార్చి 3 (ఎఎంఎస్) :** పెండింగ్ లో ఉన్న ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికపై హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. రాబోయే మూడు వారాల్లోపు ఈ ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను ఆదేశించింది. కౌన్సిలర్లు ఎవరి ఒత్తిడికి లోనవ్వకుండా స్వచ్ఛందంగా తమ మద్దతును తెలుపుకునేలా చర్యలు తీసుకోవాలని కోర్టు స్పష్టం చేసింది. చైర్మన్ ఎన్నికపై తుది నిర్ణయం తీసు కునే అధికారం ఎన్నికల రిటర్నింగ్ అధికారిదేనని కోర్టు తేల్చి చెప్పింది. ప్రస్తుతం ఉన్న సందిగ్ధతను తొలగించి ఎన్నికల ప్రక్రియను మూడు వారాల్లోగా పూర్తి చేసి, నూతన పాలకవర్గాన్ని ప్రకటించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

మిగతా 2లో

# చెట్ల నరికివేతకు సవాల్: మూసీకి బ్రేక్

- మూసీ ఒడ్డున భారీగా చెట్ల నరికివేతను అడ్డుకోండి
- ఎన్‌హెచ్‌ఆర్‌సీని ఆశ్రయించిన న్యాయవాది రామారావు
- జాతీయ మానవ హక్కుల కమిషన్‌లో కేసు నమోదు




**హైదరాబాద్, మార్చి 3 (ఎఎంఎస్) :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు పనులకు బ్రేక్ పడింది. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా.. మూసీ నది ఒడ్డున భారీగా చెట్లను నరికివేస్తున్నారంటూ ప్రముఖ మానవ హక్కుల న్యాయవాది ఇమ్మనేని రామరావు ఇటీవల జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ)ను ఆశ్రయించారు. ఆ ప్రాజెక్టుపై జాతీయ మానవ హక్కుల కమిషన్‌లో రామారావు కేసు నమోదు చేశారు. మూసీ ప్రాజెక్టు పేరు చెప్పి.. ఆ నది చుట్టుపక్కల పర్యావరణ విధ్వంసం జరుగుతోందని.. దీన్ని అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు. మూసీ పరివాహకంలో ఉన్న లంగర్ హౌస్, నార్సింగి, రాందేవ్‌గూడ ప్రాంతాల్లో ఎలాంటి సమగ్ర అధ్యయనం లేకుండానే.. ఎప్పటి నుంచో ఉన్న వేలాది మహా వృక్షాలను నరికేస్తున్నారని ఫిర్యాదులో వెల్లడించారు. చెట్లను తొలగించడంతో పర్యావరణ, సామాజిక ప్రభావంపై ఎలాంటి సోషల్ ఇంపాక్ట్ స్టడీ చేపట్టకుండానే ప్రభుత్వం పనులు ప్రారంభించిందని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. మూసీ నది తీరాన్ని తీవ్రంగా ధ్వంసం చేస్తున్నారని.. దాని వల్ల ప్రజల జీవనాధారంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే చెట్ల నరికివేతను వెంటనే ఆపాలని.. ప్రాజెక్ట్ అమలు సంస్థ అయిన మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఈవీ నరసింహా రెడ్డికి ఆదేశాలు జారీ చేయాలని ఎన్‌హెచ్‌ఆర్‌సీని లాయర్ ఇమ్మనేని రామారావు కోరారు. అదే సమయంలో పర్యావరణానికి హాని చేసే పనులను ఆపేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ మూసీ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ కారణం గా ప్రభావితం అయ్యే కుటుంబాలకు తగిన పరిహారం అందించాలని పేర్కొన్నారు.

మిగతా 2లో

# అత్యధికంగా విద్యుత్ డిమాండ్

- మంగళవారం ఉదయం నమోదైన 18139 మెగావాట్ల గరిష్ఠ విద్యుత్
- అవసరాన్ని విజయవంతంగా నెరవేర్చాం
- భవిష్యత్తులో ఎదురయ్యే ఎటువంటి పరిస్థితికైనా సిద్ధం
- విద్యుత్ సంస్థలను అభినందిస్తున్నా : డిప్యూటీ సీఎం భట్టి

2



## చెట్ల నరికివేతకు సవాల్
# మూసీకి బ్రేక్

**మొదటి పేజీ తరువాయి..**

లాయర్ ఇమ్మనేని రామారావు చేసిన ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న హెచ్‌ఆర్‌సీ.. కేసు నమోదు చేసి దర్యాప్తును మొదలుపెట్టింది. పర్యావరణాన్ని నాశనం చేస్తుంటే చూస్తూ ఊరుకోబోమని పేర్కొన్న ఇమ్మనేని రామారావు.. మూసీ తీరాన్ని రక్షించేందుకు చట్టపరంగా తమ పోరాటం కొనసాగుతుందని తేల్చి చెప్పారు. మరో వైపు.. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు పనులకు అడుగడుగునా ఆటంకాలు ఎదురవుతున్నాయి. మూసీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న జనాలను బలవంతంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఖాళీ చేయిస్తోందని.. ఇప్పటికే స్థానికులు, ప్రతిపక్షాలు తీవ్ర ఆరోపణలు చేశాయి. అదే సమయంలో గాంధీ సరోవర్ ప్రాజెక్టులో భాగంగా మూసీ ఒడ్డున భారీ మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటుకు సన్నాహాలు చేస్తోన్న రాష్ట్ర ప్రభుత్వం దాని కోసం భారీగా అక్కడ భారీగా ఇండ్లు, నిర్మాణాల కూల్చివేతలకు దిగిందన జరుగుతున్నాయని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా మరో అంశం తెరపైకి వచ్చింది.



# అత్యధికంగా విద్యుత్ డిమాండ్



**హైదరాబాద్, మార్చి 3 (వుదయం ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్రం మరోసారి తన అప్రతిహత ప్రగతిని చాటుకుంది. రాష్ట్ర చరిత్రలో అత్యధికంగా మంగళవారం ఒక్క రోజే 18,139 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ తో ఆల్ టైం రికార్డు సృష్టించింది. రాష్ట్ర విద్యుత్ సంస్థలు మంగళవారం ఉదయం 11:01 గంటలకు నమోదైన 18,139 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్‌ను ఎలాంటి అంతరాయం లేకుండా సమర్థవంతంగా నిర్వహించాయి, ఇది రాష్ట్ర చరిత్రలో ఇప్పటివరకు నమోదైన అత్యధిక గరిష్ట డిమాండ్ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర విద్యుత్ సంస్థ చరిత్రలోనే గరిష్ట డిమాండ్ ను ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా పూర్తిచేసి నాణ్యతతో కూడిన విద్యుత్ సరఫరా చేసిన విద్యుత్తు రంగంలోని ఉన్నతాధికారులు, యావత్ సిబ్బందికి డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. ఈ మైలురాయి తెలంగాణ ఆర్థిక వృద్ధి, కార్యనిర్వహణ సామర్థ్యం, అద్భుత సమన్వయానికి నిదర్శనం అని అందులో పేర్కొన్నారు. భౌగోళికంగా చిన్న రాష్ట్రం అయినప్పటికీ, పెద్ద రాష్ట్రాల గరిష్ట లోడ్లను సమానంగా లేదా అధిగమించే స్థాయికి చేరుకున్నామని హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రగతి పారిశ్రామిక, వ్యవసాయ, పట్టణాభివృద్ధిలో మన వేగాన్నిస్పష్టం చేస్తోందన్నారు. సమకాలీన అవసరాలను తీర్చడంతో పాటు రాబోయే వేసవి గరిష్ట డిమాండ్‌లకు ముందస్తు ప్రణాళికలతో తెలంగాణ పూర్తిగా సిద్ధంగా ఉందని భట్టి తెలిపారు. బలమైన గ్రిడ్ వ్యవస్థ, ముందుచూపు ప్రణాళిక, సమన్వయంతో ఉన్న వ్యవస్థ మన బలం అన్నారు. తెలంగాణ విద్యుత్ రంగం అభివృద్ధిని ముందుకు నడిపేలా రూపుదిద్దుకుందని చెప్పారు. కంట్రోల్ రూమ్ ల నుంచి నుంచి ఫీల్డ్ సిబ్బంది వరకు ప్రతి ఒక్కరి కృషితోనే ఈ విజయాన్ని సాధించామని చెప్పారు.

**జాతీయ స్థాయిలో తెలంగాణ ప్రతిభ...**

18,139 మెగావాట్ల గరిష్ట డిమాండ్‌తో తెలంగాణ రాష్ట్రం, సుమారు 19,900 మెగావాట్ల గరిష్ట డిమాండ్‌ను నమోదు చేసిన మధ్యప్రదేశ్, అలాగే 19,600–20,600 మెగావాట్ల మధ్య గరిష్ట డిమాండ్ నమోదైన రాజస్థాన్ వంటి పెద్ద రాష్ట్రాలకు సమానంగా నిలిచింది అన్నారు. భూభాగం, జనాభా పరంగా చిన్నదైనా తెలంగాణ తన సామర్థ్యాన్ని చాటింది అన్నారు. అదే విధంగా పంజాబ్, హర్యానా, ఝార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ వంటి పారిశ్రామిక రాష్ట్రాల కంటే ఎక్కువ గరిష్ట డిమాండ్‌ను తెలంగాణ నమోదు చేసిందనీ భట్టి ఆ ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ భౌగోళికంగా చిన్నదైనా, అధిక విద్యుత్ వినియోగ సాంద్రత కలిగిన రాష్ట్రంగా నిలుస్తోందని వెల్లడించారు. ఐటీ, ఔషధ తయారీ, తయారీ రంగం, సాగునీటి విస్తరణ వంటి రంగాల్లో వేగవంతమైన వృద్ధి దీనికి ప్రధాన కారణం అని డిప్యూటీ సీఎం వివరించారు.

**వేగవంతమైన డిమాండ్ పెరుగుదల..**

తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పెరుగుదల స్పష్టంగా కనిపిస్తోంది అన్నారు.

**2023-24 :**

- గరిష్ట డిమాండ్ 15,623 మెగావాట్లు (08.03.2024)
- 2024–25 గరిష్ట డిమాండ్: 17,162 మెగావాట్లు (20.03.2025)
- 2025–26 (మునుపటి గరిష్టం): 17,162 మెగావాట్లు
- 2026 (ప్రస్తుతం): 18,139 మెగావాట్లు (03.03.2026) – కొత్త గరిష్ట దశలోకి ప్రవేశించామని వివరించారు.



## ఇబ్రహీంపట్నం ఎన్నికకు
# మూడు వారాల గడువు

**మొదటి పేజీ తరువాయి..**

ఈ మేరకు ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికపై హైకోర్టు మంగళవారం విచారణ జరిపింది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల్లో పాలకవర్గాలు కొలువుదీరిన నేపథ్యంలో.. ఇబ్రహీంపట్నంలోనూ ఆ మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఎన్నిక విషయంలో ఇంకా ఆలస్యం జరిగితే దాని ప్రభావం అభివృద్ధిపై పడుతుందని కోర్టు అభిప్రాయపడింది. ఇదిలావుంటే.. గత నెలలో మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక సమయంలో 19వ వార్డు బీఆర్‌ఎస్ కౌన్సిలర్ ఆకుల యాదగిరి కనిపించకుండా పోవడం కలకలం రేపింది. దీంతో తన తండ్రిని ప్రత్యర్థి పార్టీ నేతలు కిడ్నాప్ చేశారంటూ యాదగిరి కుమారుడు హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక ప్రక్రియపై స్టే విధించింది. అయితే, స్టే ఉత్తర్వులు వచ్చే సమయానికే ఎన్నిక ముగిసిందని, బీఆర్‌ఎస్ అభ్యర్థి సుదర్శన్ రెడ్డి మెజారిటీ సాధించారని ఆయన తరపు న్యాయవాదులు వాదించారు. ఇరు పక్షాల వాదనలు విన్న ధర్మాసనం ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికను మూడు వారాల్లోపు పూర్తి చేయాలని తుది తీర్పును వెలువరించింది.

## ఇరాన్ క్షిపణులను
# అడ్డుకున్న గల్ఫ్ దేశాలు

**మొదటి పేజీ తరువాయి..**

వారు దోహా వెడుతున్న తీరుతో వారిని ముప్పుగా భావించి, గల్ఫ్ జలాల వద్ద కూల్చివేశామని విదేశాంగ శాఖ అధికారిక ప్రకటన వెలువడింది. పైలెట్ల గురించి తమకు సమాచారం లేదని తెలిపారు. కాగా, తాము మొత్తం 172 ఇరాన్ క్షిపణులను కూల్చివేశామని యుఎఇ రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. మొత్తం 186 క్షిపణులు చొచ్చుకు వచ్చాయని, అందులో 13 విఫలమై సముద్రంలో పడగా, ఒకటి యుఎఇ భూభాగాన్ని తాకిందని రక్షణ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి తెలిపారు. అలాగే, 812 ఇరానీ డ్రోన్లను గుర్తించామని, అయితే అందులో 755ని మాత్రమే అడ్డుకోగలిగామని, 57 దేశంలో పడ్డాయని అన్నారు. తాము ఎనిమిది క్రూజ్ మిస్సైళ్లను కనుగొని, విధ్వంసం చేశామని, దీని వలన కొంత అనుషంగిక నష్టం వాటిల్లింది, అలాగే ముగ్గురు మరణాలు, 68 మంది స్వల్పంగా గాయపడ్డారని తెలిపారు. అలాగే పౌర సౌకర్యాలకు నష్టం వాటిల్లిందని చెప్పారు.

# రెండో సీటు కోసం హస్తం వ్యూహం



**మొదటి పేజీ తరువాయి..**

మరి అధిష్టానం ఎవరివైపు మొగ్గు చూపుతుందనేది ఆసక్తికరంగా మారింది.

**ఎత్తుగడలకు పదును...**

రాజ్యసభ ఎన్నికల చదరంగంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు తమ ఎత్తుగడలకు పదును పెడుతున్నాయి. సంఖ్యాబలం తక్కువగా ఉన్నా సరే పోటీకి దిగడం ద్వారా రాజకీయ ప్రయోజనం పొందాలని బీఆర్‌ఎస్ భావిస్తుండగా, క్లీన్ స్వీప్ చేయాలని కాంగ్రెస్ పట్టుదలగా ఉంది. రాజ్యసభ ఎన్నికల్లో గెలుపుపై నమ్మకం లేని ప్రతిపక్ష బీఆర్‌ఎస్ పార్టీ... కొన్ని విషయాల్లో కాంగ్రెస్ పార్టీని ఇబ్బంది పెట్టాలనే ఆలోచనతో ఉంది. అసెంబ్లీలో ఉన్న 119 మంది ఎమ్మెల్యేల లెక్కల ప్రకారం ఒక్కో అభ్యర్థి గెలవడానికి దాదాపు 60 ఓట్లు అవసరం. ప్రస్తుతం బీఆర్‌ఎస్‌కు ఉన్న బలం రీత్యా గెలుపు సాధ్యం కాకపోయినా, ఒక మైనార్టీ అభ్యర్థిని పోటీలో నిలబెట్టడం ద్వారా కాంగ్రెస్‌ను ఆత్మరక్షణలో పడేయాలని చూస్తున్నారు. ఒకవేళ తమ అభ్యర్థికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ఓటు వేస్తే, మైనార్టీల వ్యతిరేకిగా ముద్ర వేయవచ్చనేది ప్రతిపక్ష పార్టీ ఆలోచన. ఈ ఎత్తుగడ ద్వారా కాంగ్రెస్ తన అభ్యర్థుల ఎంపికలో మార్పులు చేసుకునేలా ఒత్తిడి తేవడమే ప్రధాన లక్ష్యం.

**ఫిరాయింపు ఎమ్మెల్యేలకు అగ్నిపరీక్ష...**

బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేలను ఇరకాటంలో పెట్టడం కూడా ఈ పోటీ వెనుక ఉన్న మరో ఉద్దేశం అనే ప్రచారం జరుగుతున్నది. రాజ్యసభ ఎన్నికల ప్రక్రియలో పార్టీలు విప్ జారీ చేసే అధికారం కలిగి ఉంటాయి. అయితే ఓటింగ్ రహస్య బ్యాలెట్ పద్ధతిలో జరుగుతుంది. ఎవరు ఎవరికి ఓటు వేశారనేది పార్టీ ఏజెంట్లకు స్పష్టంగా తెలుస్తుంది. పార్టీ ఆదేశాలను ఉల్లంఘించి ఓటు వేస్తే పదవి పోతుందనే భయం ఒకవైపు, సొంత పార్టీకి వ్యతిరేకంగా వెళ్లలేని పరిస్థితి మరోవైపు ఫిరాయింపు ఎమ్మెల్యేలను వెంటాడుతున్నాయి. విప్ ఉల్లంఘనపై అనర్హత వేటు పడుతుందా లేదా అనే అంశంపై సుప్రీంకోర్టులో గతంలో భిన్నమైన తీర్పులు ఉన్నా, రాజకీయంగా వారిని దోషులుగా నిలబెట్టాలని బీఆర్‌ఎస్ ఆశిస్తోంది.

**రెండు సీట్లు గెలుచుకునే బలం కాంగ్రెస్‌కు...**

ప్రస్తుతం శాసనసభలో కాంగ్రెస్‌కి 64 మంది సొంత ఎమ్మెల్యేలు ఉండగా, బీఆర్‌ఎస్ నుంచి వచ్చిన వారితో కలిపి ఆ సంఖ్య 73కి పెరిగింది. ముగ్గురు పోటీలో ఉంటే రెండు స్థానాలను గెలవడానికి కావాల్సిన ఓట్లు సుమారు 80 ఓట్లు. మజ్లిస్ మద్దతుతో సాధించడం పెద్ద కష్టమేమీ కాదు. మజ్లిస్ పార్టీ మద్దతు కూడా కాంగ్రెస్‌కే ఉండే అవకాశం ఉండటంతో సంఖ్యాపరంగా అధికార పార్టీకి ఎటువంటి ఢోకా లేదు. బీఆర్‌ఎస్ పోటీ పెడితే మాత్రం ప్రతి ఓటును జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత సీఎం రేవంత్ రెడ్డిపై ఉంటుంది. ఏమాత్రం తేడా వచ్చినా అది ప్రభుత్వంపై రాజకీయ ఒత్తిడిని పెంచుతుంది.

# హోరాహోరీ

**మొదటి పేజీ తరువాయి..**

కొత్తగా మళ్లీ విధ్వం సం జరిగి నట్టు ఉపగ్రహ చిత్రాలు చూపుతున్నాయి. సోమవారంనాడు నిఘా సంస్థ వాంటర్ ఈ చిత్రాలను ప్రచురించింది. సెంట్రల్ ఇరాన్ లో గల ఈ కాంప్లెక్స్‌లోని మూడు భవనాలు దాడికి గురైనట్టు చిత్రాలు చూపుతున్నాయి. వాంటర్ విశ్లేషణ ప్రకారం అవి, భూగర్భ ఇంధన శుద్ధి భవన సముదాయానికి సిబ్బంది, వాహన ద్వారాలు. అంతర్జాతీయ అణుశక్తి సంస్థ (ఐఎఇఎ) కూడా ఇదే విధమైన అంచనాను వేసింది, ఎటువంటి రేడియోలాజికల్ పరిణామాలు లేకపోవచ్చు అని అది పేర్కొంది. తాజా చిత్రాలు గత సంవత్సరం అమెరికా వైమానిక దాడి వల్ల జరిగిన నష్టాన్ని కూడా చూపిస్తున్నాయి, మిడ్‌నైట్ హామర్ అనే అమెరికా ఆపరేషన్‌లో అనేక ఇరానియన్ అణు కేంద్రాలు లక్ష్యంగా చేసుకున్నారు.

**అమెరికన్ ఎంబసీలపై దాడులు..**

ఇరాన్‌లో శనివారం నుంచి పలు నగరాలపై అమెరికా, ఇజ్రాయెల్ ఉమ్మడిగా చేస్తున్న నేపథ్యంలో పలు చోట్ల అమెరికా రాయబార కార్యాలయాలు కూడా దాడికి గురయ్యాయి. గల్ఫ్ ప్రాంత వ్యాప్తంగా ఇరాన్ ప్రతీకార దాడులు ప్రారంభించి, భూమిపై, సముద్రంపై ఉన్న లక్ష్యాలను ధ్వంసం చేస్తోంది. సోమవారం రాత్రి సౌదీ అరేబియాలోని రియాద్‌లో గల అమెరికన్ కాన్సలేట్‌పై దాడి జరిగింది. ఇజ్రాయెలీ చర్యలకు ప్రతిగా ఇరాన్ క్షిపణులు, డ్రోన్లతో దాడి చేసింది. విదేశీ మిషన్లను ఉంచే రియాద్ డిప్లొమాటిక్క్వార్టర్ నుంచి నల్లటి పొగ రావడం చూశామని ప్రత్యక్ష సాక్షులు చెప్పగా, రెండు డ్రోన్లతో యుఎస్ ఎంబసీపై దాడి చేశారని సౌదీ రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. కాగా, విధ్వంసం స్వల్పంగా మాత్రమే జరిగిందని పేర్కొంది. సోమవారంనాడు కువైట్, జోర్డాన్‌లలో గల ఎంబసీలపై దాడులు జరిగాయి. భద్రతా ముప్పువల్ల జోర్డాన్‌లో గల ఎంబసీలోని సిబ్బంది భవనాన్ని వదిలివెళ్లిపోయినట్టు జోర్డాన్ ఒక సోషల్ మీడియా పోస్టులో పేర్కొంది. ఇరాన్ సుప్రీం నాయకుడు అయతొల్లా అలీ ఖమేనీ మృతికి సంతాపంగా ప్రపంచవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు జరుగుతున్నాయి. పాకిస్తాన్‌లో కరాచీ, లాహోర్ కాన్సొలేట్ల బయట పలు నిరసనల ప్రదర్శనలు జరిగాయి. ఇటువంటి ఘర్షణలే ఇరాక్‌లోని బాగ్దాద్ ఎంబసీ బయట కూడా జరిగాయి. తమ రాయబార కార్యాలయాలపై దాడులకు, ఆరుగురు అమెరికన్ సైనికుల మరణానికీ ప్రతీకారం తీర్చుకుంటామని యుఎస్ అధ్యక్షుడు ప్రతిజ్ఞ చేశారు. ఈ ఆపరేషన్లు నాలుగు లేదా ఐదువారాల వరకూ కొనసాగవచ్చనిఅమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. పశ్చిమాసియాలో నివసిస్తున్న అమెరికన్లను వెంటనే అక్కడ నుంచి బయలుదేరవలసిందిగా ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఈ ప్రాంతం వ్యాప్తంగా పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా వారి భద్రతకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. మధ్య ప్రాచ్యంలో ఉంటున్న అమెరికా పౌరుల భద్రత, రక్షణ మా తొలి ప్రాధాన్యత అని సెక్రెటరీ ఆఫ్ స్టేట్ మార్కో రూబియో ఒక వీడియో సందేశంలో పేర్కొన్నారు. బహ్రెయిన్, ఈజిప్టు, ఇరాన్, ఇరాక్, ఇజ్రాయెల్, వెస్ట్బాం క్, గాజా, జోర్డాన్, కువైట్, లెబెనాన్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా, సిరియా, యుఎఇ, యెమన్‌లలో ఉంటున్నఅమెరికన్ పౌరులను ఉద్దేశించి ఈ సూచన చేశారు. గల్ఫ్ ప్రాంతం పెద్ద ప్రవాస సమూహాలు, కీలకమైన ఇంధన మౌలిక సదుపాయాలను కలిగి ఉండటంతో ఈ దాడుల సంభావ్యత గురించి ఆందోళనలను లేవనెత్తుతోంది.

# మౌనం తటస్థత కాదు



**మొదటి పేజీ తరువాయి..**



బహిరంగంగా, తప్పించుకునే ప్రయత్నం చేయకుండా చర్చించాలని మాజీ కాంగ్రెస్ అధ్యక్షురాలు డిమాండ్ చేశారు. ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రచురితమైన వ్యాసంలో, గాంధీ నైతిక బలాన్ని మనం తిరిగి కనుగొని, స్పష్టత, నిబద్ధతతో దానిని వ్యక్తపరచాల్సిన అవసరం ఉందని అన్నారు. మార్చి 1న, ఇరాన్ సుప్రీం నాయకుడు అయతొల్లా సయ్యద్ అలీ ఖమేనీని అమెరికా, ఇజ్రాయెల్ ముందు రోజు జరిపిన దాడుల్లో హత్య చేసినట్లు ధృవీకృతమైంది. తన సహచరులతో చర్చల్లో ఉన్న దేశాధినేతను చంపడం సమకాలీన అంతర్జాతీయ సంబంధాలలో తీవ్ర చీలికను సూచిస్తుంది, అని గాంధీ అన్నారు. అయినప్పటికీ, ఈ ఘటనకన్నా న్యూఢిల్లీ మౌనం కూడా అంతే తీవ్రంగా కనిపిస్తుంది అని ఆమె అన్నారు.భారత ప్రభుత్వం హత్యను లేదా ఇరాన్ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడాన్ని ఖండించలేదు, అని ఆమె పేర్కొన్నారు. తొలుత, అమెరికా–ఇజ్రాయెల్ దాడులను పట్టించుకోకుండా, ప్రధానమంత్రి (నరేంద్ర మోడీ) యుఎఇపై ఇరాన్ ప్రతీకార దాడిని ఖండించడానికి మాత్రమే పరిమితమయ్యారు, దానికి ముందు జరిగిన సంఘటనల క్రమాన్ని ప్రస్తావించలేదు. తరువాత, ఆయన తన 'లోతైన ఆందోళన' గురించి బహిరంగంగా మాట్లాడారు, చర్చలు, దౌత్యం గురించి మాట్లాడారు అని గాంధీ అన్నారు. ఒక విదేశీ నాయకుడిని లక్ష్యంగా చేసుకుని హత్య చేయడాన్ని వ్యతిరేకిస్తూ వారి సార్వభౌమత్వాన్ని లేదా అంతర్జాతీయ చట్టాన్ని స్పష్టంగా సమర్థించలేనప్పుడు, నిష్పాక్షికతను వదిలివేసినప్పుడు, అది మన విదేశాంగ విధాన దిశ, విశ్వసనీయతపై తీవ్రమైన సందేహాలను లేవనెత్తుతుంది అని గాంధీ తన వ్యాసంలో పేర్కొన్నారు. ఈ సందర్భంలో నిశ్శబ్దం తటస్థత కాదని ఆమె నొక్కి చెప్పారు. అధికారికంగా యుద్ధ ప్రకటన లేకుండా, కొనసాగుతున్న దౌత్య ప్రక్రియ నడుమ ఈ హత్య జరిగిందని గాంధీ ఎత్తి చూపారు. ఐక్య రాజ్యసమితి చార్టర్‌లోని ఆర్టికల్ 2 (4) – దేశ ప్రాదేశిక సమగ్రత లేదా రాజకీయ స్వాతంత్ర్యానికి వ్యతిరేకంగా బలప్రయోగం లేదా బెదిరింపును నిషేధిస్తుంది. ప్రస్తుతం పనిచేస్తున్న దేశాధినేతను లక్ష్యంగా చేసుకుని హత్య చేయడం ఈ సూత్రాల గుండెపై దాడి అని ఆమె అన్నారు. ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్యం నుంచి సూత్రప్రాయమైన అభ్యంతరం లేకుండా ఇటువంటి చర్యలు జరిగితే, అంతర్జాతీయ నిబంధనల క్షీణతను సాధారణీకరించడం సులభం అవుతుందని ఆమె వాదించారు.

హత్యకు 48 గంటల ముందు, ప్రధాన మంత్రి ఇజ్రాయెల్ పర్యటన నుంచి తిరిగి వచ్చారు. గాజా వివాదంలో పౌరుల మరణాల స్థాయిపై ప్రపంచ వ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తమవుతున్నప్పటికీ అక్కడ ఆయన బెంజమిన్ నెతన్యాహు ప్రభుత్వానికి నిస్సందేహంగా మద్దతు ప్రకటించారు, అని గాంధీ అన్నారు. గ్లోబల్ సౌత్‌లోని చాలా మంది, ప్రధాన శక్తులు, రష్యా, చైనా వంటి బ్రిక్స్‌లోని భారతదేశ భాగస్వాములు దూరం పాటించిన సమయంలో, నైతిక స్పష్టత లేకుండా భారతదేశం ఉన్నత స్థాయి రాజకీయ ఆమోదం కనిపించడం నైతికత నుంచి ఇబ్బందికరమైన నిష్క్రమణను సూచిస్తుందని ఆమె అన్నారు. ఈ సంఘటన పరిణామాలు భౌగోళిక రాజకీయాలకు మించి విస్తరించి ఉన్నాయి. ఈ విషాదం ప్రకంపనలు ఖండాలలో కనిపిస్తాయి. భారతదేశం వైఖరి ఈ విషాదానికి నిశ్శబ్ద ఆమోదాన్ని సూచిస్తోంది అని ఆమె పేర్కొన్నారు. ఇరాన్ గడ్డపై జరిగిన బాంబు దాడులు, హత్యలను కాంగ్రెస్ నిర్ద్వంద్వంగా ఖండించిందని, వాటిని తీవ్రమైన ప్రాంతీయ, ప్రపంచ పరిణామాలతో కూడిన ప్రమాదకరమైన తీవ్రతగా అభివర్ణించిందని గాంధీ ఎత్తి చూపారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51లో ప్రతిబింబించే విధంగా, వివాదాల శాంతియుత పరిష్కారంపై భారతదేశ విదేశాంగ విధానం ఆధారపడి ఉందని పునరుద్ఘాటిస్తూ, ఇరాన్ ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న షియా వర్గాలకు మేము సంతాపం తెలియజేశాం. సార్వభౌమ సమానత్వం, జోక్యం చేసుకోకపోవడం, శాంతిని ప్రోత్సహించడం అనే ఈ సూత్రాలు చారిత్రాత్మకంగా భారతదేశ దౌత్య గుర్తింపులో అంతర్భాగంగా ఉన్నాయి. కాబట్టి, ప్రస్తుత నిరాకరణ కేవలం వ్యూహాత్మకంగా మాత్రమే కాకుండా, పేర్కొన్న సూత్రాలకు విరుద్ధంగా కనిపిస్తుంది అని ఆమె అన్నారు. భారతదేశం చాలా కాలంగా ప్రాంతీయ శక్తి కంటే ఎక్కువగా ఉండాలని కోరుకుంటోందని, ప్రపంచానికి మనస్సాక్షిని కాపాడుకునే వ్యక్తిగా ఉండాలని కోరుకుంటోందని ఆమె అన్నారు. సార్వభౌమాధికారం, శాంతి, అహింస, న్యాయం కోసం మాట్లాడటం అసౌకర్యంగా ఉన్నప్పటికీ దాని కోసం మాట్లాడాలనే సంకల్పం ఆధారంగా ఆ హోదా నిర్మితమైందని ఆమె అన్నారు. ఈ సమయంలో, ఆ నైతిక బలాన్ని తిరిగి కనుగొని, స్పష్టత, నిబద్ధతతో దానిని వ్యక్తపరచడం మనకు తక్షణ అవసరం అని గాంధీ అన్నారు.



# ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయొద్దు

**మొదటి పేజీ తరువాయి..**

గ్రామీణ, పట్టణ ప్రజల సమస్యలు, అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడాలన్నారు. రానున్న 99 రోజులు జిల్లా కలెక్టర్లు అత్యంత అప్రమత్తంగా ఉండాలన్న రేవంత్ రెడ్డి.. తమ పరిధిని దాటి వెళ్లకూడదని ఆదేశాలు జారీ చేశారు. ప్రజల సమస్యలను పరిష్కారించడం కోసమే అధికార యంత్రాంగం పనిచేయాలని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా పాలనలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు.. క్షేత్ర స్థాయిలో ప్రతీ అర్హుడికి అందాలని సీఎం అన్నారు. కింది స్థాయిలో అధికార యంత్రాంగం పనితీరు మరింత మెరుగుపడాలని.. ప్రభుత్వ పథకాలు, సేవల్లో పారదర్శకత పెరగాలని కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించి చేకూరే లబ్ధిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులదేనని సీఎం రెడ్డి తేల్చి చెప్పారు. కాంగ్రెస్ సర్కార్ ఇస్తున్న రేషన్ కార్డులు, సన్న బియ్యం సరఫరా, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు సంబంధించిన ప్రయోజనాలను ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. మరీ ముఖ్యంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం అమలు చేస్తున్నామని.. ఆ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న ప్రజల అభిప్రాయాలు సేకరించాలని కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చారు. పంచాయతీల్లో గ్రామ సభల వేదికగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతీ పైసా లబ్ధిని ప్రజలకు వివరించడం ద్వారా ప్రభుత్వం తరఫున పారదర్శకత పెరుగుతుందని వెల్లడించారు. గ్రామ, వార్డు సభలు నిర్వహించి నూతనంగా ఇచ్చిన రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200లోపు యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్ లబ్ధిదారుల వివరాలు తెలియజేయాలి. వాటితో గ్రామ, మండల, నియోజకవర్గం, జిల్లా స్థాయి కలిగిన లబ్ధిని ప్రజలకు వెల్లడించాలని సూచించారు. అలాగే తెలంగాణ విద్యా వ్యవస్థలో తమ ప్రభుత్వం తీసుకొస్తున్న విప్లవాత్మక మార్పులకు సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పించాలని సీఎం కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వ స్కూళ్లు బలోపేతం అయ్యే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజన పథకం బిల్లులను ప్రతీ నెలా ఆయా ఏజెన్సీలకు చెల్లించాలని ఆదేశించారు. ఈ పథకానికి నిధుల కొరత లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లకే ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్పత్రులను మరింత పటిష్ఠం చేసేందుకు వాటి సమీపంలో ఉన్న మెడికల్ కాలేజీలతో హాస్పిటల్స్‌ను అనుసంధానం చేయాలని సూచించారు. సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలన్న సీఎం.. వ్యవసాయ పంప్ సెట్లకు బదులు సోలార్ పంప్ సెట్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. సోలార్ మోటార్లతో కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించాలన్నారు. ఇళ్లపైన సోలార్ ప్లాంట్లు అమర్చుకోవడం.. సోలార్ విద్యుత్ వాడుకోవటం తో పాటు గ్రిడ్ కు కనెక్ట్ చేయడం ద్వారా వచ్చే ఆదాయంపై అన్ని గ్రామాల్లో విద్యుత్ శాఖ అవగాహన కల్పించాలన్నారు.



రాష్ట్రంలో ఉన్న 35 ప్రభుత్వ మెడికల్ కళాశాలల సేవలు ప్రజలకు అందేలా చూడాలని సీఎం సూచించారు. పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ఇతర స్థానిక వైద్య సంస్థలు ప్రభుత్వ మెడికల్ కళాశాలలకే రిఫర్ చేయాలన్నారు. మెడికల్ కళాశాలల్లోఅత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరికరాలతో పాటు వైద్య విద్యార్థులు, వైద్యులు, ప్రొఫెసర్లు ఉన్నారనీ వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ప్రతి ప్రభుత్వ పథకంలో లబ్ధిదారుల ముఖ గుర్తింపు (ఫేషియల్ రికగ్నిజేషన్) చేపట్టాలని సీఎం.. కలెక్టర్లను ఆదేశించారు. అర్హులకు కచ్చితంగా లబ్ధి జరగాల్సిందేనన్న సీఎం.. అదే సమయంలో అనర్హులు లబ్ధిపొందకూడదని హెచ్చరించారు. ఆసరా పింఛన్లలో ముఖ గుర్తింపు చేపట్టడంతో 3 లక్షల మంది అనర్హుల పేర్లు తొలగించగలిగామనీ సాంకేతికతను సరిగా వినియోగించుకోకపోవడంతోనే ఇంత పెద్ద సంఖ్యలో అనుచిత లబ్ధి పొందేవారని చెప్పారు. 99 రోజుల ప్రణాళికలో రవాణా శాఖ డాటా ఆన్‌లైన్ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలు బస్సులు, ఇతర వాహనాలకు ఫిట్‌నెస్ పరీక్షలు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్లతో పాటు లారీలు, ఇతర సరకు రవాణా వాహనాల డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించాలన్నారు. ఎక్కువ సంఖ్యలో డ్రైవర్లు కలుసుకునే చోట్లనే ఈ శిబిరాలు ఏర్పాటు చేసి వారికి పరీక్షలు నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. రహదారులపై భారీ స్థాయిలో గుంతలు, ప్రమాదం జరిగే స్థలాల వివరాలు తెలుసుకునేందుకు వాట్సాప్ నెంబర్ ను ఇవ్వాలని రవాణా శాఖను ఆదేశించారు. ఆ నంబర్‌కు వచ్చే సమాచారం ఆధారంగా అక్కడ మరమ్మతులు చేపట్టడం, ఇతర జాగ్రత్తలు తీసుకోవడం చేయాలన్నారు. ఓఆర్‌ఆర్, ఓఆర్‌ఆర్ సర్వీసు రోడ్ల వెంట భారీగా చెత్త, ఇతర నిర్మాణ వ్యర్థాలు డంప్ చేస్తున్నారన్నారు. వ్యర్థాలను తీసుకువచ్చే వాహనాలను పట్టుకొని జరిమానాలు విధించడంతో పాటు కేసులు పెట్టాలన్నారు. ఓఆర్‌ఆర్ ఏజెన్సీని బాధ్యులను చేయాలన్నారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు ప్రతి నెలా బిల్లులు ఎలాంటి ఇబ్బంది లేకుండా చెల్లించాలన్నారు. పిల్లలకు పోషకాహారం అందాలనీ అందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. మూడు కార్పొరేషన్లతో పాటు నగరాలు, పట్టణాల్లోని వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లు, బాయ్స్, గరల్స్ హాస్టళ్ల వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. ఆయా హాస్టళ్ల ఏర్పాటుకు అనుమతులు, వాటిపై పర్యవేక్షణ ఉండాలన్న సీఎం.. వాటి యాజమాన్యాలకు జవాబుదారీతనం ఉండాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో గంజాయి, డ్రగ్స్, ఈ–సిగరెట్ల వినియోగం జరిగితే అందుకు ఆయా విద్యా సంస్థల యాజమాన్యాలు బాధ్యత వహించాలనీ సీఎం స్పష్టం చేశారు. ప్రతి ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాల, కళాశాలల్లో సబ్జెక్ట్ టీచర్స్, పీఈటీ ఎలా ఉంటారో అలానే సైకాలజిస్ట్ ఉండేలా చూడాలని ఆ మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ భూసార పరీక్షలు చేపట్టి సకాలంలో రైతులకు వాటి సమాచారం అందజేయాలని సీఎం సూచించారు. ఏ భూమిలో ఏ పంట బాగా పండుతుంది అనే విషయం రైతులకు వివరించాలన్నారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలు సాగు చేసేలా అన్నదాతలను ప్రోత్సహించడంతో పాటు పంట మార్పిడి, పంటల వైవిధ్యత ప్రయోజనాలను వివరించాలని ఆదేశాలు జారీ చేశారు. యూరియా యాప్‌లో కొంత గందరగోళం ఉన్నట్లు రైతులు ఆందోళన చెందుతున్నారని సీఎం చెప్పారు. దానిని సులువుగా వినియోగించేలా మార్పులు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. నానో యూరియా ఉపయోగాలను క్షేత్రస్థాయిలో ప్రదర్శన ద్వారా రైతులకు చూపించాలని సూచించారు. వ్యవసాయ శాఖ, పౌర సరఫరాల శాఖ పరస్పరం సమన్వయంతో ముందుకు సాగాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు. పంటలు వేసే మొదలు పంట ఉత్పత్తుల అమ్మకం వరకు సరైన కార్యాచరణ ప్రణాళిక ఉంటేనే ఇబ్బందులు తలెత్తవని చెప్పారు. ఈ విషయంలో ఈ రెండు శాఖలు పరస్పర సహకారంతో ముందుకుసాగాలన్నారు. తమ జిల్లాల్లో పంటల వైవిధ్యతకు ఉన్న అవకాశాలపై నివేదిక సమర్పించాలని సీఎం కలెక్టర్లను ఆదేశించారు.

**'స్థానికం'గా ఉండాల్సిందే...**

సదస్సులో పలువురు కలెక్టర్ల పనితీరుపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కొంతమంది కలెక్టర్లు.. ఆయా జిల్లా హెడ్ క్వార్టర్లలో నివాసం ఉండటం లేదని.. ఈ విషయం తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్లు అంటే అదే జిల్లాలో ఉండాలని.. అక్కడి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. అలా లేని వారిని సహించేది లేదని తీవ్రంగా హెచ్చరించారు. పద్ధతి మార్చుకోని కలెక్టర్లపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఈ సదస్సులో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి, చిన్నా రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, ఉన్నతాధికారులు, జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

**ఈ నెల 6న అన్ని ఉమ్మడి జిల్లాల్లో మంత్రుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాలు...**

99 రోజుల్లో శాఖల వారీగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలు ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమ పర్యవేక్షణకు ప్రత్యేక మొబైల్ యాప్.



# జాతీయం-అంతర్జాతీయం



## భారత్‌లో ఇంధన పరిస్థితి ఏమిటి?

### హోర్ముజ్ జలసంధిలో 700 నౌకలు నిలిచిపోయిన నేపథ్యంలో వినియోగంపై పరిమితి ఉంటుందా?

**న్యూఢిల్లీ, మార్చి 3 (వుదయం):**

ప్రపంచంలోనే అత్యంత కీలకమైన ఇంధన నాడి సమర్థవంతంగా స్తంభించిపోయింది. హోర్ముజ్ జలసంధి సాంకేతికంగా తెరిచి ఉన్నప్పటికీ, సముద్ర రవాణా 86 శాతం తగ్గింది. ప్రాంతీయ సంఘర్షణ తీవ్రతరం కావడంతో ప్రపంచ ఇంధన మార్కెట్లు ఆగి, వేచి ఉండే స్థితిలో ఉన్నాయి. విండ్వార్డ్, కెప్లర్ వంటి విశ్లేషణ సంస్థల డాటా భయపెట్టే విధంగా కనిపిస్తోంది. ప్రపంచ ముడి చమురు ట్రాఫిక్ దాదాపు నిలిచిపోయింది. మార్చి 1వ తేదీన 2.8 మిలియన్ బారెళ్లను మోసుకు వెడుతున్న మూడు ట్యాంకర్లు జలసంధిని దాటాయి. ఇది 2026 రోజుకు సగటున రవాణా అయిన 19.8 మిలియన్ బారెళ్లతో పోలిస్తే అతి స్వల్పం. మరురోజు ఉదయానికల్లా కీలక షిప్పింగ్ జరిగే మార్గాలన్నీ రెండు చిన్న నౌకలు మినహా దాదాపు ఖాళీగా ఉన్నాయి.

దీని ఫలితంగా జలమార్గాల్లో భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దాదాపు 706 ఇరానేతర టాంకర్లు జలమార్గానికి అటూ ఇటూ నిలిచిపోయి ఉన్నాయి. ఇలా నిలిచిపోయిన టాంకర్లలో, 334 ముడి చమురును తీసుకువెడుతున్నవి, 109 శుద్ధి చేయని చమురు తీసుకువెడుతున్నవి, 203 శుద్ధి చేసిన చమురు ఉత్పత్తులు మోసుకువెడుతున్నవి ఉన్నాయి. వందలాది నౌకలు ఒమన్ గల్ఫ్‌లో తేలుతున్నాయి లేదా స్పష్టమైన గమ్యస్థానాలు లేకుండా గల్ఫ్‌లో నిలిచి ఉన్నాయి.







**హై అలర్ట్‌లో ఉన్న భారత్:**
**పరిమితి, నిల్వలు**

ప్రధాన చమురు దిగుమతిదారులైన భారత్, చైనా వంటి దేశాలకు ఈ సంక్షోభం అస్తిత్వ ముప్పు. ముఖ్యంగా, న్యూఢిల్లీ చాలా బలహీనంగా ఉంది. ఎందుకంటే, 8085శాతం ఎల్‌పిజిని గల్ఫ్ నుంచి భారత్ దిగుమతి చేసుకుంటుంది. బట్వాడాలు మొదలు కాకపోతే భారత్ వద్ద ఉన్న ఎల్‌పిజి స్టాకులు రెండువారాల వరకే వస్తాయి. ఇందుకు స్పందనగా, భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలనే యోచనలో ఉంది. దేశీయ సరఫరాలకు ప్రాధాన్యతను ఇచ్చేందుకు శుద్ధి చేసిన ఇంధన ఎగుమతులను భారత్ నిలిపివేయవచ్చు. కుటుంబాల కోసం వ్యూహాత్మక డిమాండ్ నిర్వహణ ప్రణాళికను కేంద్రం సిద్ధం చేస్తోంది. దీనితో పాటుగా, రష్యా ముడిచమురు దిగుమతులు పెంచుకొని, ఐఒసి, హెచ్‌పిసిఎల్, బిపిసిల్ వంటి ప్రభుత్వ శుద్ధి కర్మాగారాల ఉత్పత్తిని పెంచాలని భావిస్తోంది.

భూగర్భ గుహలు, ఓడలు, ఇతర ప్రత్యేక వాహనాలలో ఉన్న నిల్వలతో సహా భారతదేశంలోని మొత్తం వ్యూహాత్మక నిల్వలు దాదాపు 74 రోజుల డిమాండ్‌ను తీర్చగలవని చమురు మంత్రి హర్దీప్ పూరి పేర్కొన్నారు. అయితే, ఆ బఫర్ లోపల, అంకితమైన ఎల్ ఎన్‌జి, ఎల్‌పిజి నిల్వలు చాలా స్వల్పంగా ఉంటాయి, ఇవి 10-21 రోజులు మాత్రమే వచ్చేవిగా ఉంటాయి. మేము పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నాం, దేశంలో ప్రధాన పెట్రోలియం ఉత్పత్తుల లభ్యత, సరసమైన ధరను నిర్ధారించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం" అని పెట్రోలియం మంత్రి హర్దీప్ పూరి సరఫరాలను సమీక్షించిన తర్వాత పెట్రోలియం మంత్రిత్వ శాఖ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేసింది.

**చుక్కలనంటుతున్న ముడి చమురు, గ్యాస్ ధరలు**



దీని ఆర్థిక ఫలితం తక్షణం కనిపిస్తోంది. బ్రెంట్ క్రూడ్ అప్పుడే 10 శాతం పెరిగి, బారెల్ 80 డాలర్ల వద్ద ఉండగా, యూరోపియన్ సహజవాయువుల ధర 40 శాతం పెరిగింది. సౌదీ అరేబియాకు చెందిన భారీ రస్ తనూరా శుద్ధి కర్మాగారం, కీలకమైన ఖతార్ ఎల్‌ఎన్‌జి ప్లాంట్‌పై దాడులు జరగడం, వారు తక్షణం మూసివేయవలసి రావడడంతో ఈ ధరలు పెరుగుతున్నాయి. షిప్పింగ్ లాజిస్టిక్స్ కూడా గందరగోళంలో ఉన్నాయి. యుద్ధ ప్రమాద బీమా ప్రీమియంలు కఠినతరం అయ్యాయి, పశ్చిమాసియాలోని సూపర్ ట్యాంకర్ల సరుకు ధరలు ముందెన్నడూ లేనంత ఎక్కువగా పెరిగాయి. ఈ మార్గాన్ని ధైర్యంగా దాటడానికి సిద్ధంగా ఉన్న నౌక ఖర్చులను పెట్రోల్ పంపు వద్ద వినియోగదారులకు నేరుగా బదిలీ అవుతున్నాయి.

**రోజులు కాదు, వారాల సంఘర్షణ**

అమెరికా, ఇరాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తత తర్వాత ఈ స్తంభన ఏర్పడింది, అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారంగా తెహ్రాన్ నౌకలను లక్ష్యంగా చేసుకుంది. పశ్చిమాసియా వివాదం రోజులు కాదు, వారాల పాటు కొనసాగవచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఇది ప్రపంచ ఇంధన కొరత ప్రారంభమవుతోందని సూచిస్తుంది.

## పహల్‌గామ్ దాడిలో చైనా కెమెరాల వినియోగం?

**న్యూఢిల్లీ, మార్చి 3 (వుదయం) :**

ఇటీవలి కాలంలో అత్యంత హైప్రొఫైల్ ఉగ్రవాద దాడులలో ఒకటైన పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) ఒక కీలకమైన ఆధారాన్ని కనుగొంది. ఈ ఘటనలో గోప్రో హీరో 12 బ్లాక్ కెమెరాలను వాడినట్లు సంస్థ కనుగొంది. ఇవి చైనాకు చెందిన కెమెరాలు కావడంతో వాటి డిస్ట్రిబ్యూటర్ ఆచూకీని కనుగొనేందుకు పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా సాయాన్ని అధికారికంగా కోరనుంది. బైసారన్ పచ్చిక బైళ్లలో దాడికి దారితీసిన సంఘటనలను చిత్రీకరించడానికి ఉపయోగించిన పరికరాన్ని కొనుగోలు చేసి, యాక్టివేట్ చేసిన వ్యక్తులు ఎవరన్నది వెల్లడించడానికి భద్రతా ఏజెన్సీ ఇప్పుడు బీజింగ్ నుండి అధికారిక న్యాయ సహాయం కోరుతోంది.

ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిపై ఎన్ ఐఎ దర్యాప్తులో భాగంగా, నెదర్లాండ్స్‌లోని గో ప్రో బీవిని సంప్రదించినప్పుడు దర్యాప్తు మలుపు తిరిగింది. తయారీదారు వెల్లడించిన ప్రకారం, సీరియల్ నంబర్ సి 3501325471706 అనే నిర్దిష్ట యూనిట్ చైనాలో ఉన్న పంపిణీదారు ఎఇ గ్రూప్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు సరఫరా చేశారు. మరింత సాంకేతిక విశ్లేషణలో ఈ కెమెరా జనవరి 30, 2024న చైనాలోని డోంగువాన్‌లో యాక్టివేట్ చేశారని తేలింది. తయారీదారు వ్యక్తిగత రిటైల్ అమ్మకాలు లేదా తుది వినియోగదారుల రికార్డులను కలిగి లేనందున, దర్యాప్తు సంస్థ లెటర్ రోగేటరీ (ఎల్ఆర్) జారీ చేయడానికి జమ్మూ కోర్టును ఆశ్రయించింది. కొనుగోలుదారుని గుర్తించడానికి అవసరమైన వాణిజ్య ట్రయల్, సాంకేతిక రికార్డులను అందించాలని ఈ న్యాయపరమైన అభ్యర్థన చైనా అధికారులను కోరుతోంది.





**నిఘా, అమలు**

తీవ్రవాద మాడ్యూల్‌కు గోప్రో ఒక "కీలకమైన" సాధనం అని దర్యాప్తు చేస్తున్న వారు విశ్వసిస్తున్నారు. పౌరులపై కాల్పులు జరపడానికి ముందు దాడికి ముందు, వారి నిఘా, కదలికలను నమోదు చేయడం కార్యాచరణ తయారీ కోసం ఈ పరికరాన్ని ఉపయోగించారని అనుమానిస్తున్నారు. ఏప్రిల్ 22న బైసారన్ పచ్చిక బైళ్ల వద్ద జరిగిన దాడి జాతీయ విషాదం, ఉగ్రవాదులు 25 మంది పర్యాటకులను, స్థానిక పోనీ ఆపరేటర్‌ను కాల్చి చంపారు. ఈ సంఘటన క్రూరత్వం భారత్, పాకిస్తాన్‌లను పూర్తి స్థాయి యుద్ధపు స్థితికి తీసుకువచ్చింది.

**భౌగోళిక రాజకీయ పరిణామాలు,**

**సైనిక ప్రతిస్పందన**

ఈ ఊచకోత న్యూఢిల్లీ నుండి వేగవంతమైన, భారీ సైనిక ప్రతిస్పందనను ప్రేరేపించింది. మే 7న, భారతదేశం ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించింది, పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పిఒకె)లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలను ధ్వంసం చేసింది. చివరికి మే 10న కాల్పుల విరమణకు దారి తీసింది, ఉద్రిక్తతలు మిగిలే ఉన్నాయి.

**దచిగామ్ అడవిలో**
**ప్రధాన నేరస్థుల నిర్వీర్యం**

ఈ మారణహోమానికి కారణమైన ముగ్గురు ప్రధాన నిందితులను ఇప్పటికే హతమార్చారు. జూలై 28న సులేమాన్ షా, హంజా అఫ్ఘని (అలియాస్ అఫ్ఘన్), జిబ్రాన్‌లను భద్రతా దళాలు మట్టుబెట్టాయి. దచిగామ్ అటవీ ప్రాంతంలో జరిగిన భీకర ఎన్‌కౌంటర్ తర్వాత, ముగ్గురు ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు భద్రతా సంస్థలు తెలిపాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, దర్యాప్తు సంస్థ ప్రస్తుతం విస్తృత కుట్రపై దృష్టి సారించింది. డోంగ్గువాన్‌ను సూచిస్తున్న ఎలక్ట్రానిక్ ట్రైల్ మాడ్యూల్ వెనుక ఉన్న పెద్ద అంతర్జాతీయ మద్దతు నెట్‌వర్క్‌ను కనుగొనేందుకు అది ప్రయత్నిస్తుంది.

## భారత్ మరో యుద్ధానికి సిద్ధమవుతోంది

**న్యూఢిల్లీ, మార్చి 3 (వుదయం) :**

భారత్ మరో యుద్ధానికి సంసిద్ధమవుతోందని, న్యూఢిల్లీ వెనక్కి తగ్గి చర్చలకు మొగ్గు చూపాలని పాకిస్తాన్ అధ్యక్షుడు అసీఫ్ ఆలీ జర్దారీ సోమవారం పేర్కొన్నారు.

**జర్దారీ ఏమన్నారు?**

భారతదేశ నాయకులు మరో యుద్ధానికి సిద్ధమవుతున్నామని చెబుతున్నారు. ప్రాంతీయ శాంతికి జీవితాంతం కట్టుబడి ఉన్న నేను దానిని సిఫార్సు చేయను అని ఆయన అన్నారు. ప్రతిపక్షాల నిరసనల మధ్య పార్లమెంటు సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్ చర్చలకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని జర్దారీ నొక్కిచెప్పారు. యుద్ధ వేదిక నుండి అర్థవంతమైన చర్చలకు వెళ్లాలన్నదే వారికి నా సందేశం, ఎందుకంటే ప్రాంతీయ భద్రతకు అదే ఏకైక మార్గం అని ఆయన అన్నారు. సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయాలనే భారతదేశం నిర్ణయాన్ని కూడా జర్దారీ విమర్శించారు. ఈ చర్యను ఆయన జలఉగ్రవాదంగా అభివర్ణించారు. రాజకీయ ప్రయోజనాల కోసం న్యూఢిల్లీ నీటి ప్రవాహాలను ఆయుధంగా మారుస్తోందని ఆరోపించారు. జమ్మూకాశ్మీర్ ప్రజలకు పాకిస్తాన్ దౌత్యపరమైన, నైతిక మద్దతును అందిస్తూనే ఉంటుందని, కాశ్మీర్ సమస్యకు పరిష్కారం లభించే వరకు దక్షిణాసియాలో శాశ్వత శాంతిని సాధించలేమని ఆయన అన్నారు. జర్దారీ పాకిస్తాన్‌ను బాధ్యతాయుతమైన అణ్వస్త్ర శక్తిగా చూపించడానికి ప్రయత్నించారు, అదే సమయంలో యుద్ధ పరిణామాల గురించి భారతదేశానికి గట్టి హెచ్చరిక చేశారు. పాకిస్తాన్ ఒక బాధ్యతాయుతమైన అణ్వస్త్ర దేశం. ఆ బాధ్యత బరువును అర్థం చేసుకుంటుంది. అదే సమయంలో, అవసరమైనప్పుడు తనను తాను రక్షించుకునే దేశం మేం అని ఆయన నొక్కి చెప్పారు.

### పాక్ అధ్యక్షుడు జర్దారీ ఆరోపణ



**ఆఫ్ఘనిస్తాన్ గురించి ఏమన్నారు?**

సీమాంతర ఉగ్రవాద కార్యకలాపాలపై సైనిక చర్యలను నివారించడానికి పాకిస్తాన్ అన్ని దౌత్య మార్గాలను వినియోగించుకుందని జర్దారీ అన్నారు. పాకిస్తాన్ భూమి పవిత్రమైనది. మన శాంతిని అస్థిరపరిచేందుకు పొరుగు భూభాగాన్ని ఉపయోగించుకోవడానికి దేశీయ లేదా విదేశీ శక్తినీ మేం అనుమతించం అని ఆయన అన్నారు. దోహా ఒప్పందం ప్రకారం ఆఫ్ఘన్ నుంచి ఉగ్రవాద సంస్థలు పనిచేయకుండా నిలవరిస్తామంటూ చేసిన వాగ్దానాలకు కట్టుబడి ఉండటంలో ఆఫ్ఘనిస్తాన్ తాలిబాన్ ప్రభుత్వం విఫలమైందని జర్దారీ పేర్కొన్నారు.

**భారత ఇంటెల్ వర్గాలు**
**ఏమంటున్నాయి?**

భారత నిఘా వర్గాలు జర్దారీ వ్యాఖ్యలను శాంతి కోసం నిజమైన పిలుపుగా కాకుండా రాజకీయ సంకేతంగా ముద్రవేశాయి. పాకిస్తాన్ ప్రస్తుతం ఎదుర్కొంటున్న బహుళ సంక్షోభాల నుండి, సరిహద్దు ఉగ్రవాదం నుండి దృష్టిని మళ్లించడానికి ఉద్దేశించిన ప్రసంగం కేవలం రక్షణాత్మక చర్య అని నిఘా వర్గాలు చెప్పినట్టు సిఎన్ఎన్ న్యూస్ 18 ఛానెల్ పేర్కొంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, పాకిస్తాన్ నాయకులు తరచుగా శాంతి కోసం కృత్రిమ పిలుపులు ఇస్తారు. అదే సమయంలో జర్దారీ తన ప్రసంగంలో చేసినట్లుగా పరోక్ష బెదిరింపులను కూడా జారీ చేస్తారు. పాకిస్తాన్ అంతర్గత సమస్యల నుండి దృష్టిని మళ్లించడానికి ఇటువంటి ప్రకటనలు చేస్తారు.

## గల్ఫ్ లో అంతరాయం ఏర్పడితే భారత ఆర్థిక వ్యవస్థపై పరిణామాలు



**న్యూఢిల్లీ, మార్చి 3 (వుదయం) :**


ఇరాన్‌పై అమెరికాఇజ్రాయెల్ దాడులు, ఇరాన్ ప్రతిదాడులతో పశ్చిమాసియాలో అశాంతి చెలరేగిన నేపథ్యంలో, గల్ఫ్ లో దాని వాణిజ్యం, ఇంధన సరఫరా లంకెలకు ఏదైనా పెద్ద అంతరాయం ఏర్పడితే, భారత ఆర్థిక వ్యవస్థపై అది తీవ్రమైన పరిణామాలను చూపుతుందని భారత్ మంగళవారం పేర్కొంది. ఫిబ్రవరి 28న ఇరాన్, గల్ఫ్ ప్రాంతంలో వివాదం ప్రారంభం కావడం పట్ల భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిందని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఆ సమయంలో కూడా, అన్ని పక్షాలను సంయమనం పాటించాలని, ఉద్రిక్తతలను నివారించాలని, పౌరుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని భారత్ కోరింది. దురదృష్టవశాత్తు, పవిత్ర రంజాన్ మాసంలో, ఈ ప్రాంతంలో పరిస్థితి గణనీయంగా, నిరంతరం దిగజారుతోంది అని అది పేర్కొంది. గల్ఫ్ ప్రాంతంలో దాదాపు కోటిమంది భారత పౌరులు పని చేస్తూ, నివసిస్తున్నారు. వారి సంక్షేమం, శ్రేయస్సు అత్యంత ముఖ్యం. వారిని ప్రతికూలంగా ప్రభావితం చేసే ఏ అభివృద్ధినీ మనం పట్టించుకోకూడదు. మన వాణిజ్యం, ఇంధన సరఫరా లంకెలు కూడా ఈ భౌగోళిక ప్రాంతాన్ని దాటుకొని వెడతాయి. ఇక్కడ ఏదైనా పెద్ద అంతరాయం ఏర్పడితే భారత ఆర్థిక వ్యవస్థపై అది తీవ్రమైన పరిణామాలను కలిగిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా శ్రామిక శక్తిలో భారత జాతీయులు ప్రముఖంగా ఉన్న దేశంగా, భారత్ కూడా వాణిజ్య నౌకలపై దాడులను గట్టిగా వ్యతిరేకిస్తుంది. గత కొన్ని రోజులుగా ఇటువంటి దాడుల ఫలితంగా ఇప్పటికే కొంతమంది భారతీయ పౌరులు ప్రాణాలు కోల్పోయారు లేదా తప్పిపోయారు, అని భారత ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది.

## అమెరికన్ ఎంబసీలపై దాడులు

**న్యూఢిల్లీ, మార్చి 3 (వుదయం) :**

ఇరాన్‌లో శనివారం నుంచి పలు నగరాలపై అమెరికా, ఇజ్రాయెల్ ఉమ్మడిగా చేస్తున్న నేపథ్యంలో పలు చోట్ల అమెరికా రాయబార కార్యాలయాలు కూడా దాడికి గురయ్యాయి. గల్ఫ్ ప్రాంత వ్యాప్తంగా ఇరాన్ ప్రతీకార దాడులు ప్రారంభించి, భూమిపై, సముద్రంపై ఉన్న లక్ష్యాలను ధ్వంసం చేస్తోంది. సోమవారం రాత్రి సౌదీ అరేబియాలోని రియాద్‌లో గల అమెరికన్ కాన్సులేట్‌పై దాడి జరిగింది. ఇజ్రాయెలీ చర్యలకు ప్రతిగా ఇరాన్ క్షిపణులు, డ్రోన్లతో దాడి చేసింది. విదేశీ మిషన్లను ఉంచే రియాద్ డిప్లొమాటిక్ క్వార్టర్ నుంచి నల్లటి పొగ రావడం చూశామని ప్రత్యక్ష సాక్షులు చెప్పగా, రెండు డ్రోన్లతో యుఎస్ ఎంబసీపై దాడి చేశారని సౌదీ రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. కాగా, విధ్వంసం స్వల్పంగా మాత్రమే జరిగిందని పేర్కొంది. సోమవారంనాడు కువైట్, జోర్డాన్‌లలో గల ఎంబసీలపై దాడులు జరిగాయి.

భద్రతా ముప్పువల్ల జోర్డాన్‌లో గల ఎంబసీలోని సిబ్బంది భవనాన్ని వదిలివెళ్లిపోయినట్టు జోర్డాన్ ఒక సోషల్ మీడియా పోస్టులో పేర్కొంది.





ఇరాన్ సుప్రీం నాయకుడు అయతొల్లా అలీ ఖమేనీ మృతికి సంతాపంగా ప్రపంచవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు జరుగుతున్నాయి. పాకిస్తాన్‌లో కరాచీ, లాహోర్ కాన్సులేట్ల బయట పలు నిరసనల ప్రదర్శనలు జరిగాయి. ఇటువంటి ఘర్షణలే ఇరాక్‌లోని బాగ్దాద్ ఎంబసీ బయట కూడా జరిగాయి. తమ రాయబార కార్యాలయాలపై దాడులకు, ఆరుగురు అమెరికన్ సైనికుల మరణానికీ ప్రతీకారం తీర్చుకుంటామని యుఎస్ అధ్యక్షుడు ప్రతిజ్ఞ చేశారు. ఈ ఆపరేషన్లు నాలుగు లేదా ఐదువారాల వరకూ కొనసాగవచ్చని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. పశ్చిమాసియాలో నివసిస్తున్న అమెరికన్లను వెంటనే అక్కడ నుంచి బయలుదేరవలసిందిగా ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఈ ప్రాంతం వ్యాప్తంగా పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా వారి భద్రతకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. మధ్య ప్రాచ్యంలో ఉంటున్న అమెరికా పౌరుల భద్రత, రక్షణ మా తొలి ప్రాధాన్యత అని సెక్రెటరీ ఆఫ్ స్టేట్ మార్కో రూబియో ఒక వీడియో సందేశంలో పేర్కొన్నారు. బహ్రెయిన్, ఈజిప్టు, ఇరాన్, ఇరాక్, ఇజ్రాయెల్, వెస్ట్ బాంక్, గాజా, జోర్డాన్, కువైట్, లెబెనాన్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా, సిరియా, యుఎఇ, యెమన్‌లలో ఉంటున్న అమెరికన్ పౌరులను ఉద్దేశించి ఈ సూచన చేశారు. గల్ఫ్ ప్రాంతం పెద్ద ప్రవాస సమూహాలు, కీలకమైన ఇంధన మౌలిక సదుపాయాలను కలిగి ఉండటంతో ఈ దాడుల సంభావ్యత గురించి ఆందోళనలను లేవనెత్తుతోంది.


PARTICULARS OF OWNERSHIP IN RESPECT OF
'VOODAYAM'
FORM IV

1. Place of publication : **Hyderabad**
2. Periodicity of publication : Daily (M)
3. Printer's Name : **SIRIKONDA MARIA**
   Nationality : Indian
   Address : H.No. 1-1-571/3, Golconda X Roads, Gandhi Nagar, Hyderabad - 500020, Telangana.
4. Publisher's Name : **SIRIKONDA MARIA**
   Nationality : Indian
   Address : H.No. 1-1-571/3, Golconda X Roads, Gandhi Nagar, Hyderabad - 500020, Telangana.
5. Editor's Name : **SIRIKONDA AUGUSTIN**
   Nationality : Indian
   Address : H.No. 1-1-571/3, Golconda X Roads, Gandhi Nagar, Hyderabad - 500020, Telangana.
6. Names and address of Individuals who own the news paper and partners of share holders holding more than one percent of the total capital : **SIRIKONDA MARIA** H.No. 1-1-571/3, Golconda X Roads, Gandhi Nagar, Hyderabad - 500020, Telangana.

I, **SIRIKONDA MARIA** hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

**Date: 03.03.2026**

**Sd/-**
**SIRIKONDA MARIA,**
**Publisher.**


## దక్షిణ లెబనాన్‌లో అదనపు దళాలను మోహరించిన ఇజ్రాయెల్



**వుదయం డెస్క్ :**

సాధారణ పౌరులను, వ్యూహాత్మక ప్రదేశాలను కాపాడేందుకు దక్షిణ లెబనాన్‌లో ఇజ్రాయెలీ సైన్యం రాత్రికి రాత్రే అదనపు దళాలను రక్షణాత్మక స్థానాల్లో మోహరించింది. పౌరులపై, వ్యూహాత్మక కేంద్రాలపై దాడులను నివారించడానికి తాము సరిహద్దు ప్రాంతంలో రక్షణాత్మక పద్ధతిలో మాత్రమే మోహరింపు చేశామని అని లెఫ్టినెంట్ కల్నల్ నాదవ్ శోషాని విలేకరులతో ఆన్‌లైన్ బ్రీఫింగ్ సందర్భంగా అన్నారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు ప్రతిస్పందనగా ఆదివారం రాత్రి హిజ్బుల్లా రాకెట్ దాడుల తర్వాత లెబనాన్‌లో ముందుకు సాగడానికి, అదనపు స్థానాలను కాపాడేందుకు సైన్యానికి అధికారం ఇచ్చానని రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ తెలిపారు. కొనసాగుతున్న సరిహద్దు భద్రతలో భాగంగా 2024 నవంబర్ నుంచి ఇజ్రాయెలీ దళాలు దక్షిణ లెబనాన్‌లోని ఐదు ప్రాంతాలను ఆక్రమించుకున్నాయి. సరిహద్దుల్లో ఉంటున్న ఇజ్రాయెలీ సమూహాలపై దాడులను నివారించేందుకు లెబనాన్‌లో అదనపు వ్యూహాత్మక ప్రాంతాలను ఆక్రమించుకునేందుకు తాను, ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ ఐడిఎఫ్ కు అధికారం ఇచ్చినట్టు రక్షణ మంత్రి కాట్జ్ తెలిపారు. లెబనాన్‌లోని హిజ్బుల్లా లక్ష్యాలపై ఐడిఎఫ్ తీవ్ర దాడులు కొనసాగిస్తోంది. ఆ ఉగ్రవాద సంస్థ ఇజ్రాయెల్‌పై తన దాడులకు భారీ మూల్యం చెల్లిస్తోంది, చెల్లిస్తూనే ఉంటుంది అని ఆయన అన్నారు. సరిహద్దు సమాజాలను రక్షించడానికి ఇజ్రాయెల్ నిశ్చయించుకుందని అంటూ, మేము గెలీలీ ప్రజలకు భద్రత ఇస్తామని వాగ్దానం చేసాం, దాన్ని నెరవేరుస్తాం అని అన్నారు.

## ఇరాన్, ఇండొనేషియాలలో భూకంపం

**వుదయం డెస్క్, మార్చి 3:**

ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధ నేపథ్యంలో ఇరాన్‌లోని కొన్ని ప్రాంతంలోనూ, ఇండొనేషియాలోనూ మంగళవారం భూకంపం సంభవించినట్టు వార్తలు వచ్చాయి. ఇరాన్‌లోని గెరాష్ ప్రాంతంలో సంభవించిన భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 4.3గా ఉండగా, ఇండొనేషియాలో తీవ్రత 6.2గా నమోదైంది. ఇండొనేషియాలో భూకంప తీవ్రతను భారతదేశానికి చెందిన నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ ప్రకటించింది. భూప్రకంపనలు ఉదయం పదిన్నర సమయంలో ఏర్పడ్డాయి. ఉత్తర సులావేసీలోని కొన్ని భాగాలలో ఈ ప్రకంపనలు చోటు చేసుకోవడం అన్నది ఇండోనేషియా తరచుగా భూకంప అవాంతరాలకు గురవుతుందని మరోసారి హైలైట్ చేస్తుంది.

**ఇండొనేషియా భూకంపం**

భూకంపపరంగా చురుకైన పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్ వెంబడి ఇండోనేషియా ఉంది. ఇక్కడ బహుళ టెక్టోనిక్ ప్లేట్లు కలుస్తాయి, దీని వలన ఈ ద్వీపసమూహం ప్రపంచంలోనే అత్యంత భూకంపప్రభావిత ప్రాంతాలలో ఒకటిగా మారింది.

**గత ఏడాది సులావేసీ భూకంపం పునరావృత్తం**

ఈ వారం జరిగిన సంఘటన గత సంవత్సరం సులావేసి తీరంలో నమోదైన 6.2 తీవ్రతతో సంభవించిన భూకంపాన్ని పోలి ఉంది. ఆ సందర్భంలో కూడా, ఎటువంటి మరణాలు లేదా పెద్ద నష్టం సంభవించలేదు, కానీ ఇలా పునరావృతం కావడం అన్నది ప్రాంతీయ దోష రేఖల (రీజినల్ ఫాల్ట్ లైన్స్) వెంట కొనసాగుతున్న అస్థిరతను ప్రతిబింబిస్తుంది. ఇండొనేషియా చరిత్రలో ప్రపంచంలోనే అత్యంత విధ్వంసకరమైన భూకంపాలు నమోదు అయ్యాయి. ముఖ్యంగా, 2004లో హిందూ మహాసముద్రంలో చోటు చేసుకున్న ఉపద్రవం పలు దేశాలలో తీర ప్రాంత ప్రజల జీవితాలను విధ్వంసం చేసింది. ఇటీవల చోటు చేసుకున్న భూప్రకంపనలు చాలా తక్కువగా ఉన్నప్పటికీ, అవి ఆ దేశానికి సంభవించనున్న సీస్మిక్ ముప్పును గుర్తు చేస్తాయి. ఇండొనేషియా ప్రభుత్వం ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, విపత్తు ప్రతిస్పందనమౌలిక సదుపాయాలు, ప్రమాదాలను తగ్గించడానికి ప్రజా అవగాహన డ్రైవ్‌లలో పెట్టుబడులు పెట్టడం కొనసాగిస్తోంది. టెక్టోనిక్ కదలికలు రోజువారీ వాస్తవికతగా ఉన్న దేశంలో సంసిద్ధత చాలా కీలకమని అధికారులు నొక్కి చెబుతున్నారు.








> "గురిపెట్టి ఒక విదేశీ నేతను వధించినప్పుడు దెబ్బతిన్న ఆ దేశ సార్వభౌమాధికారానికి దానిని కాపాడుతున్న అంతర్జాతీయ చట్టానికి మద్దతు తెలుపకపోవడం, నిష్పక్షపాత వైఖరిని తీసుకోకపోవడం మన విదేశాంగ విధాన ప్రతిష్ఠ, దాని దిశను గురించి తీవ్రమైన అనుమానాలు కలుగుతాయి. ఇరాన్ సుప్రీం నాయకుడు అయతుల్లా అలీ ఖమేనీని ఉద్దేశపూర్వకంగా హత్యచేయడం పట్ల మోడీ ప్రభుత్వం ఆ విషయంలో వహించిన మౌనం తటస్థ వైఖరి కిందికి రాదు. అంతర్జాతీయ విధి విధానాన్ని ధ్వంసం చేసిన సంఘటనపై మన ప్రభుత్వం పాటించిన ఆందోళనకరమైన మౌనం గురించి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల రెండవ దశలో చర్చించి తీరాలి."
>
> **- సోనియాగాంధీ, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్ పర్సన్**

## వే'మన'పద్యం

**వేషభాషలెరిగి కాషాయవస్త్రముల్**
**కట్టగానె ముక్తి కలుగబోదు**
**తలలు బోడులైన తలపులు బోడులా**
**విశ్వదాభిరామ! వినురవేమ**



## సంపాదకీయం

# నేపాల్ ఓటు పాతకా, కొత్తకా?

రేపు ఎన్నికలు జరుగనున్న నేపాల్, పాత కొత్త రాజకీయ శక్తుల సమర వేదికగా రూపొందింది. అక్కడ అనూహ్యామైన రీతిలో విజయవంతమైన జెన్ జెడ్ విప్లవం తర్వాత అంటే 2025 సెప్టెంబర్ తర్వాత నేపాల్ పార్లమెం టుకు జరుగుతున్న మొదటిఎన్నికలివి. అందుచేత పాత శక్తులే మళ్ళీ అధికారంలోకి వస్తాయా, జెన్ జెడ్ ప్రతాపం చూపుతుందా అనే మీమాంసకు అవకాశం కలుగుతున్నది. బంగ్లా దేశ్ లో షేక్ హసీనా ప్రభుత్వా న్ని కూలదోసిన శక్తుల అండదండలున్న బంగ్లా నేషన ల్ పార్టీకే ఇటీవలి ఎన్నికల్లో పట్టం కట్టిన సంగతి తెలిసిందే.నేపాల్ లో ప్రధాని పదవి కోసం ప్రధాన పోటీ మాజీ ప్రధాని ఖడ్గప్రసాద్ శర్మ ఓలి, తిరుగు బాటు తర్వాత తిరుగు లేని నాయకుడుగా ముందుకువచ్చిన రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ నేత, ఖట్మాండు మాజీ మేయర్ బాలేంద్ర షా మధ్య ఉండవచ్చని భావిస్తున్నారు.

మొత్తం 275 స్థానాలున్న పార్లమెం టులో సాధారణ మెజారిటీ పద్ధతి మీద 165 స్థానాలకు పోలింగ్ జరుగుతుంది.

ఈ ఎన్నికలో వచ్చే బలాబలాల ఆధారంగా మిగతా 110 స్థానాలను దామాషా పద్ధతిన ఆయా పార్టీలకు కేటాయిస్తారు. మూడు కోట్ల మంది జనాభా గల నేపాల్ లో కోటి ఎనభై తొమ్మిది లక్షల మంది ఓటర్లున్నారు. గత ఏడాది సెప్టెంబర్ లో నేపాల్ ను కుదిపేసిన జెన్ జెడ్ ఉద్యమంలో అవినీతి, బంధుప్రీతి, రాజకీయ నాయకత్వంలో జవాబుదారీతనం లేకపోవడం వంటి అవలక్షణాలపై యువత దండెత్తి ప్రజల మనసులను చూరగొన్నది. దీనితో సి పి ఎన్-యు ఎం ఎల్, నేపాలి కాంగ్రెస్, మావోయిస్టులు వంటి పాత పార్టీలు మసకబారి పోయాయి.అంతకాలం ఈ పాత పార్టీ లే వాటిలో అవి కలయికలు, తీసివేతలతో కథ నడిపిస్తూ పాత చింతకాయ పచ్చడినే తినిపిస్తూ వచ్చేవి.నేపాల్ అవినీతి, నిరుద్యోగం వంటి సమస్యల తో సతమాతమవుతున్నది. బయటినుంచి వచ్చే చెల్లింపులపైనే ఆధారపడి నడిపిస్తున్నది. సమూలమైన మార్పులకు నోచుకోలేదు. బాల్య వివాహాలు, సామాజిక అసమానతలు తీవ్రంగా కొనసాగుతున్నాయి. భారత చైనా లలో ఎటువైపు మొగ్గాలనేది కూడా అక్కడి పాలకులకు ఊగిసలాటను సృష్టిస్తుంది. రాచరికం నుంచి ప్రజాస్వామ్యాన్ని ఎంచుకున్న నేపాల్ సుస్థిరమైన- అవినీతి, దోపిడీ రహితమైన ప్రజాస్వామ్య దేశంగా నిలదొక్కుకోడానికి పడుతున్న ఆరాటం స్పష్టంగా కనిపిస్తున్నది.ఈ ఎన్నికలు ఈ చిన్నదేశానికి పెద్ద మార్గాన్ని చూపించాలి.

### రచనలు పంపండి



వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# జెండర్ కేటాయింపు లేని బడ్జెట్

**భా**రతీయ బడ్జెట్‌లలో లింగ వివక్ష ఇప్పటికీ పెద్ద సవాలుగానే ఉంటున్నది.లింగ ఆధారిత బడ్జెటింగ్ (జీఆర్ బి) ఉన్నప్పటికీ,మొత్తం బడ్జెట్‌లో మహిళలకు కేటాయింపులు 5 నుండి 9శాతంతో చాలా తక్కువగా ఉంటున్నాయి.ప్రధానంగా ఆర్థికపరమైన,సామాజిక భద్రతా పథకాలలో మహిళలకు తగినంత ప్రాతినిధ్యం లేకపోవడం మరియు వెనుకబడిన వర్గాల మహిళలపై తక్కువ దృష్టి పెట్టడం వంటివి వివక్షగా పరిగణించ బడుతున్నాయి.జెండర్ బడ్జెట్ ఉన్నప్పటికీ,మొత్తం బడ్జెట్ తో పోలిస్తే మహిళల సంక్షేమానికి కేటాయించే నిధులు చాలా తక్కువ. 2026-27లో ఈ వాటా కేవలం 9.37శాతం మాత్రమే.మహిళలు ఎక్కువగా అసంఘటిత రంగంలో పని చేస్తున్నప్పటికీ,బడ్జెట్ కేటాయింపులు, మద్దతు ఎక్కువగా సంఘటిత రంగానికి వెళుతున్నాయి.మహిళలందరూ ఒకే వర్గానికి చెందిన వారు కారు.ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ మరియు మైనారిటీ మహిళల అవసరాలను బడ్జెట్ ప్లానింగ్‌లో తగినంతగా గుర్తించకపోవడం,వారికి తక్కువ నిధులు అందడం పెద్ద సమస్య.మహిళలు చేసే ఇంటి చాకిరి,సంరక్షణ పనులకు ఆర్థిక విలువను గుర్తించకపోవడం,బడ్జెట్‌లో దానికి ప్రాధాన్యత ఇవ్వకపోవడం ఒక రకమైన వివక్ష.మహిళల అవసరాలను ఖచ్చితంగా అంచనా వేయడానికి అవసరమైన లింగ-వర్గీకృత డేటా అందుబాటులో ఉండకపోవడం వల్ల తప్పుడు ప్రణాళికలు జరుగుతున్నాయి.ప్రభుత్వం 'షీ మార్ట్ మిషన్' వంటి పథకాల ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఇంకా చాలా మార్పు రావాల్సి ఉన్నది.2026-27 బడ్జెట్ లో 7.4% ఆర్థిక వృద్ధి ఉన్నప్పటికీ,ప్రస్తుత సంవత్సరం 2025-26 ఆదాయ సేకరణ లక్ష్యం నెరవేరడం లేదని స్పష్టమైంది.సవరించిన అంచనాలలో స్థూల ఆదాయ లక్ష్యాన్ని 42.70 లక్షల కోట్ల రూపాయల నుండి 40.77 లక్షల కోట్ల రూపాయలకు తగ్గించారు.దీనితో పాటు,ఆర్థిక లోటు మరియు ప్రభుత్వ రుణాన్ని అదుపులో ఉంచే ప్రయత్నంలో,ప్రస్తుత సంవత్సరం 2025-26 ఖర్చును అసలు బడ్జెట్ అంచనాలతో పోలిస్తే సవరించిన అంచనాలలో 1 లక్ష కోట్ల రూపాయలు తగ్గించారు. 2025-26 సవరించిన అంచనాలలో అన్ని కేంద్ర ప్రాయోజిత పథకాలకు కలిపి బడ్జెట్‌ను 5.41 లక్షల కోట్ల రూపాయల నుండి 4.20 లక్షల కోట్ల రూపాయలకు తగ్గించారు.దీని అర్థం మహిళా సాధికారత పథకాలతో సహా చాలా ముఖ్యమైన సామాజిక రంగ పథకాలపై ప్రభుత్వ వ్యయం 2025-26లో బడ్జెట్ చేసిన దానికంటే తక్కువగా ఉంది.ఈ తగ్గింపు సవరణ విద్య,ఆరోగ్యం,తాగునీరు,గ్రామీణాభివృద్ధి మరియు పట్టణాభివృద్ధి వంటి కీలకమైన సామాజిక రంగ మంత్రిత్వ శాఖల బడ్జెట్‌లను కూడా ప్రభావితం చేసింది,వీటికి 2025-26 సంవత్సరానికి కేటాయింపులు అసలు అంచనాలతో పోలిస్తే తగ్గించబడ్డాయి.ముఖ్యంగా జల్ శక్తి మంత్రిత్వ శాఖ మరియు గృహనిర్మాణ & పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖలలో తీవ్రమైన కోతలు విధించబడ్డాయి.సవరించిన గణాంకాలలో వాటి బడ్జెట్‌లు వరుసగా 58శాతంమరియు 40శాతం తగ్గించబడ్డాయి.అదేవిధంగా సామాజిక న్యాయం మరియు సాధికారత,గిరిజన వ్యవహారాలు,మైనారిటీ వ్యవహారాలు మరియు స్త్రీ మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖల సవరించిన అంచనాలలో కూడా తగ్గింపులు సంభవించాయి.దీని అర్థం మహిళల జీవితాలను కీలకమైన మార్గాల్లో ప్రభావితం చేసే జల్ జీవన్ మిషన్,స్వచ్ఛ భారత్ మిషన్,ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పట్టణ మరియు గ్రామీణ మరియు ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన,మిషన్ శక్తి (మహిళల రక్షణ మరియు సాధికారత కోసం మిషన్),ఎస్సీలకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్,ప్రధాన మంత్రి అనుస్చిత్ జాతి అభియోదయ యోజన,షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి కార్యక్రమం వంటి పథకాలకు బడ్జెట్ కేటాయింపుల కంటే తక్కువ ఖర్చు ఉంటుంది.2026-27లో స్థూల ఆదాయ వసూళ్లు దాదాపు 44 లక్షల కోట్ల రూపాయలకు అంచనా వేశారు.అయితే జిడిపిలో ఒక శాతంగా స్థూల పన్ను ఆదాయం ప్రస్తుత సంవత్సరంలో 12శాతం నుండి 2026-27లో 11.25శాతం తగ్గుతుందని అంచనా వేయబడింది. గత కొన్ని సంవత్సరాలుగా పన్ను జిడిపి నిష్పత్తిలో క్రమంగా పెరుగుదల ధోరణి తిరోగమనాన్ని ఇది సూచిస్తుంది.2026-27 సంవత్సరానికి మొత్తం బడ్జెట్ 53.47 లక్షల కోట్ల రూపాయలు.ఇది గత సంవత్సరం అసలు బడ్జెట్ అంచనా కంటే 3 లక్షల కోట్ల రూపాయలు ఎక్కువ మరియు సవరించిన అంచనా కంటే దాదాపు 4 లక్షల కోట్ల రూపాయలు ఎక్కువ.ప్రభుత్వం 2026-27లో 16.63 లక్షల కోట్ల రూపాయలు రుణం తీసుకోవాలని కూడా యోచిస్తోంది.అయితే ఈ గణనీయంగా పెద్ద బడ్జెట్ పరిమాణం ఆరోగ్యం,విద్య,తాగునీరు,పోషకాహారం, గ్రామీణాభివృద్ధి మరియు పట్టణాభివృద్ధి వంటి సామాజిక రంగాలకు లేదా దళితులు,ఆదివాసీలు, మైనారిటీలు మరియు మహిళలు మరియు పిల్లలు వంటి అణగారిన వర్గాల ప్రజలకు ఎటువంటి ప్రత్యేక ప్రయోజనాలను తీసుకురావు.ఉదాహరణకు 2025-26 బడ్జెట్ తో పోలిస్తే 2026-27లో విద్యా మంత్రిత్వ శాఖ బడ్జెట్ కేవలం 8శాతంమాత్రమే పెరిగింది,మొత్తం ఆరోగ్య బడ్జెట్ (ఆయుష్‌తో సహా) కేవలం 6.8శాతంపెరిగింది మరియు గ్రామీణాభివృద్ధి బడ్జెట్ కేవలం



3.5శాతంమాత్రమే పెరిగింది మరియు వ్యవసాయ మంత్రిత్వ శాఖ రైతు సంక్షేమ బడ్జెట్ కేవలం 2శాతంమాత్రమే పెరిగింది.2025-26తో పోలిస్తే జల్ శక్తి మంత్రిత్వ శాఖ మరియు గృహనిర్మాణం & పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ బడ్జెట్లు వాస్తవానికి తగ్గాయి.గత సంవత్సరం తన బడ్జెట్ ప్రసంగంలో,ఆర్థిక మంత్రి పోషకాహార మద్దతు కోసం ఖర్చు నిబంధనలను తగిన విధంగా పెంచుతామని ప్రకటించారు.అంటే ఐసిడిఎస్ మరియు యండిఎం వంటి పోషకాహార పథకాలకు ఒక్కొక్క వ్యక్తి యూనిట్ ఖర్చును పెంచుతామని. కానీ దీనిపై ఎటువంటి చర్య తీసుకోలేదు.ధరలు పెరుగుతున్నప్పటికీ,చిన్నపిల్లలు,గర్భిణీలు మరియు పాలిచ్చే మహిళలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఇచ్చే అనుబంధ పోషకాహార వ్యయ నిబంధనలను 2018 నుండి సవరించలేదు.సక్షమ్ అంగన్‌వాడీ మరియు పోషన్ 2.0 బడ్జెట్‌లో గత సంవత్సరం 2025-26 21,960 కోట్ల రూపాయలతో పోలిస్తే 23,100 కోట్ల రూపాయలు కేటాయించారు, ఇది కేవలం 5.19శాతమే పెరుగుదల.ఈ అదనపు 1140 కోట్ల రూపాయలు అనుబంధ పోషకాహార కార్యక్రమం యొక్క 9 కోట్ల మంది లబ్ధిదారులకు రోజుకు దాదాపు 40 పైసలు,మరియు అందించిన భోజనం నాణ్యతను మెరుగుపరచడానికి లేదా గుడ్లు మరియు పండ్లు వంటి మరింత పోషకమైన వస్తువులను చేర్చడానికి సరిపోవు.ఇంకా అంగన్‌వాడీ కార్మికులు మరియు సహాయకులకు వేతనాలను పెంచడానికి అవకాశం లేదు.దీనికి కేంద్ర సహకారం కూడా 2018 నుండి సవరించబడలేదు. ప్రధాన అంగన్‌వాడీలలో ఈ సహకారం నెలకు 4,500రూపాయలు మరియు మినీ అంగన్‌వాడీలలో నెలకు 3,500రూపాయలు మరియు అసిస్టెంట్ అంగన్‌వాడీ కార్యకర్తలకు నెలకు 2250రూపాయలుగా ఉంది.రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కేంద్ర సహకారానికి తమ సహకారాన్ని జోడిస్తాయి,ఇది రాష్ట్రాల వారీగా మారుతుంది.సామాజికంగా అణగారిన వర్గాలకు సేవలందించే ముఖ్యమైన మంత్రిత్వ శాఖలు సామాజిక న్యాయం,సాధికారత (దళితులు, దివ్యాంగులు మరియు ఇతర అణగారిన జనాభా), గిరిజన వ్యవహారాలు, మైనారిటీ వ్యవహారాలు మరియు స్త్రీ శిశు అభివృద్ధి బడ్జెట్‌లు 2026-27లో గణనీయమైన పెరుగుదలను చూడలేదు.ప్రస్తుత సంవత్సరంశ2025-26లో జెండర్ బడ్జెట్ కేటాయింపులు సవరించిన బడ్జెట్‌లో 11.6శాతం తగ్గాయి,దీని వలన జెండర్ బడ్జెట్ 2025-26లో 8.86శాతం నుండి 8.01శాతం తగ్గింది.2025-26 సంవత్సరానికి బడ్జెట్ అంచనాలతో పోలిస్తే సవరించిన జిబిఎస్ లో 31శాతం భారీ తగ్గుదల ఉంది.2026-27 సంవత్సరంలో,జెండర్ బడ్జెట్ 2025-26 బడ్జెట్‌లో 4.49 లక్షల కోట్ల రూపాయల నుండి 2026-27 బడ్జెట్‌లో 5లక్షల కోట్ల రూపాయలకు పెరిగింది,ఇది కేవలం 51 వేల కోట్ల రూపాయల పెరుగుదల.శాతం పరంగా జెండర్ బడ్జెట్ 2025-26 బడ్జెట్‌లో మొత్తం బడ్జెట్‌లో 8.86శాతం నుండి 2026-27 బడ్జెట్‌లో 9.4శాతానికి పెరిగింది.జెజెఎం వంటి కొన్ని పథకాలు ఇప్పుడు లింగ బడ్జెట్‌గా పెరిగిన శాతాన్ని చూపిస్తున్నాయి.కానీ మహిళలు మరియు బాలికలకు మరియు వారి వినియోగాలకు సంబంధించిన మొత్తం కేటాయింపులలో గుణాత్మక మార్పు తక్కువగా ఉన్నట్లు కనిపిస్తోంది.ఆర్థిక మంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో కొత్త కార్యక్రమాలపై చాలా తక్కువ ప్రకటనలు చేశారు.అయితే లఖ్పతి దీదీ 2.0,స్వయం ఉపాధి పొందుతున్న మహిళల కోసం షీ మార్ట్స్ మరియు ప్రతి జిల్లాలో బాలికల హాస్టల్ వంటి ప్రకటనలు ఈ సంవత్సరం బడ్జెట్ ప్రసంగంలో మహిళలు మరియు బాలికలకు కొన్ని ముఖ్యమైన మరియు స్వాగతించదగిన ప్రకటనలలో ఉన్నాయి.అయితే క్రెడిట్-లింక్డ్ పథకాల ద్వారా ఆదాయ ఉత్పత్తిపై ఎక్కువగా దృష్టి కేంద్రీకరించబడింది.నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదల మోయలేని భారంగా మారింది.ఇంటి భారాలను తగ్గించడానికి మరియు ఆర్థిక మరియు సామాజిక జీవితంలో పూర్తి భాగస్వామ్యాన్ని ప్రారంభించడానికి పైపుల ద్వారా తాగునీరు, విద్యుత్ మరియు పారిశుధ్యం వంటి సమయాన్ని ఆదా చేసే మౌలిక సదుపాయాలు, అలాగే మెరుగైన మరియు అందుబాటులో ఉండే సంరక్షణ సౌకర్యాలు మహిళలకు అవసరం.



- నాదెండ్ల శ్రీనివాస్
9676407140

# ఖమేనీ మరణం, పూర్వాపరాలు



> ఈ సంఘటనను చారిత్రక దృష్టితో పరిశీలిస్తే.. ఒక వ్యక్తి మరణం మాత్రమే కాదు; ఒక వ్యవస్థ, ఒక సిద్ధాంత పంథా, ఒక ప్రాంతీయ వ్యూహం కొత్త దశలోకి ప్రవేశించడమని చెప్పాలి. ఖమేనీ నాయకత్వంలో ఇరాన్ అమెరికా-ఇజ్రాయెల్ వ్యతిరేక ధోరణిని తన రాజకీయ మూల సూత్రంగా నిర్మించింది. ఇప్పుడు ఆ ధోరణి కొనసాగుతుందా, లేక అంతర్గత పునర్విమర్శకు దారితీస్తుందా అన్నది ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది.
>
> భారతదేశం వంటి దేశాలకు కూడా ఈ పరిణామం ప్రాధాన్యం కలిగినదే. ఇరాన్‌తో ఇంధన, వాణిజ్య, వ్యూహాత్మక సంబంధాలు ఉన్న నేపథ్యంలో ప్రాంతీయ స్థిరత్వం కీలకం. చమురు ధరల పెరుగుదల భారత ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపవచ్చు. అలాగే మధ్యప్రాచ్యంలో పనిచేస్తున్న లక్షలాది భారతీయుల భద్రత కూడా ప్రధాన అంశం.

**2026** ఫిబ్రవరి 28న మధ్యప్రాచ్య ఆకాశంలో మొదలైన అగ్నికీలలు కేవలం ఒక దేశ సరిహద్దులను మాత్రమే కాక, ప్రపంచ రాజకీయ సమతుల్యతను కుదిపేశాయి. అమెరికా సంయుక్త రాష్ట్రాలు మరియు ఇజ్రాయెల్ సంయుక్తంగా ప్రారంభించిన విస్తృత వైమానిక దాడుల్లో అయతుల్లా అలీ ఖమేనీ మరణించినట్టు అధికారిక ప్రకటన వెలువడటంతో, నలభై ఏళ్లకు పైగా ఒకే ధ్రువంగా నిలిచిన ఇరాన్ రాజకీయ వ్యవస్థ ఒక్కసారిగా అనిశ్చితి గర్భంలోకి జారి పోయింది. ఈ సంఘటనను ఒకే కోణంలో చూడలేము; దీని వెనుక సుదీర్ఘ పూర్వాపరాలు, అణు వివాదాలు, ప్రాదేశిక శక్తి పోటీలు, మతాధారిత రాజకీయ సిద్ధాంతాలు, అంతర్జాతీయ వ్యూహాత్మక లెక్కలు అన్నీ పరస్పరం మిళితమై ఉన్నాయి.

1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత ఏర్పడిన ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్‌లో "సుప్రీం లీడర్" పదవి అత్యున్నత అధికారం. ఆ పదవిలో 1989 నుంచి కొనసాగిన ఖమేనీ మూడు దశాబ్దాలకు పైగా దేశ సైనిక, న్యాయ, విదేశాంగ వ్యవస్థలపై నిర్ణయాత్మక ప్రభావం చూపించాడు. పార్లమెంటు, అధ్యక్ష పదవి ఉన్నప్పటికీ, విప్లవ సంరక్షణ దళాలపై, న్యాయ వ్యవస్థపై, రాష్ట్ర ప్రసార మాధ్యమాలపై తుది మాట సుప్రీం లీడర్‌కే ఉంటుంది. 85 సంవత్సరాల వయస్సు దాటినప్పటికీ, ఆరోగ్య సమస్యలపై అప్పుడప్పుడు ఊహాగానాలు వచ్చినా, ఆయన అధికారంలో చలనం కనిపించలేదు. అణు కార్యక్రమంపై పాశ్చాత్య దేశాలతో జరిగిన ఒప్పందాలు, వాటి రద్దులు, ఆంక్షలు, తిరుగుబాట్లు—ఈ సమస్తంలో ఖమేనీ వైఖరి ఎప్పుడూ కఠినంగానే నిలిచింది. ఇరాన్ అణు కార్యక్రమం గత రెండు దశాబ్దాలుగా ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. యురేనియం శుద్ధి శాతం 60కు చేరుకుందని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ నివేదికలు సూచించిన సందర్భాలు ఉన్నాయి. 2015లో కుదిరిన అణు ఒప్పందం తర్వాత కొంత ఉపశమనం వచ్చినా, తరువాతి రాజకీయ మార్పులతో అది దెబ్బతింది. అమెరికా ఆంక్షలు మరింత కఠినతరమయ్యాయి. చమురు ఎగుమతులు తగ్గాయి. దేశీయ ద్రవ్యోల్బణం అధికారిక గణాంకాల ప్రకారం 40 శాతాన్ని దాటిన సంవత్సరాలు నమోదయ్యాయి. యువత నిరుద్యోగం 25 శాతం పైగా ఉందని స్వతంత్ర అంచనాలు చెబుతున్నాయి. ఈ ఆర్థిక ఒత్తిళ్ల మధ్య కూడా ఇరాన్ తన ప్రాంతీయ ప్రభావాన్ని విస్తరించేందుకు సిరియా, ఇరాక్, లెబనాన్, యెమెన్ ప్రాంతాల్లో అనుబంధ బలగాలకు మద్దతు ఇచ్చిందని పాశ్చాత్య విశ్లేషణలు పేర్కొన్నాయి. ఈ పరిణామాలన్నీ అమెరికా-ఇజ్రాయెల్ భద్రతా ఆందోళనలకు కారణమయ్యాయి. ఇజ్రాయెల్ చాలా కాలంగా ఇరాన్ అణు సామర్థ్యాన్ని తన జాతీయ భద్రతకు ప్రత్యక్ష ముప్పుగా పేర్కొంటూ వచ్చింది. అణు ఆయుధ సామర్థ్యం సాధిస్తే ప్రాంతీయ శక్తి సమీకరణ పూర్తిగా మారిపోతుందని అది వాదించింది. అమెరికాతో కలిసి వ్యూహాత్మక సహకారం పెంచుతూ, రహస్య సమాచార సేకరణ, సైబర్ దాడులు, లక్ష్యిత హత్యలు వంటి పద్ధతులు గతంలోనూ ఉపయోగించ బడ్డాయని అంతర్జాతీయ పరిశోధనలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో 2026 ఫిబ్రవరి చివరి వారంలో సంయుక్త ఆపరేషన్‌కు తుది రూపం ఇచ్చినట్లు వార్తలు వెల్లడించాయి. ఫిబ్రవరి 28 తెల్లవారు జామున ప్రారంభమైన దాడులు బహుళ దశల్లో సాగినట్లు సైనిక వర్గాలు వివరించాయి. సుమారు 200కు పైగా యుద్ధ విమానాలు, దూర ప్రయాణ క్రూయిజ్ క్షిపణులు, డ్రోన్ వ్యవస్థలు వినియోగించబడినట్టు అంచనాలు ఉన్నాయి. టెహ్రాన్ సమీపంలోని సైనిక స్థావరాలు, అణు సంబంధిత పరిశోధన కేంద్రాలు, విప్లవ సంరక్షణ దళాల నియంత్రణ భవనాలు లక్ష్యాలుగా ఎంపికయ్యాయి. అత్యంత భద్రత కలిగిన ప్రాంతంగా భావించిన సుప్రీం లీడర్ నివాస సముదాయంపై కూడా ఖచ్చితమైన దాడి జరిగినట్లు తరువాతి నివేదికలు తెలిపాయి. గంటల వ్యవధిలోనే ఇరాన్ రాష్ట్ర మాధ్యమాలు ఖమేనీ మరణాన్ని ధృవీకరించాయి. అధికారిక ప్రకటనలో ఆయనను "విప్లవ వీరమరణం పొందిన నాయకుడు"గా అభివర్ణించారు. దేశవ్యాప్తంగా 40 సంతాపం ప్రకటించారు. ఈ వార్త బయటకు రావడంతో అంతర్జాతీయ వేదికలపై తక్షణ ప్రతిస్పందనలు వెల్లువెత్తాయి. అమెరికా అధ్యక్షుడు ఈ ఆపరేషన్‌ను "ప్రాంతీయ భద్రత కోసం అవసరమైన చర్య"గా పేర్కొన్నాడు. ఇజ్రాయెల్ నాయకత్వం "అస్తిత్వ ముప్పును నివారించిన చారిత్రాత్మక చర్య"గా వివరించింది. మరోవైపు రష్యా, చైనా వంటి దేశాలు సార్వభౌమాధికారంపై ఉల్లంఘనగా విమర్శించాయి. ఐక్యరాజ్య సమితి అత్యవసర భద్రతా మండలి సమావేశం నిర్వహించింది. యూరోపియన్ దేశాలు ఉద్రిక్తతలను తగ్గించాలంటూ పిలుపునిచ్చాయి. ఇరాన్ అంతర్గత పరిస్థితి సంక్లిష్టంగా మారింది. రాజ్యాంగ ప్రకారం సుప్రీం లీడర్ మరణించినపుడు నిపుణుల సభ కొత్త నాయకుడిని ఎన్నాలి. అయితే ప్రస్తుత రాజకీయ వాతావరణంలో విప్లవ సంరక్షణ దళాల ప్రభావం ఎంతవరకు ఉంటుందన్నది కీలకం. ఖమేనీ వారసుడిగా ఎవరు వస్తారన్న ప్రశ్న దేశీయ రాజకీయ సమీకరణలను ప్రభావితం చేస్తోంది. సంస్కరణ వాదులు, కఠిన వాదులు, సైనిక వర్గాలు—మూడు ధ్రువాలు కొత్త సమీకరణలకు దారితీయవచ్చు. తక్షణ కాలంలో అధికార పోరు తీవ్రతరమయ్యే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు.సైనిక పరంగా కూడా పరిణామాలు ఆందోళనకరంగా ఉన్నాయి. ఇరాన్ ప్రత్యుత్తరంగా కొన్ని బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించినట్టు సమాచారం. ఇజ్రాయెల్ నగరాల్లో గగనతల హెచ్చరికలు మోగినట్లు వార్తలు వెలువడ్డాయి. గల్ఫ్ ప్రాంతంలోని అమెరికా సైనిక స్థావరాలు అత్యున్నత అప్రమత్తత లోకి వెళ్లాయి. చమురు సరఫరా మార్గాలైన హోర్ముజ్ సముద్ర సంధి వద్ద రవాణా కుదుపు ఎదుర్కొంది. అంతర్జాతీయ మార్కెట్లలో ముడి చమురు ధరలు ఒక్కరోజులోనే 8 నుంచి 10 శాతం వరకు ఎగిసినట్లు ఆర్థిక వర్గాలు తెలిపాయి. బంగారం ధరలు కూడా గణనీయంగా పెరిగాయి. ఈ పరిణామాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపే సూచనలు కనిపిస్తున్నాయి. సామాజికంగా ఇరాన్‌లో మిశ్రమ స్పందనలు దర్శనమిచ్చాయి. అధికార అనుచరులు భారీ సంతాప సభలు నిర్వహించారు. మరోవైపు కొంతమంది యువత వర్గాల్లో అసంతృప్తి వ్యక్తమైందన్న వార్తలు వెలువడ్డాయి. గత కొన్ని సంవత్సరాల్లో మహిళా హక్కులు, జీవనోపాధి సమస్యలపై జరిగిన నిరసనలు ఇంకా ప్రజల మనసుల్లో మిగిలే ఉన్నాయి. ఈ నేపథ్యంలో నాయకత్వ మార్పు దేశీయ సంస్కరణలకు దారితీస్తుందా లేదా కఠిన నియంత్రణ మరింత పెరుగుతుందా అన్నది చూడాల్సి ఉంది. ప్రాంతీయ శక్తి సమీకరణ పరంగా ఈ సంఘటన ఒక మలుపు. లెబనాన్ లోని హిజ్బుల్లా, యెమెన్‌లోని హూతీ బలగాలు, ఇరాక్‌లోని శియా మిలీషియా గుంపులు—ఇవి ఇరాన్‌తో అనుబంధం కలిగినవిగా పాశ్చాత్య దేశాలు పేర్కొంటాయి. వీటి భవిష్యత్తు వ్యూహం ఏ దిశగా సాగుతుందన్నది మధ్యప్రాచ్య భద్రతకు కీలకం. ఒకవేళ విస్తృత ప్రాంతీయ యుద్ధం చెలరేగితే దాని ప్రభావం ప్రపంచ వ్యాప్తంగా కనిపించే అవకాశం ఉంది. ఈ సంఘటనను చారిత్రక దృష్టితో పరిశీలిస్తే, ఒక వ్యక్తి మరణం మాత్రమే కాదు; ఒక వ్యవస్థ, ఒక సిద్ధాంత పంథా, ఒక ప్రాంతీయ వ్యూహం కొత్త దశలోకి ప్రవేశించడమని చెప్పాలి. ఖమేనీ నాయకత్వంలో ఇరాన్ అమెరికా-ఇజ్రాయెల్ వ్యతిరేక ధోరణిని తన రాజకీయ మూల సూత్రంగా నిర్మించింది. ఇప్పుడు ఆ ధోరణి కొనసాగుతుందా, లేక అంతర్గత పునర్విమర్శకు దారితీస్తుందా అన్నది ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది.

భారతదేశం వంటి దేశాలకు కూడా ఈ పరిణామం ప్రాధాన్యం కలిగినదే. ఇరాన్‌తో ఇంధన, వాణిజ్య, వ్యూహాత్మక సంబంధాలు ఉన్న నేపథ్యంలో ప్రాంతీయ స్థిరత్వం కీలకం. చమురు ధరల పెరుగుదల భారత ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపవచ్చు. అలాగే మధ్యప్రాచ్యంలో పనిచేస్తున్న లక్షలాది భారతీయుల భద్రత కూడా ప్రధాన అంశం. మొత్తంగా చూస్తే, ఫిబ్రవరి 28 దాడులు మరియు ఖమేనీ మరణం మధ్య ప్రాచ్య చరిత్రలో ఒక కీలక ఘట్టంగా నిలుస్తాయి. సైనిక దాడి ద్వారా ఒక దేశ అత్యున్నత నాయకుడి మరణం చోటుచేసుకోవడం అరుదైన విషయం. దీని ప్రభావాలు తక్షణంగా మాత్రమే కాక, దీర్ఘకాలం లోనూ అనేక రాజకీయ, ఆర్థిక, సామాజిక మార్పులకు దారి తీయవచ్చు. ప్రపంచ శక్తులు ఇప్పటికైనా సంయమనంతో వ్యవహరించి, విస్తృత యుద్ధాన్ని నివారించేందుకు దౌత్య మార్గాలను అన్వేషిస్తాయా అన్నది సమీప భవిష్యత్తు నిర్ణయిస్తుంది. మధ్యప్రాచ్య ఆకాశంలో మెరుస్తున్న ఈ అగ్నికీలలు శాంతి దీపాలుగా మారుతాయా, లేక మరింత విధ్వంసానికి దారి తీస్తాయా అన్నది ప్రపంచ సమాజం ఎదురు చూస్తున్న ప్రశ్న.



సంగనబట్ల
9440595494

# గ్రేటర్ హైదరాబాద్




## సిఎం సమీక్షలో పాల్గొన్న కలెక్టర్లు



**హైదరాబాద్/సంగారెడ్డి, మార్చి 3 (ఉదయం):** మంగళవారం హైదరాబాద్‌లో గౌరవ రేవంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్ర స్థాయి కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పాల్గొన్నారు.
రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం వంటి కీలక అంశాలపై ముఖ్యమంత్రి సమగ్ర సమీక్ష నిర్వహించారు. జిల్లాల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు వేగవంతంగా అమలు కావాలని, ప్రజలకు పారదర్శకంగా మరియు సమర్థవంతంగా సేవలు అందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రతి జిల్లా కలెక్టర్ తమ తమ జిల్లాల ప్రగతి నివేదికలను సమర్పించి, ఎదుర్కొంటున్న సమస్యలు మరియు భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను వివరించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లాలో అమలవుతున్న పథకాల స్థితిగతులను కలెక్టర్ పి. ప్రావీణ్య వివరించినట్లు తెలిసింది.

## చిన్నారులతో హోలీ సంబరాలు



**సంగారెడ్డి, మార్చి03 (ఉదయం):** సంగారెడ్డి కలెక్టరేట్ గ్రౌండ్ లో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ పండుగను పురస్కరించుకుని చిన్నారులతో రంగుల హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు ఆనందోత్సాహాలతో ఒకరికి ఒకరు రంగులు చల్లి పండుగను సంతోషంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ఎమ్ఆర్ఓ మనోహర్ చక్రవర్తి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు. హోలీ పండుగ స్నేహభావానికి, ఐక్యతకు ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ గౌడ్, కారుణరెడ్డి, పోలీస్ సంతోష్ పాటిల్, వెంకటేష్, సుధీర్, రఘునాథ్ రెడ్డి, సహదేవ్, సందీప్ రెడ్డి, రవి కుమార్ తదితరులు పాల్గొని చిన్నారులను ప్రోత్సహించారు.

## 12వార్డ్ లో ఘనంగా హోలీ వేడుకలు



**సంగారెడ్డి, మార్చి03 (ఉదయం):** హోలీ వేడుకలను సంగారెడ్డి 12 వార్డు లోని పలు కాలనీ ల్లో ఘనంగా జరుపుకున్నారు. యువత చిన్నారులు ఒకరికొకరు హోలీ సందర్భంగా రంగులు చళ్ళుకుంటూ సెల్ఫీలు దిగుతూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు పలుప్రాంతాల్లో ఆటపాటలతో హోలీ ఆడుతూ యువత హోలీ పండగను ఉత్సాహం గా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో రాము సాహితీ కాలనీ వాసులు హోలీ వేడుకల్లో పాల్గొని యువతకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

## జగ్గారెడ్డిని కలిసిన బర్దిపూర్ అప్ప

**సంగారెడ్డి, మార్చి03 (ఉదయం):** సంగారెడ్డి జిల్లా రాజకీయ, ఆధ్యాత్మిక వర్గాలలో విశేష ప్రాధాన్యం పొందిన సందర్భంగా, టి. జగ్గారెడ్డి ని శ్రీ దత్తగిరి మహారాజ్ అప్ప గారు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.
బర్దిపూర్‌కు చెందిన శ్రీశ్రీశ్రీ దత్తగిరి మహారాజ్ వారి 47వ వార్షిక అమర తిథి సందర్భంగా నిర్వహించనున్న మహోత్సవ కార్యక్రమాలకు హాజరు కావాలని అప్ప గారు ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా మార్చి 5, 2026 గురువారం ఉదయం 10 గంటలకు రథయాత్ర (పాదయాత్ర - పల్లకి సేవ) నిర్వహించనున్నట్లు తెలిపారు.
అమరతిథి కార్యక్రమంలో భాగంగా వార్షిక ఆరాధన, సంగీత దర్బార్, మహా మృత్యుంజయ మంత్ర శత సహస్ర



(లక్ష) జప యజ్ఞం వంటి విశిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగనున్నట్లు వెల్లడించారు. ఈ మహోత్సవంలో సంగారెడ్డి జిల్లా బంధువులందరూ పాల్గొని మహారాజ్ వారి ఆశీస్సులు పొందాలని అప్ప గారు కోరారు.


Classified Ads English / Telugu
ఉదయం తెలుగు దిన పత్రిక ద్వారా
@ Rs. 300/-
Pay for 3 Get Free 2 Classifieds
• బహిరంగ ప్రకటనలు
• లీగల్ నోటీసులు
• ఉద్యోగ
• వ్యాపార
5 — 3 ప్రకటనలకు చెల్లించండి 2 ప్రకటనలు ఉచితంగా పొందండి
ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి 9553256199 7013538549
Change of Name | Lost of Documents | Legal Notices
Wanted Employees | Real Estate | Public Notices
Advertise Classifieds Rs. 300/-
ఉదయం | Powered by ProjectWe4 Technologies


## విశాల హృదయం..



- నాయకత్వంలో నవ్యపథం.. ▪ నేడు మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల రెడ్డి జన్మదినం..
- తెలంగాణ ఉద్యమకారుడు తాండ్ర వీరేందర్ రెడ్డి కోడలిగా రంగంలోకి..
- కేశంపేట జడ్పిటిసిగా బాధ్యతలు.. ▪ నాయకురాలిగా ఇంతింతై ఎదుగుతున్న విశాల..



*షాద్ నగర్, మార్చి 03 (ఉదయం):* మహిళలు రాజకీయాల్లోకి రారు.. వచ్చిన భర్త చాటు నాయకురాలుగా ఒంటింటికే పరిమితమవుతారు.. స్వయం పాలన సాధ్యం కాదు.. పాలనా సమర్థత ఉండదు.. ఇలాంటి విమర్శలు అన్నిటిని ధీటుగా ఎదుర్కొని, నాయకత్వంలో నవ్యపథాన్ని ఆవిష్కరించి మహిళలు కూడా అన్ని రంగాల్లో అద్భుతమైన విజయాలు సాధించగలరు.. అని నిరూపించిన నాయకురాలు కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి.. ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న ఆమె గురించి వివరంగా చెప్పాలంటే..

### హస్తం వైపు అడుగులు..

మారుతున్న రాజకీయ పరిణామాలు, గత పార్టీలో ఎదురైన ఇబ్బందుల నేపథ్యంలో గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఆమె ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విజయం కోసం అంకితభావంతో కృషి చేశారు. పార్టీలో చురుకుగా ఉంటూ ఎలాంటి కార్యక్రమాలు జరిగినా ముందుంటూ నాయకురాలుగా సత్తా చాటడమే కాకుండా, స్వతహాగా వివిధ సేవా కార్యక్రమాలలో కూడా పాల్గొని తన ఔదార్యాన్ని చాటిన సందర్భాలు అనేకం. ప్రస్తుతం జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో తిరిగి మరోసారి కేశంపేట నుంచి ఆమె పోటీలో ఉంటుందా, లేక ఎంపీపీ వైపు అడుగులు వేస్తుందా..? అన్నది వేచి చూడాలి. ప్రస్తుతానికైతే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోటరిలో అతి ముఖ్యమైన నాయకురాల్లో ఆమె కూడా ఒకరు కావడం విశేషం. హ్యాపీ బర్త్ డే విశాల గారు..

### చదువుకున్న నేత..

చదువు సంధ్యా లేని వాళ్లే రాజకీయాలు చేస్తారు.. అన్న అపోహను తుడిచి పెడుతూ ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు వదిలి కూడా రాజకీయాల వైపు అడుగులు వేసిన నాయకురాలు విశాల. తాను చదివిన చదువుకి మంచి ఉద్యోగ అవకాశం ఉన్నప్పటికీ ప్రజాసేవ చేయాలన్న లక్ష్యంతో ముందుకు నడిచారు. కళాశాల స్థాయిలో నాయకత్వ లక్షణాలు ఉన్న ఈ నాయకురాలు అదే ధోరణిని కొనసాగిస్తూ రాజకీయాల వైపు ఆమె అడుగులు వేశారు. ఆమె భర్త శ్రవణ్ రెడ్డి కూడా రాజకీయాల్లో ఉండడంతో ఆమె పని తేలికైంది. భర్త సలహాలు, సూచనలతో రాజకీయాలపై అవగాహన పెంచుకున్న ఆమె క్రమక్రమంగా నాయకురాలిగా ముందుకు నడిచారు. ఆమె చురుకుతనాన్ని, ఉత్సాహాన్ని గమనించిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం కేశంపేట జడ్పిటిసిగా పోటీ చేసే అవకాశాన్ని కల్పించింది. గత ఎన్నికల్లో ఆ మండలం నుంచి పోటీ చేసిన ఆమె ఘన విజయం సాధించి తన సత్తా చాటారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ, గ్రామాల్లో తిరుగుతూ జడ్పిటిసిగా పూర్తిస్థాయిలో తనను తాను ఏమిటో నిరూపించుకున్నారు.

## సంతోషంలో.. తోడునీడగా..!

### ఎఫ్.సి.ఎన్ వృద్ధాశ్రమంలో తాండ్ర విశాల జన్మదిన వేడుకలు

విధి వంచితులు, అనాధలు, అభాగ్యులను అక్కున చేర్చుకుని పండగ అయినా పబ్బమైన వారితోనే జరుపుకునే గొప్ప విశాల హృదయం కేశంపేట మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ మహిళా నేత తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డిది. ఎఫ్.సి.ఎన్ ( ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్) వృద్ధాశ్రమంలో వృద్ధుల మధ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కేశంపేట్ మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి దంపతులు తమ చిరునవ్వుతో సేవ కార్యక్రమాలను చేపట్టారు. తన పుట్టినరోజును పురస్కరించుకొని అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించి వారి ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. ఈ సంతోష సమయంలో వృద్ధులతో గడపడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి దంపతులు మీడియాతో పేర్కొన్నారు. సమాజంలో ఎవరైనా సరే తమ వివాహ వార్షికోత్సవాలు జన్మదినోత్సవాలు ఇంకా అనేక శుభకార్యాలు ఇలాంటి వారితో జరుపుకుంటే ఎంతోమందికి ఆదర్శం అవుతారని ఆమె సూచించారు. సంతోష సమయంలోనే అభాగ్యులకు తోడునీడగా అండగా నిలవాలని ఆమె పేర్కొన్నారు..



## రైల్వే జీఎంతో మెదక్ ఎంపీ విస్తృత చర్చ

**రామచంద్రపురం, మార్చి 3 (ఉదయం):** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌ను మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పార్లమెంట్ పరిధిలో కొనసాగుతున్న రైల్వే అభివృద్ధి పనులపై చర్చించారు.



తెల్లాపూర్‌లో నిర్మాణంలో ఉన్న ఆర్‌యుబి పనులను వేగవంతం చేయాలని కోరారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందేలా ఎంఎంటిఎస్ సేవలను విస్తరించాలని వినతిపత్రం సమర్పించారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంఎంటిఎస్ సేవలు సక్రమంగా అందడం లేదని, గతంతో పోలిస్తే సగానికి పైగా రైళ్లను రద్దు చేశారని తెలిపారు. రద్దు చేసిన రైళ్లను తిరిగి పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు.
తెల్లాపూర్-ఈదుల నాగులపల్లి, తెల్లాపూర్-ఇక్రిసాట్ మార్గాల్లో ఎంఎంటిఎస్ విస్తరణతో పాటు రైళ్ల సంఖ్య పెంచాలని కోరారు. ఈదుల నాగులపల్లిలో రైల్వే టెర్మినల్ ఏర్పాటు చేస్తే ప్రాంతీయ అభివృద్ధికి దోహదం అవుతుందని పేర్కొన్నారు.
తెల్లాపూర్ ఎంఐజి ప్రాంతంలో ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి డీపీఆర్ త్వరగా సిద్ధం చేయాలని సూచించారు.
మెదక్ అసెంబ్లీ పరిధిలోని అక్కన్నపేట స్టేషన్‌లో అజంతా ఎక్స్‌ప్రెస్, రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు నిలుపుదల కల్పించాలని కోరారు.
సిద్దిపేట జిల్లాలో చిన్నకోడూరు రైల్వే స్టేషన్ పనులను త్వరగా ప్రారంభించాలని, పూర్తయిన కొమురవెల్లి రైల్వే స్టేషన్‌ను త్వరితగతిన ప్రారంభించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.

## తండ్రి మందలించాడని..

**మేడిపల్లి, మార్చి 03 (ఉదయం ప్రతినిధి)**



తండ్రి మందలించాడని కుమారుడు అదృష్టమైన సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు వివరాలు ప్రకారం సత్యనారాయణపురం కాలనీలో నివసించే రామ్ శెట్టి శ్రీను (45) స్థానికంగా వాటర్ ప్లాంట్ బిజినెస్ నిర్వహిస్తున్నాడు. అతనికుమారుడు రామ్ శెట్టి మహేష్ (23) చెడు వ్యసనాలకు అలవాటు పడుతున్నాడని మందలించడంతో గత నెల 27న రాత్రి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. వెతికిన ఆచూకీ లభించలేదు. తండ్రి శ్రీను మంగళవారం మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జిల్లా కలెక్టర్లు బాధ్యతాయుతంగా పని చేయండి

**వరంగల్, మార్చి 03 (ఉదయం ప్రతినిధి) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వ ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా కలెక్టర్లు పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజలకు ప్రయోజనం చేకూరేలా మానవీయ కోణంలో నిర్ణయాలు ఉండాలన్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్లుగా బాధ్యతలు చేపట్టిన జోగులాంబ గద్వాల, కరీంనగర్, రాజన్నసిరిసిల్ల, వికారాబాద్, మెదక్, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ తదితర జిల్లా కలెక్టర్లు మంగళవారం నాడు సచివాలయంలో రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి



శ్రీనివాస్ రెడ్డి గారితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ గడిచిన రెండు సంవత్సరాలలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని, ఈ సంక్షేమ పథకాలను ప్రతి పేదవాడికి చేర్చవలసిన బాధ్యత కలెక్టర్లదేనని అన్నారు. సంక్షేమం, అభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తూ ముందుకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ల పై ఎంతో ఉందన్నారు.
ప్రభుత్వ ప్రాధాన్యతలతో పాటు ప్రజల అవసరాలను అర్థం చేసుకొని పని చేయాలని కలెక్టర్లకు దిశ నిర్దేశం చేశారు. ఐఏఎస్ అధికారుల కెరీర్లో జిల్లా కలెక్టర్లుగా పని చేయటమే అత్యంత కీలకమైన అవకాశమని అన్నారు. ప్రజలతో మమేకం కావాలని, ప్రజలకు ప్రయోజనం చేకూరేలా మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలుండే బాధ్యతలతో పాటు క్షేత్ర స్థాయిలో అన్ని అంశాలపై అవగాహన వస్తుందని, జిల్లాల్లో పని చేసిన అనుభవమే భవిష్యత్తులో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజాపాలనలో ప్రజాకేంద్రంగా పాలన సాగాలని , ప్రజలకు మేలు చేసే పనులనే జిల్లా పాలకులుగా చేపట్టాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం రూపొందించిన పథకాలను అమలుచేసి అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించవలసిన బృహత్తర బాధ్యత కలెక్టర్లదేనని ఒక టీమ్ లాగా అధికార యంత్రాంగం పని చేయాలన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే




**అమీన్ పూర్, మార్చి 3 (ఉదయం):** ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు.
మంగళవారం సాయంత్రం బీరంగూడ డివిజన్ పరిధిలోని ఇసుక బావి కాలనీలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యునూస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.
పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, సంక్షేమ పథకాల అమలులో ఎటువంటి వివక్ష ఉండదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, నగేష్ యాదవ్, మాజీ ప్రజా ప్రతినిధులు, మైనారిటీ మత పెద్దలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాంబు బెదిరింపు ఉత్తదే




**హైదరాబాద్, మార్చి 3 (ఉదయం ప్రతినిధి)** రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టులో బాంబు బెదిరింపు మెయిల్ కలకలం రేపింది. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి హైకోర్టును పేల్చివేస్తామంటూ మంగళవారం బాంబు బెదిరింపులు రావడంతో అంతా ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు బాంబు డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో హుటాహుటిన హైకోర్టుకు చేరుకున్నారు. కోర్టు ప్రాంగణంలో అనుమానం వచ్చిన ప్రతి వస్తువును క్షుణ్ణంగా తనిఖీ చేశారు. చివరకు ఆ బెదిరింపు ఉత్తదేనని తేల్చారు. ముందు జాగ్రత్త చర్యగా కోర్టు సిబ్బందిని, న్యాయవాదులను భద్రతా సిబ్బంది అప్రమత్తం చేశారు. న్యాయమూర్తుల ఛాంబర్లు, కోర్టు హాళ్లు, రిజిస్ట్రీ కార్యాలయంతో పాటు పార్కింగ్ ఏరియాల్లో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. తనిఖీలు పూర్తయ్యే వరకు ఎవరూ లోపలికి రావొద్దని అధికారులు సూచించారు. అవాంఛనీయ ఘటనలు, చోటచేసుకోకుండా హైకోర్టు పరిసర ప్రాంతాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

## రాష్ట్ర ఆర్థిక స్థితిపై శ్వేతపత్రం విడుదల చేయండి

### సీఎం రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ

**హైదరాబాద్, మార్చి 3 (ఉదయం ప్రతినిధి) :** రాష్ట్ర ఆర్థిక స్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. ఈ మేరకు కిషన్ రెడ్డి మంగళవారం సీఎంకు బహిరంగ లేఖ రాశారు. అందులో కీలక అంశాలు ప్రస్తావించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తన మ్యానిఫెస్టో ద్వారా ప్రజలకు ఆరు గ్యారెంటీలతో పాటు 420 హామీలను ఇచ్చిందన్నారు. ఈ హామీలను నమ్మిన ప్రజలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టారన్నారు. తీరా అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ఖజానాలో లంకెబిందెలకు బదులు ఖాళీ మట్టి కుండలు ఉన్నాయంటూ వ్యంగ్యంగా మాట్లాడుతూ మీరిచ్చిన హామీల అమలు నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారని విమర్శించారు. రాష్ట్ర ఖజానా గురించి ఇలా మాట్లాడిన మీరే ఇటీవల ఓ సభలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ కుటుంబానికి, కాంగ్రెస్ పార్టీకి



అవసరమైతే రూ. వెయ్యి కోట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పడం ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. మీరు మాట్లాడిన తీరు చూస్తుంటే రాష్ట్ర ఖజానా నిల్.. కాంగ్రెస్ నేతల జేబులు ఫుల్ అనేలా పరిస్థితి తయారైందని ఎద్దేవా చేశారు. అందుకే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రజలకు వాస్తవాలు తెలియాల్సి ఉందని లేఖలో పేర్కొన్నారు. కేంద్రం ఇప్పటి వరకు రూ. 12 లక్షలకోట్ల నిధులు ఇచ్చిందన్న కిషన్ రెడ్డి.... బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అప్పులపాలైందని దుయ్యబట్టారు.

## ఇద్దరు వ్యక్తుల పై కేసు

**మేడిపల్లి ఉదయం ప్రతినిధి మార్చి 03.** ప్రభుత్వ ఉత్తర్వులకు విరుద్ధంగా డ్రై డే నాడు వివిధ ప్రాంతాలలో మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులపై మంగళవారం మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయింది, మేడిపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో సురేందర్ నగర్ కాలనీ నారపల్లి కి చెందిన విశ్వనాథ్ అనే వ్యక్తి హోలీ పండుగ రోజు మద్యం అమ్ముతున్నాడనే సమాచారం తో పోలీసులు దాడులు నిర్వహించడంతో సదరు వ్యక్తి మద్యం అమ్ముతూ పట్టుబడడంతో అతనిపై కేసు నమోదు చేయడం జరిగినది . అదే విధంగా కాచివాని సింగారం కి చెందిన రమేష్ అనే వ్యక్తి కూడా మద్యం విక్రయిస్తున్నాడని పక్క సమాచారంతో అతని వద్ద కూడా మేడిపల్లి పోలీసులు మద్యం పట్టుకున్నారు. పోలీసులు వీరిరువురుపై కేసు నమోదు చేసి, వీరి వద్ద నుండి సుమారు ఐదు లీటర్ల మద్యాన్ని సీజ్ చేశారు.


IN THE COURT OF THE HON BLE VIII JR.CIVIL JUGE
CITY CIVIL CCURT AT : HYDERABAD.
I.A.NO. 1430 of 2024
in
O.S. No. 5380 OF 2023

Between:
Ashraf Begum and another.
petitioners/defendant no.2 and 3.
AND
Mohd.Munawar and another.
Respondents/plaintiff/ defdtno.1.
To
1. Mohd.Munawar s/o late Mohd.Khaja aged about 56 yrs. occ; driver R/o H.NO. 23-6-242/3, Hari bowli, Shah Alibanda, Charminar, Hyderabad.
Respondents/plaintiff/
2. Mohd. Quadeer s/o late Mohd.Khaja aged 65 yrs. occ; business 1/0 H.NO. 23-6-242/3, inside gowlipura, Hyderabad.
Respondent/defendant

Sir,
PLEASE TAKE NOTICE that, the above said petitioners filed I.A.NO.1430 of 2024 in 0.S.No.5380 of 2023 before the above mentioned court under sec.5 of Limitation of Act. to condone the delay of (105) days in filing the petition to set aside the exparte decree passed in the above suit dated; 14-8-2024, and the same is posted to 17-3-2026 for your appearance, as such be present on 17-3-2026 before the above aentioned court at 10. 20 a.M .failing which the matter will be decided in yor absen ce as per law.

(By Order of Hon'ble Court)

Sd/-
M. VEERESHAM
Advocate
Office at 19-1-658,
Doodh Bowli, Hyderabad
A.P.- 64, T.S.



◆ **ఎఫ్ఆర్ఓ లక్ష్మీనారాయణ**

**జన్నారం, మార్చ్ 3(వుదయం విలేఖరి) :**

వన్యప్రాణులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జన్నారం అటవీ రేంజ్ అధికారి కే.లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం రోజున ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం పురస్కరించుకొని జన్నారం పట్టణంలో అటవీ అధికారులు వన్యప్రాణులను కాపాడడం ద్వారా పర్యావరణ వ్యవస్థను మెరుగుపరుచుకోవచ్చంటూ నినాదాలు చేస్తూ ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ మాట్లాడుతూ ... వన్య ప్రాణులను రక్షించడం ద్వారా పర్యావరణ సమతుల్యత పెరుగుతుందని అడవులలో ఔషధ మొక్కలు, సుగంధ మొక్కలు, వారసత్వం, జీవనోపాధి, కూడా ఒక లక్ష్యమని అన్నారు. అడవులను నరికి వేసిన వన్యప్రాణులను అక్రమ రవాణా చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అటవీ సిబ్బంది ఉన్నారు.




## చైర్మన్ దంపతులకు బొడ్రాయి ఉత్సవ ఆహ్వానం

**కోదాడ: మార్చి 3(వుదయం):**

పట్టణంలోని నాభి శిల బొడ్రాయి 8వ వార్షికోత్సవ వేడుకలకు హాజరుకావాలని మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు దంపతులను పునఃప్రతిష్ట కమిటీ సభ్యులు సోమవారం వారి నివాసంలో ఆహ్వానించారు. ఈ నెల 10న మంగళవారం తెల్లవారుజామున జరిగే జలాభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందజేశారు.పునఃప్రతిష్ట కమిటీ అధ్యక్షులు నాగుబండి లక్ష్మయ్య, సభ్యులు పైడిమర్రి వెంకటనారాయణ, ఆవుల రామారావు, పాశం శ్రీను, కోట వెంకటేశ్వరరావు, పందిరి సత్యనారాయణ, వట్టివేళ్ల రవీందర్ రెడ్డి, వేముల రాముడు, సుంకరి నాగయ్య, పెద్ద కోట వెంకటేశ్వరరావు, పారా వెంకటేశ్వర్లు, శేషు, ప్రసాద్, ధనమూర్తి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా యోగా లక్ష్మీనృసింహుడి డోలోత్సవం

**కోనేటిలో హంస వాహనంపై తెప్పోత్సవం**
**బ్రహ్మపుష్కరినిలో పోటెత్తిన భక్తజనం**
**లక్ష్మీ నరసింహ స్వామి గోవిందా గోవిందా**
**అంటూ మార్మోగిన బ్రహ్మ పుష్కరిణీ**





**ధర్మపురి మార్చి 03 (వుదయం ప్రతినిధి) :**

ధర్మపురి లక్ష్మీనరసింహుని బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వ హిస్తున్నారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులు ప్రాతః కాలం నుండే గోదావరి లో స్నానమా చరించి లక్ష్మీనృసింహుని దర్శించుకుని మొక్కులు చెల్లిం చుకున్నారు.ఈ సందర్భంగా యోగా లక్ష్మీనార సింహ స్వామివారిని యజ్ఞచార్యులు పురుషోతమా చార్యులు నేతృత్వంలో ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసచార్యులు ఉపప్రధాన అర్చకులు నెరేళ్ల శ్రీనివాసచార్యులు, వేద పండితులు బొజ్జా రమేష్ శర్మ, పాలేపు ప్రవీణ్ కుమార్ శర్మ అర్చకుల ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉదయం 6 గం.లకు సర్వాంగ సుందరుడై ఆలయం నుండి స్వామివారు పల్లకీ సేవలో మంగళ వాయిద్యాల ఊరేగింపుగా రాగా భక్తుల జయజయ ద్వానాల మధ్య తీసుకుని వచ్చి హంస వాహనంపై ఆశీనులను చేసి తెప్పోత్సవం నిర్వహించారు. అనంతరం హంస వాహనంపై బ్రహ్మ పుష్కరిణి లో ఐదు మార్లు విహారం చేస్తూ భక్తులకు దర్శన మిచ్చారు. అనంతరం స్వామివారిని భోగ మంటపంలోని ఊయలలో ఆశీనులను చేయగా అర్చకులు స్వామివారి డోలోత్సవం నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం 9 గం.లకు ఆలయం మూసివేశారు. ఈఓ సంకటల శ్రీనివాస్ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లను చేశారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్పీ అశోక్ కుమార్ నేతృత్వంలో డిఎస్పి రఘుచందర్ ఆధ్వర్యంలో సిఐ రాం నరసింహారెడ్డి, ఎస్ఐ లు మహేష్‌లు బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వేముల.నాగలక్ష్మి రాజేష్, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, తహశీల్దార్ శ్రీనివాస్ దేవస్థానం సూపరిండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అల్వాల్ శ్రీనివాస్, వేద పండితులు, అర్చకులు,సిబ్బంది, ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## సిఎం సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్లు



**హనుమకొండ, మార్చి 03 (వుదయం ప్రతినిధి) :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుపై హైదరాబాద్ లోని సచివాలయంలో మంగళవారం రోజున ఉన్నతాధికారులు, జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి తదితర జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.



## పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమెల్యే

**మార్చి 3 (వుదయం ప్రతినిధి ):**

దమ్మపేటమండలం తాటిసుబ్బన్న గూడెం గ్రామంలో తాటి శ్రీకాంత్, దుర్గాదేవి దంపతుల కుమార్తెలు యోగమృత, సాయి దేవన్సీ పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందజేసిన బూర్గంపహాడ్,అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ తౌలి ట్రైకార్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో సోయం వీరభద్రం , మాజీ సర్పంచ్ చేపా రాఘవయ్య ,ఊకె బుల్లిబాబు ,పాయం సూర్యం ,మాడి ముత్యాలరావు ,ప్రభాకర్ ,కీసరి మల్లికార్జునరావు ,సోయం సత్యానారాయణ ,సున్నం శ్రీను , తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా హోలీ వేడుకలు



◆ **జిల్లా ఎస్పీ . శబరీష్,**

**మహబూబాబాద్, మార్చి 3 (వు దయం జిల్లా ప్రతినిధి):**



హోలీ పండుగను ఆనందోత్సాహాలతో పాటు బాధ్యతతో, పరస్పర గౌరవంతో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు.పండుగ వేళ సహజసిద్ధమైన, పర్యావరణ హిత రంగులను మాత్రమే వినియోగించాలని, రసాయనాలతో కూడిన హానికర రంగులను పూర్తిగా నివారించాలని సూచించారు. ఇతరుల అభిమతానికి విరుద్ధంగా బలవంతంగా రంగులు చల్లడం, నీటి బెలూన్లు విసరడం వంటి చర్యలు చేయరాదని స్పష్టం చేశారు. ప్రార్థనా స్థలాలు, ఆసుపత్రులు, ప్రధాన రహదారులు మరియు ప్రజా ప్రదేశాలలో ఎటువంటి అసౌకర్యం కలిగించకూడదని తెలిపారు.హోలీ పండుగ చందా పేరుతో రహదారులపై బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠినచర్యలు తీసుకోబడతాయని తెలిపారు డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలుపండుగ రోజు మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచిస్తూ, జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. యువత అతివేగంగా వాహనాలు నడపకుండా జాగ్రత్తగా ఉండాలని, రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.నీటి ప్రాంతాల వద్ద జాగ్రత్తలుఈత రాని వారు చెరువులు, కుంటలు, కాలువల వద్దకు వెళ్లరాదని, తల్లిదండ్రులు చిన్నపిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని విజ్ఞప్తి చేశారు. లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాలకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.మహబూబాబాద్ జిల్లా ప్రజలందరూ శాంతి, సౌహార్ద్ర వాతావరణంలో, పరస్పర గౌరవంతో హోలీ పండుగను సురక్షితంగా జరుపుకొని పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ కోరారు.

## బాలికపై అత్యాచారం

**నిందితుడికి 20 ఏండ్ల కఠిన కారాగార శిక్ష**
**రూ.15000 వేల జరిమాన**
**బాధిత మైనర్ బాలికకు రూ.3 లక్షల పరిహారం**
**కీలక తీర్పును వెలువరించిన స్పెషల్ జిల్లా సెషన్ జడ్జి**

**జగిత్యాల, మార్చి 03 (వుదయం ప్రతినిధి) :**

ఓ మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన ఓ వ్యక్తికి కోర్టు కఠిన కారాగార శిక్ష విధించింది. మల్యాల పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన మైనర్ బాలికపై నిందితుడు మహమ్మద్ రజాక్ (50) అత్యాచారం జరగ్గా, ఈ మేరకు నిందితుడిపై పోక్సో చట్టం కింద 2022 సంవత్సరంలో మల్యాల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణ అనంతరం అప్పటి ఇన్‌స్పెక్టర్ రమణమూర్తి దర్యాప్తు చేసి ఫాస్ట్ స్పెషల్ కోర్టుకి ఆధారాలు సమర్పించారు. పిపి కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షులను ప్రవేశపెట్టారు. సాక్షులను విచారించిన న్యాయమూర్తి రత్న పద్మావతి మంగళవారం నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారగార శిక్షతో పాటు రూ.15000 వేల జరిమాన, బాధిత బాలికలకు రూ.3 లక్షల పరిహారం చెల్లించాలని తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుంచి తప్పించుకొలేరని పోలిసులు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ న్యాయ నిరూపణ వేగవంతగా జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పోక్సో కేసులో నిందితుడికి శిక్ష పడడంలో కృషి చేసిన పిపి సిహెచ్ రామకృష్ణ రావు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఇన్‌స్పెక్టర్ రమణమూర్తి, సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ కేవి సాగర్, సిఎంఎస్ కానిస్టేబుల్స్ శ్రీధర్, కిరణ్ కుమార్‌లను జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## మల్దకల్ మండలం ప్రజలకు హోలీ శుభాకాంక్షలు

**గద్వాల మార్చి 03 (వుదయం ప్రతినిధి)**



జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గంలో మల్లకల్ మండల కేంద్రంలో హోలీ పండుగ సందర్భంగా మల్దకల్ మండలం మాజీ ఎంపీపీ వై రాజారెడ్డి మల్దకల్ మండలం ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు మాజీ ఎంపీపీ వై రాజారెడ్డి మాట్లాడుతూ ఈ పండుగ మనందరి జీవితాల్లో ఆనందం, ఐక్యత స్నేహ భావం నింపాలని అన్నారు. ఈ పవిత్రమైన పర్వదినం అందరిలో ప్రేమ శాంతి పరస్పర గౌరవాన్ని మరింత పెంపొందించాలని ప్రతి ఇంటిలో సంతోషం ఆరోగ్యం ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు సురక్షితంగా పర్యావరణ హితంగా సహజసిద్ధమైన రంగులు సాంప్రదాయ పద్ధతులతో హోలీ వేడుకలను జరుపుకోవాలని మల్దకల్ మండలం ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## కమిషనరేట్‌లో ఘనంగా హోలీ సంబురాలు





**వరంగల్ క్రైం, మార్చి 03 (వుదయం ప్రతినిధి) :**

హోలీ పండుగను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం ఉదయం హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. బ్యాండ్ వాయిద్యాల మధ్య పోలీస్ అధికారులు, సిబ్బంది కమిషనర్ క్యాంపు కార్యాలయానికి చేరుకుని ఉత్సాహభరిత వాతావరణంలో వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్‌ను అధికారులు, సిబ్బంది, మహిళలు, చిన్నారులు, రంగులతో ముంచెత్తారు. అనంతరం పోలీస్ కమిషనర్‌తో పాటు అధికారులు, సిబ్బంది పరస్పరం ఒకరికి ఒకరు రంగులు జల్లుకుంటూ పోలీస్ కమిషనర్ దంపతులతో పాటు అధికారులు, సిబ్బంది తీన్మార్, నాగిన్ డాన్స్ స్టెప్పులతో నృత్యాలు చేస్తూ సాంప్రదాయ పద్ధతిలో ఆనందోత్సాహాల నడుమ హోలీ జరుపుకుంటూ అధికారులు, సిబ్బందికి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, హోలీ పండుగ సౌహార్ధం, సోదరభావం మరియు ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ శాంతి, సంతోషాలతో పండుగను జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిసిపి అంకిత్ కుమార్, ఎఎస్పి శుభం, ట్రైనీ ఐపిఎస్ మనీషా నెహ్రా, అదనపు డిసిపి సురేష్ కుమార్, శ్రీనివాస్‌తో పాటు ఎసిపిలు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాతృమూర్తికి ఘన నివాళులు

**కల్వకుర్తి మార్చి 3 (వు దయం ప్రతినిధి)**



మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాతృమూర్తి మంగమ్మ కన్నుమూశారు సమాచారం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ కమిటీ మెంబర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, ఆనంద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మాజీ జెడ్పిటిసిలు ఉప్పల వెంకటేష్, విజిత రెడ్డి, తోపాటు నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మంగమ్మ పార్థివ దేహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి జైపాల్ యాదవ్‌ను పరామర్శించారు

## ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రిని కలిసిన జిల్లా కలెక్టర్

**హనుమకొండ, మార్చి 03 (వుదయం ప్రతినిధి) :**



ఇటీవల హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన చాహత్ బాజ్ పాయ్ మంగళవారం హైదరాబాద్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార & పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భం గా మంత్రి కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలియజేసి, జిల్లాలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆకాంక్షించారు.



## రామంతపూర్‌లో హోలీ రంగుల సంబరం

◆ **యువతతో కలిసి కౌన్సిలర్ ప్రశాంత్ జోష్**

**చేవెళ్ల మార్చ్ 3 (వుదయం):**

రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు రామంతపూర్ రంగుల హోలీ సంబరాలతో కళకళలాడింది.మంగళవారం నిర్వహించిన హోలీ పండుగ ఉత్సాహభరితంగా సాగాయి. ఈ సందర్భంగా కౌన్సిలర్ బండ్ల గూడెం ప్రశాంత్, యువతతో కలిసి రంగుల్లో తేలియాడుతూ... సందడి చేశారు. యువతతో భుజం భుజం కలిపి పాల్గొన్న ఆయన ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.రంగుల హోరు, హర్షధ్వానాలు, డీజే సౌండ్స్ మధ్య గ్రామం మార్మోగింది. యువత ఉత్సాహానికి కౌన్సిలర్ ప్రశాంత్ తోడై, హోలీ పండుగను మరింత జోష్‌తో జరిపించారు.ఈ సందర్భంగా ఆయన ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలుపుతూ, గ్రామంలో ఐక్యత, సఖ్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు.

## ఇద్దరు పిల్లల్ని చంపి తల్లి ఆత్మహత్య

**యాదాద్రి, మార్చ్ 3 (వుదయం):**

కుటుంబ కలహాలు ఓ కుటుంబాన్ని బలితీసుకున్నాయి. భర్తతో ఉన్న విభేదాల కారణంగా ఓ తల్లి తన ఇద్దరు బిడ్డలను చంపి, ఆపై తానూ ఆత్మహత్య చేసుకుంది. ఈ హృదయ విదారక ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం గొల్లగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గొల్లగూడెం గ్రామానికి చెందిన మేకల మహేశ్ యాదవ్, ఐశ్వర్య దంపతులు. దీంతో విసిగిపోయిన ఐశ్వర్య తన ఇద్దరు పిల్లలతో కలిసి పుట్టింటికి వెళ్లిపోయింది. సోమవారం రోజే ఆమె కుటుంబసభ్యులు నచ్చజెప్పి తిరిగి అత్తగారి ఇంట్లో వదిలివెళ్లారు.అయితే, పుట్టింటి నుంచి వచ్చిన కొన్ని గంటల్లోనే ఈ దారుణం జరిగింది. సోమవారం రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న ఇద్దరు చిన్నారులను దిండుతో ఊపిరాడకుండా చేసి ఐశ్వర్య చంపేసింది. అనంతరం ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరేసుకుని ప్రాణాలు విడిచింది.స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. భార్యాభర్తల మధ్య గొడవలే ఈ దారుణానికి కారణమని కావొచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘోరంతో గొల్లగూడెం గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.






# సాయి గిరిధర్‌కు ఘన సన్మానం

**జయశంకర్ భూపాలపల్లి మార్చి 03(వుదయం జిల్లా ప్రతినిధి):**

మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయతి సిబ్బంది కేసర్ సింగ్ కుమారుడు సాయి గిరిధర్ చార్టర్డ్ అకౌంటెంట్ (సి ఎ) పూర్తి చేసిన సందర్భంగా మంగళవారం గ్రామ పంచాయతీ అవారణలో సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్, ఉపసర్పంచ్ శ్రీజ సంతోష్ గ్రామపంచాయతి సిబ్బంది ఆధ్వర్యంలో సాయి గిరిధర్‌ను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్ మాట్లాడుతూ చార్టర్డ్ అకౌంటెంట్ (సి ఎ) పూర్తి చేయడం చాలా కష్టం, కఠినమైన ప్రయాణం సాయి గిరిధర్ పట్టుదల, కృషి, నిబద్ధతతో ఈ విజయాన్ని సాధించడం మన గ్రామానికి గర్వకారణం ఆయన తల్లిదండ్రులు కేసర్ సింగ్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు మన గ్రామ యువత కూడా సాయి గిరిధర్‌ను ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థానాలకు చేరుకుని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆశిస్తున్నాను అని అభినందించారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి,కల్పన, వార్డు సభ్యులు అస్రార్ ఖరేషి,మొహమ్మద్ బిన్ అలీ,నయీం ఉద్దీన్, పడాల రాజామొగిలి, గడ్డం స్వామి, చంద్రశేఖర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అంకిత భావంతో పని చేస్తే గుర్తింపు

- **మధిర ఎంఈఓ ప్రభాకర్ సన్మాన సభలో మధిర ప్రధాన ప్రెస్ క్లబ్.**

**మధిర,మార్చి 3 వుదయం ప్రతినిధి:**

విధి నిర్వహణలో అంకితభావంతో పని చేస్తే తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుందని మధిర ప్రధాన గౌరవ సలహాదారులు అట్లూరి సాంబి రెడ్డి,కొంగర మురళి,మిరియాల శ్రీనివాసరావు,రావిరాల శశి కుమార్ మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు మక్కెన నాగేశ్వరరావు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాగి బాలస్వామి చేకూరి వినోద్ అన్నారు.మధిర మండల విద్యాశాఖ అధికారిగా పనిచేసి పదవీ విరమణ పొందిన వై ప్రభాకర్ సన్మాన సభ మంగళవారం దెందుకూరు శ్రీరస్తు కళ్యాణ మండపంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 13 సంవత్సరాలుగా మండల విద్యాశాఖ అధికారిగా వై ప్రభాకర్ పనిచేసి విద్యా రంగానికి ఎనలేని సేవలు అందించాలని వారు కొనియాడారు.రాజకీయ చైతన్యం, ప్రశ్నించే తత్వం కలిగిన, ఉద్యమాల పోరుగడ్డ అయిన మధిరలో అనేక సంవత్సరాలు ఎంఈఓ గా పని చేయటం ప్రభాకర్ సమయస్ఫూర్తిని వాళ్లు అభినందించారు. అనంతరం ఎంఈఓ ప్రభాకర్ కౌన్సిలర్ చారులత దంపతులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ప్రెస్ క్లబ్ కోశాధికారి పల్లపోతు ప్రసాదరావు ఉపాధ్యక్షులు సుంకర సీతారాం, తాళ్లూరి అప్పారావు,ఏబీఎన్ గణేష్,నవీన్,శ్యామ్,రమేష్, రామారావు ,తదితరులు పాల్గొన్నారు.



# "కట్ట వెంకట్ రెడ్డి" జన్మదిన వేడుకలు

**తుంగతుర్తి నియోజకవర్గం, వుదయం ప్రతినిధి, మార్చి 3:**

తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని శాలిగౌరారం మండల బిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కట్ట వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలను వారి స్వగ్రామమైన అడ్లూరు గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ అంజయ్య, మాజీ సర్పంచ్లు కడమంచి వెంకటయ్య, బోడ నర్సయ్య,ప్రస్తుత వార్డు సభ్యులు నిమ్మనగోటి మత్స్యగిరి, దొనకొండ వెంకన్న, బిఆర్ఎస్ మండల నాయకుడు బిల్లకంటి శ్రీనుతో పాటు తొనుపునూరి సంతోష్,భూపతి శ్రీను,కొప్పు యల్లయ్య, యంగలి హుస్సేన్, నిమ్మనగోటి నరేష్, దొనకొండ నాగరాజు, వరికుప్పల నగేష్ ,జేరిపోతుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ ఉపాధి హామీ పనులను ప్రారంభించిన సర్పంచ్ రాజు

**ఖానాపురం, మార్చి 3 (వుదయం ప్రతినిధి):**

మండలంలోని రాగంపేట గ్రామంలో కోరెందుల కుంటలోని జాతీయ ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ ఎలగందుల రాజు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. అనంతరం కూలీలతో కలిసి సర్పంచ్ వార్డు సభ్యులు నాయకులు హోలీ రంగులు పూసుకొని హోలీ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మీసం రాణిరవీందర్, వార్డు సభ్యులు కుందనపల్లి జానయ్య, వాంకుడోత్ వెంకటేష్, నాయకులు దుగ్యాల రాజేశ్వర్ రావు, దేవేందర్, మహేష్, ప్రవీణ్, వినోద్, రవి, ఉపాధి కూలీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హోలీ సంబరాల్లో పిల్లలు,పెద్దలు

**తుంగతుర్తి నియోజకవర్గం, వుదయం ప్రతినిధి, మార్చి 3:**

హోలీ అనేది రంగుల పండుగ.ప్రతి సంవత్సరం హోలీని ప్రజలు ఎంతో ఉల్లాసంగా జరుపుకుంటారు.ఈ పండుగను స్నేహితులు,కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకుంటారు. హోలీ రంగుల పండుగ సంబరాలను తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రజా ప్రతినిధులతో పాటు పిల్లలు ,పెద్దలు ఘనంగా నిర్వహించుకున్నారు.ముఖ్యంగా పిల్లలు బాటిళ్లలో వివిధ రకాల కలర్లు కలుపుకొని ఒకరిపై ఒకరు రంగులను చల్లుకొని హోలీ శుభాకాంక్షలు తెలుపుకోవడం జరిగింది. పెద్దలు సైతం హోలీ సందర్భంగా రంగులను పూసుకొని హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ధర్మపురిలో రంగుల కేళి హోలీ సంబరాలు



**సంస్కృతికి చిహ్నం రంగుల హరివిల్లు**
**మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి**

**ధర్మపురి,మార్చి 03 (వుదయం ప్రతినిధి):**

ధర్మపురి పట్టణంలో హోలీ పండుగ వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి.కులమతాలకు అతీతంగా, చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రజలందరూ రంగుల పండుగను ఘనంగా జరుపుకున్నారు.మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన హోలీ వేడుకల్లో పలువురు నాయకులు, స్థానికులు పాల్గొని ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ శుభాకాం క్షలు తెలుపుకున్నారు. ఈ సంద ర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ హయాంలో పండుగలకు అత్యం త ప్రాధాన్యత లభిస్తోందని పేర్కొన్నారు.భారతీయ సంస్కృతికి చిహ్నం ఈ రంగుల హరివిల్లు హోలీ అని ఆమె కొనియాడారు. రంగుల కేళిలో మునిగితేలడం వల్ల మనసులోని భేదభావాలు తొలగిపో తాయని ఆమె అభిప్రాయపడ్డారు. ఉదయం నుంచే ధర్మపురి పట్టణం రంగులమ యంగా మారింది.యువత , పిల్లలు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి రంగు నీళ్లు చిలకరించుకుంటూ కేరింతలు కొట్టారు.ఈ వేడుకల్లో నాయకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.





# స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు

**మధిర మార్చి 3 వుదయం ప్రతినిధి.**

మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సభ్యులు పరస్పరం రంగులు చల్లి ఆనందంగా హోలీ శుభాకాంక్షలుతెలియజేసుకున్నారు.కార్యక్రమంలో పాల్గొన్న వారంతా ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ హోలీ పండుగ సోదరభావం,ఐక్యతకు ప్రతీక అని తెలిపారు.సమాజంలో అందరూ ఆనందంగా,ఐక్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు,యువకులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొని వేడుకలను మరింత ఉత్సాహంగా జరిపారు.ఈ కార్యక్రమంలో పల్లపోతుల ప్రసాదరావు,చుక్కా రాంబాబు,చల్ల సత్యనారాయణ, గండూర్ రాంబాబు,ఊట్కూరు భాస్కరరావు,జింకల కోటేశ్వరరావు,లింగంపల్లి అప్పారావు,ఆవుల సంతోష్, ఆదూరి అబ్రహం,కొలగాని ప్రసాద్, శీలం శ్రీనివాసరెడ్డి (ఎన్ ఎస్ ఆర్ )వనమా కిరణ్,గొల్లపల్లి శ్రీనివాస చారి,మిడ్ స్ట్రీట్ ఆనిఫ్, వంగవీటి రాజశేఖర్,వట్టే సైదులు, వందనపు శ్రీనివాసరావు,మేకల ఉపేంద్ర, సముద్రాలు ఉపేంద్ర, చిట్టాల శేషు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే జైలు తప్పదు

**కోదాడ: మార్చి 3(వుదయం):**

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ ఎస్ఐ బైరెడ్డి అంజిరెడ్డి హెచ్చరించారు. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు సోమవారం రాత్రి రంగా థియేటర్ చౌరస్తా వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడిపిన ముగ్గురు పట్టుబడ్డారు. వారిని మంగళవారం కోర్టులో హాజరుపరచగా సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ సత్యనారాయణ ఒకరికి ఒక్క రోజు జైలు శిక్షతో పాటు రూ.2,000 జరిమానా విధించగా, మరో ఇద్దరికి తలా రూ.4,000 చొప్పున జరిమానా విధించారు.మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే చలానాలతో పాటు కోర్టు శిక్షలు తప్పవని ఎస్ఐ స్పష్టం చేశారు.



# కోర్టు చుట్టు తిరుగుతున్న ఉద్యమ నాయకులు

- **ఉద్యమ నాయకులని గుర్తించని ప్రభుత్వాలు.**

**నెక్కొండ మార్చి 3 వుదయం ప్రతినిధి.**

నెక్కోండ మండలం అలంకాని పేట 2011 తెలంగాణ ఉద్యమం సమయంలో నాటి నాటి తెలంగాణ ఉద్యమ సమయంలో చేసిన రైల్ రోకో బంద్ మహా దర్నా నాటి రైల్వేకేసు పిసీ నెంబర్ 437/22 /2011 కేసు వరంగల్ జిల్లా కోర్టులో ట్రాయల్ నడుస్తున్న సందర్భంగా హాజరైన ఉద్యమ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో కష్టనష్టాలకు ఓర్చుకొని తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ఉద్యమ సాధన కోసమై పోరాడిన మాకు కేసులు తప్ప ఏమి మిగిలాయన్నారు. నాటి ప్రభుత్వం నేటి ప్రభుత్వం ఉద్యమకారులను అణిచివేస్తున్నారు తప్ప కనీసం కూడుగూడు సౌకర్యాలు కూడా కల్పించలేకపోతున్నారన్నారు. కేసులతో ఆర్థికంగా చితికిపోతున్నామని తెలంగాణ ఉద్యమ కోసం పోరాడిన మాకు ప్రభుత్వం ఆదుకొని కేసుల నుండి వెసులుబాటు కల్పించాలన్నారు. ఉద్యమా నాయకులందరికీ ప్రభుత్వం పెన్షన్ సౌకర్యాన్ని కూడా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం కోర్టు ఆవరణలోనే హోలీ వేడుకను గుర్తు చేసుకుని సాధారణంగా హోలీ శుభాకాంక్షలు తెలియజేసు కోవడం జరిగినది.



# ఉప్పరపల్లి సాయిరాం రైస్ మిల్లులో ధాన్యం అక్రమాలు

**చెన్నారావుపేట మార్చి 3 (వుదయం న్యూస్ ప్రతినిధి ):**

చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలోని సాయిరాం బిన్నీ రైస్ మిల్లు లో కొత్తపెల్లి కర్ణాకర్ తండ్రి నరసయ్య అనే రైతు కు రెండు ఎకరాల 10 గుంటల పొలంలో 1420 కిలోలు 30 12 2005 కొనుగోలు కేంద్రం వద్ద విక్రయించడం జరిగింది.30 12 2025 రోజున వ్యవసాయ అధికారి ఏఈఓ టోకెన్ ఇవ్వడంతో 5 1 2020 రోజున సాయిరాం బిన్నీరైస్ మిల్ గ్రామం ఉప్పరపల్లిలో టీఎస్ 23 టి1117 లారీలో 155కింటల్లా 80కిలోలు 397 ధాన్యం బస్తాలు దిగుమతి చేసుకొని మిల్లు యొక్క స్టాంపు సంతకం చేసినారు. నాకు రావాల్సిన 5280 కిలోల సంబంధించిన ఓటీపీలు 17 1 2020 రోజున ఉప్పరపల్లి కొనుగోలు కేంద్రం పి పి సి సెంటర్ ఇన్చార్జ్ రమేష్ చెప్పడం జరిగింది. అకౌంట్లో జామ కాకపోయేసరికి చెన్నారావుపేట సహకార సంఘం సీఈఓ చిట్టే రవి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. నేను మిల్లర్ తో మాట్లాడి మీ ఎకౌంట్లో నగదు జమ అయ్యే విధంగా చూస్తానని ఆయన హామీ ఇవ్వడం జరిగింది. అయినా కూడా జమ కాకపోవడంతో 27 1 2026 రోజున మళ్లీ సీఈఓ చిట్టే రవి ఫోన్ చేసి సంప్రదించగా దానికి బదులుగా సీఈవో సమాధానం చెప్పకుండా సాయిరాం మిల్లు యజమాని పెరమండ్ల శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కొత్తపెల్లి కరుణాకర్ పేరుమీద నాకు ధాన్యం రాలేదు ఏం చేసుకుంటారో చేసుకో అని బదిలీ ఇవ్వడం జరిగింది. నాపై రాజకీయ కక్షలకు పాల్పడుతూ నన్ను ఇబ్బందులకు గురిచేస్తున్న సాయిరాం బిన్నీ రైస్ మిల్ యజమానిపై మరియు చెన్నారావుపేట సహకార సంఘం అధికారులైన సీఈఓ రవి, సిపిసి సెంటర్ ఉప్పరపల్లి ఇంచార్జ రమేష్ లపై చట్టరీత్ చర్య తీసుకుని నాకు న్యాయం చేయాలని బాధితుడు కొత్తపెల్లి కరుణాకర్ చెన్నారావుపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.

# రంగుల లోకంలో మిత్రుల కేళి

- **అంబరాన్నంటిన హోళీ సంబరాలు..!**

**శాయంపేట, మార్చి 03 (వుదయం ప్రతినిధి) :**

వసంత కాలం రాకతో ప్రకృతి పులకిస్తుంటే, రంగుల పండుగ హోళీ మిత్రుల మధ్య సరికొత్త ఉత్సాహాన్ని నింపింది. కులమతాలకు అతీతంగా, చిన్నా పెద్దా తేడా లేకుండా మిత్రులందరూ ఒకచోట చేరి రంగుల కేళిలో మునిగితేలారు. ఉదయం నుంచే మిత్రులందరూ కలుసుకొని 'హోళీ శుభాకాంక్షలు' తెలుపుకుంటూ పండుగను ప్రారంభించారు. ప్రకృతికి హాని చేయని సహజసిద్ధమైన రంగులను వాడుతూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. "చదువు, ఉద్యోగాలు, ఇతర వృతుల బిజీలో పడి తరచుగా కలుసుకోలేకపోతున్నాం. కానీ ఈ హోళీ పండుగ మమ్మల్ని మళ్ళీ చిన్ననాటి మిత్రులుగా మార్చేసింది. ఈ రంగుల పండుగ మా జీవితాల్లో సరికొత్త రంగులను నింపింది." అని మిత్రబృంద సభ్యులు తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఎరుపు, పసుపు, నీలం.. ఇలా రంగు రంగుల ముఖాలతో గుర్తుపట్టలేనంతగా మారిన మిత్రులు, ఆఖరికి గ్రూప్ ఫోటోలు దిగి ఈ మధుర స్మృతులను సెల్ ఫోన్ లలో బంధించుకున్నారు. ఈ వేడుక కేవలం రంగుల పండుగగానే కాకుండా, స్నేహానికి చిహ్నంగా నిలిచిపోయిందని భావించారు. ఈ వేడుకల్లో నాగెల్లి సురేష్, బొచ్చు కైలాస్, రాజు సికిందర్ , చదిరిక శ్రీనివాస్ ముదిరాజ్, మంతెన సంతోష్ నేత, గాదె భాస్కర్, కొగిల చంద్రమౌళి, దామెర రాజేందర్ ఈ వేడుకల్లో పాల్గొన్నారు.



# హోలీ వేడుకలు జరుపుకున్న పోలీసు అధికారులు సిబ్బంది

**జయశంకర్ భూపాలపల్లి మార్చి 03(వుదయం జిల్లా ప్రతినిధి):**

భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా హోలీ పండుగ వేడుకలు నిర్వహించబడ్డాయి ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది, పాత్రికేయ మిత్రులు ఉత్సాహంగా పాల్గొని పండుగను ఆనందంగా జరుపుకున్నారు.జిల్లా ఎస్పీ పోలీసు అధికారులతో కలిసి రంగులు చల్లుకుంటూ హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. స్నేహభావం, ఐక్యతకు ప్రతీకగా నిలిచే హోలీ పండుగను సురక్షితంగా, పరస్పర గౌరవంతో జరుపుకోవాలని సూచించారు.జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి హోలీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజంలో సౌభ్రాతృత్వం, ఆనందం, ఐక్యత మరింత పెరగాలని ఆకాంక్షించారు. పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, డిఎస్పీలు, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామస్తులతో హోలీ సంబరాలు జరుపుకున్న సర్పంచ్ రాజు

**జోగిపేట్, వు దయం:**

మంగళవారంఆందోల్ నియోజకవర్గం పరిధిలోని చౌటకూర్ మండలం లింగంపల్లి గ్రామంలో సర్పంచ్ బ్యాగరి రాజు మాట్లాడుతూ హోలీ పండుగ స్నేహభావానికి ఐక్యతలకు ప్రతీక అని అన్నారు సర్పంచ్ఆధ్వరంలో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు T. విజయ్ గ్రామ వార్డ్ మెంబర్ అనిల్ దాస్ గ్రామ యువకులు తలారి మోహన్ బి రమేష్ మొగులయ్య శ్రీహరి గంగాధర్ గంగాధర్ భూమయ్య చిన్నారులు మహిళలు పాల్గొన్నారు








## జనంతో రంగుల పండుగ
## ఎమ్మెల్సీ దంపతుల హోలీ వేడుకల సందడి

### హోలీ వేడుకలలో ఎం ఎల్ సి దంపతులు

రామచంద్రపురం, మార్చి 3(వుదయం)

రామచంద్రపురంలోని ఎమ్మెల్సీ అంజిరెడ్డి స్వగ్రామంలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ దంపతులు చిన్నారులు, మున్సిపాలిటీ కార్మికులతో కలిసి రంగుల పండుగను ఆనందంగా జరుపుకున్నారు.చిన్నారులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ సంబరాలను హోరెత్తించారు. ఎమ్మెల్సీ నివాసానికి వెళ్లి పిల్లలు రంగులు పోసి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. గ్రామంలో అంగరంగ వైభవంగా హోలీ పండుగ జరుపుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, చెడు పై సాధించిన విజయానికి ప్రతీకగా హోలీ పండుగను చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ కలిసి జరుపుకుంటారని తెలిపారు. ఈ రంగుల పండుగ అందరికీ సరికొత్త ఆనందాలను తీసుకురావాలని ఆకాంక్షించారు

రంగులు చల్లుకునేటప్పుడు ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా మహిళలు, పిల్లల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ పండుగను హుందాగా జరుపుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హైర్ బస్ డ్రైవర్స్, ఓనర్ల మధ్య నూతన జీతభత్యాల విషయంలో చర్చలు సఫలం



నర్సంపేట ,మార్చి 3 వుదయం ప్రతినిధి

నర్సంపేట హైర్ బస్ డ్రైవర్ నూతన జీత భత్యాల విషయంలో యజమానులు, డ్రైవర్స్ యూనియన్ ప్రతినిధులు చేసుకున్న వేతనాల ఒప్పంద సమయం డిసెంబర్ 2025 తో ముగిసినందున నూతన ఒప్పందం చేసుకోవడానికి డ్రైవర్ యూనియన్ నాయకులు యాజమాన్యాలకు వేతనాల డిమాండ్ నోటీసు ఇవ్వగా నర్సంపేట పట్టణంలో కార్మికులకు యజమాలకు మధ్య చర్చలు సఫలమై నూతన వేతనాల ఒప్పందం అగ్రిమెంట్ చేసుకోవడం జరిగినదని తెలిపారు. పల్లె వెలుగు డ్రైవర్ కు 15 రోజులకు వేతనం 18,500, ఎక్స్ప్రెస్ డ్రైవర్ కు 15 రోజులకు వేతనం 20,500టెంపరరీ డ్రైవర్ కు పల్లె వెలుగు బస్సు కు ఒక రోజుకు 1250 రూపాయలు. ఎక్స్ప్రెస్ టెంపరరీ డ్రైవర్ కు ఒక్క రోజుకు 1400 రూపాయలు. దసరా పండుగ సందర్భంగా ఒక సంవత్సరం సీనియారిటి వున్న ప్రతి డ్రైవర్ కు బోనస్ గా 2000 వేల రూపాయలు. ఇచ్చుటకు అంగికారం తెలిపినారుక్లీనర్ కు30 రోజులకు వేతనం 4500 రూపాయలు ఇచ్చుటకు అంగికారం తెలిపినారు. ఇట్టి అగ్రిమెంట్ 01/01/2026 నుండి 31/12/2028 సంవత్సరం వరకు వర్తించును. ప్రతి రెండు సంవత్సరములకు ఒకసారి ఇకనుండి ఉన్న వేతనాల పైన 10% పెంచి ఇవ్వాలని ఒప్పందం చేసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగిశెట్టి ప్రసాద్ తెలంగాణ హైర్ బస్ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు లక్కం ప్రభాకర్ దినేష్ రవీందర్ రెడ్డి భాస్కర్ రెడ్డి, హైర్ బస్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు నల్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కందికొండ రాజు ప్రధాన కార్యదర్శి కట్ల ప్రశాంత్, కోశాధికారి ఎరుకల రాజు, సోడ రంజిత్ కుమారు, రంజిత్, ప్రకాష్, శ్రీకాంత్, శ్రావణ్ తదితరు డ్రైవర్లు పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికులు
## అప్రమత్తంగా ఉండాలి




జన్నారం, మార్చ్ 3 (వుదయం విలేకరి)

గల్ఫ్ కార్మికులు అప్రమత్తంగా ఉండాలని టీజీ డబ్ల్యూ డబ్ల్యూ సి రాష్ట్ర కార్యదర్శి పాలాజీ శ్రీనివాస్ సూచించారు.గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు చేస్తున్న నేపథ్యంలో ఓమన్ శాఖ ఆధ్వర్యంలో వారు అత్యవసర సమావేశం ఏర్పరచుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

కొంతమంది కార్మికులు తెలియక ప్రస్తుత పరిస్థితులను వీడియోల రూపంలో చిత్రీకరించి సోషల్ మీడియాలో అప్లోడ్ చేయడం గల్ఫ్ దేశాల కఠిన చట్టాల ప్రకారం తీవ్రమైన సమస్యలకు దారితీస్తుందని అన్నారు.అలాంటి చర్యలు వ్యక్తిగత భద్రతకే కాకుండా ఇతర కార్మికుల భద్రతకూ ముప్పు కలిగించే అవకాశముందని పేర్కొన్నారు.కార్మికులంతా ఆయా దేశాల ప్రభుత్వాలు విడుదల చేస్తున్న అధికారిక గైడ్‌లైన్స్‌ను మాత్రమే అనుసరించాలని, అనవసర ప్రయాణాలు పూర్తిగా నివారించాలని, స్థానిక అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే విదేశాల్లో పని చేస్తున్న కార్మికులు తమ కుటుంబ సభ్యులతో ఎప్పటికప్పుడు ఫోన్ ద్వారా మాట్లాడి తమ క్షేమ సమాచారాన్ని తెలియజేయాలని కోరారు.

ఇంటికాడ కుటుంబ సభ్యులు సమాచారం లేకపోతే మరింత ఆందోళనకు గురవుతారని, అందువల్ల కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండేలా మనం నిరంతరం సమాచారం అందించడం ప్రతి కార్మికుడి బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పాలాజీ శ్రీనివాసు, ఒమాన్ శాఖ అధ్యక్షులు జావుదాల సత్తన్న, మస్కట్ కోఆర్డినేటర్లు గోగు దేవరాజు, తదితర కార్మికులు పాల్గొన్నారు.

# చెడుపై మంచి విజయమే హోలీ
## ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్



ఆర్మూర్ ప్రతినిధి , ఫిబ్రవరి 3, (వుదయం ):

చెడుపై మంచి విజయమే హోలీ పండుగ అని ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్, సిపి ఈరవత్రి రాజశేఖర్ చెప్పారు. ఆర్మూర్ పట్టణంలో హోలీ పండుగ సందర్భంగా మంగళవారం జర్నలిస్టులు ఫౌండేషన్ చైర్మన్ రాజశేఖర్ కు రంగులు పూసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోలీ పండుగ అంటే రంగుల పండుగనే కాకుండా చెడుపై విజయం అనే అర్థం ఉందన్నారు. ఈ పండుగను అందరూ కలిసిమెలిసి ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని అన్నారు. హోలీలోని రంగుల మాదిరిగా అందరూ కలిసిమెలిసి ఉండాలని ఆయన కోరారు. ఫౌండేషన్ తరపున గతంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని రాబోయే రోజుల్లో సైతం కార్యక్రమాలు చేపడతామన్నారు. జర్నలిస్టు మిత్రులకు రాజశేఖర్ రంగులు పూసి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు వినోద్ కుమార్,సాత్ పుతే శ్రీనివాస్, శ్రావణ్, నరేందర్, గోజురు మహిపాల్, బారడ్ గణేష్, మహేష్, తమ్మె వినోద్, వెంకటేశ్వర్లు, మ్యాక దినేష్, సామ సురేష్, ఘటడి అరుణ్, సాయి, అనిఫ్ ఫౌండేషన్ సభ్యులు రజని కిరాడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు హోలీ శుభాకాంక్షలు..

ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలకు అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. హోలీ పండుగను అందరూ కలిసిమెలిసి ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని కోరారు. ఈ పండుగను పేద, ధనిక అనే భేదం లేకుండా రంగుల మాదిరిగా కలిసిపోయి ఉల్లాసంగా జరుపుకోవాలన్నారు. అయ్యప్ప ఫౌండేషన్ తరపున

రాబోయే రోజుల్లో మంచి కార్యక్రమాలు చేపడతామన్నారు.

# కబ్జా ఆరోపణల నేపథ్యం
## నాయకుని కుంట కబ్జా చేస్తున్నారంటూ ఆరోపణలు...?





కుంట కబ్జాను అడ్డుకున్న జిపిఓ...?

బయ్యారం, వుదయం,మార్చి 3.

మండలంలోని బయ్యారం రెవిన్యూ పరిధిలో వెంకట్రాంపురం గ్రామపంచాయతీలోని నాయకుని కుంట సుమారు 12 ఎకరాల భూమి గత కొన్ని సంవత్సరాలుగా కబ్జాకు గురవుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.మంగళవారం కుంటలో మట్టి పోసి డోజర్ల సహాయంతో పూడ్చివేత పనులు సాగుతుండగా గ్రామస్తులు దానిని అడ్డుకోబోయారు.దీనితో కుంట కబ్జా చేస్తున్న రైతుకు,గ్రామస్తులకు మధ్య వాగ్వివాదం చేసుకున్నట్లు సమాచారం.గ్రామస్తులు సంబంధిత రెవిన్యూ పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో,బయ్యారం గ్రామ జిపిఓ ప్రభాకర్ సంఘటన స్థలానికి చేరుకొని పనులను నిలిపివేసినట్లు తెలిసింది.కుంటకు సంబంధించిన రెవిన్యూ భూమిగా ఆధారాలు ఏమైనా ఉంటే తాహశీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ పత్రాలను చూపించాలని రైతుకు సూచించారు.

దీనితో కుంటలో పని చేస్తున్న డోజరు, ట్రాక్టర్ లు పనులు నిలిపివేసినట్లు గ్రామస్తులు తెలిపారు.నాయకుని కుంట కింద సుమారు 10 నుంచి 15 ఎకరాల వరకు రైతుల భూమి సాగు చేస్తున్నట్లు, కుంటకు రెండు తూములు కూడా ఉన్నాయని వాటిని సిమెంట్ తో పూడ్చివేశారని, గ్రామస్తులు నుండి ఆరోపణలు ఉన్నాయి.కుంట పుడ్చడం వల్ల కింది రైతులకు నీరు లేకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటుతాయని తమ పంట పొలాలకు నీటి సదుపాయం ఉండదని ఆరోపిస్తున్నారు.

కుంట కబ్జాకు గురి కాకుండా పునరుద్ధరించాలని,లేనియెడల సంబంధిత జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని శోక్లాతండ గ్రామస్తులు,నాయకులు తెలిపారు. దీనిపై తాహశీల్దార్ నాగరాజును వివరణ కోరగా నాయకుని కుంటకు సంబంధించిన వివరాలు రికార్డులలో పూర్తిగా పరిశీలించి,తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు వారు తెలిపారు.

### పేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీ
# బలోపేతానికి కృషి చేయాలి
## డిసిసి అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డితో రాహుల్ గాంధీ

నారాయణపేట టౌన్ మార్చి3 (వుదయం ప్రతినిధి)




నారాయణపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీ నారాయణపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి కి సూచించారు. వికారాబాద్ జిల్లా అనంతగిరి పర్యాటక ప్రాంతంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్షులతో సంఘటన సృజన్ అభియాన్ శిక్షణ ముగింపు కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమానికి ఏఐసిసి అధినేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్,

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజ్ తదితరులు హాజరయ్యారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పార్టీ బలోపేతం ఇతర అంశాలపై దిశా నిర్దేశం చేసినట్లు డిసిసి అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి ముద్ర ప్రతినిధికి ఫోన్ ద్వారా తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించి పార్టీని మరింత పటిష్టం చేయాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. అలాగే డిసిసి అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులతో రాహుల్ గాంధీ కొంతసేపు మాటా మంతి నిర్వహించారు.

### మున్సిపాలిటీ లో విలీనమైన గ్రామాల పై
# ప్రత్యేక దృష్టి పెట్టాలి

జహీరాబాద్, మర్చి 3 (వుదయం )



జహీరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు మున్సిపల్ కమిషనర్, అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పారిశుద్ధ్యం, మంచినీరు, విద్యుత్ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టండి.నూతనంగా జహీరాబాద్ మున్సిపాలిటీ లో విలీనమైన గ్రామాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని రానున్న రంజాన్ పర్వదిన సందర్భంగా పట్టణంలో ప్రత్యేక ఏర్పాట్లను చేయాలని ,ముఖ్యంగా ప్రార్థన మందిరాల వద్ద పరిశుభ్రత ,ప్రత్యేక వీధి దీపాలు ఏర్పాటు వేసవికాలం దృష్టిలో పెట్టుకొని మంచినీరు,

విద్యుత్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని , అదేవిదంగా పెండింగ్ టాక్స్ (బకాయిలను) వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జైతు రామ్,మున్సిపల్ అధికారులు , కౌన్సిలర్ లు తంజీమ్,గౌస్ గోరి,జాకీర్, జాహేద్ అలీ ,మహిపాల్ యాదవ్,దీపక్,మాజీ కౌన్సిలర్ లు నామ రవికిరణ్ , అబ్దుల్లా, మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్ ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సమాజంపై అవగాహన పెంపొందించుకోవాలి!

హనుమకొండ టౌన్, మార్చి 03 (వుదయం ప్రతినిధి) :

ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం హనుమకొండ సమ్మయ్యనగర్ ప్రాంతంలో విస్తృత సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ప్రజలతో అనుసంధానం పెంపొందించడం, విద్యార్థుల్లో సామాజిక బాధ్యతా భావం బలపరచడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ అంజన్ రావు మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సమాజంలోని వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవాలని సూచించారు. యువత సమాజ సమస్యలను తెలుసుకుని పరిష్కార దిశగా చైతన్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు విద్యార్థుల్లో సేవాభావం, నాయకత్వ లక్షణాలు, సామాజిక స్పృహను పెంపొందిస్తాయని తెలిపారు.ఎన్ఎస్ఎస్ విభాగం అధికారిని డాక్టర్ శ్రీదేవి ఆధ్వర్యంలో పరిశుభ్రత కార్యక్రమం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీ, స్థానిక ప్రజలతో చర్చలు నిర్వహించారు.




## కార్పొరేట్ స్కూల్ పై
# ఆరోపణలు

చేవెళ్ల, మార్చి 3: (వుదయం)

ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని ఏబీవీపీ తీవ్ర విమర్శలు



చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని మంగళవారం శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తోందని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ప్రెసిడెంట్ (ఏబీవీపీ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మహిపాల్ ఆరోపించారు.సెలవు దినాల్లో కూడా పాఠశాలను నిర్వహిస్తూ విద్యార్థులపై అధిక ఒత్తిడి పెంచుతున్నారని, ఇది వారి మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందని ఆయన తెలిపారు. ప్రభుత్వ అధికారులను పట్టించుకోకుండా యాజమాన్యం తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.విద్యార్థుల హక్కులను కాపాడేందుకు సంబంధిత శాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి హారిక, అనిల్, హరికృష్ణ, మల్లేష్, మందిర్, లోకేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి లేకుండా చర్యలు



సర్పంచ్ వెంకట్ రెడ్డి

నారాయణపేట మార్చి3 (వుదయం ప్రతినిధి)

వేసవికాలంలో నీటి ఎద్దడి లేకుండా ప్రజలకు స్వచ్ఛమైన త్రాగనీరు సరఫరా చేస్తానని అప్పిరెడ్డి పల్లి సర్పంచ్ వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు నారాయణపేట మండల అప్పిరెడ్డి పల్లి గ్రామంలో వాటర్ ట్యాంక్ కు శుభ్రం చేసి క్లోరినేషన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. ప్రజలు నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అర్హులైన పేద వారందరికీ మంజూరు చేసే విధంగా చూస్తామన్నారు. ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులుఅనిల్ కుమార్.శ్రీనివాస్. యువకులు మాణిక్యప్ప.హన్మంత్.విక్రమ్. బొక్క నరసింహా.అశోక్. పారిశుధ్య కార్మికులు.భగవంత్ . కృష్ణయ్య.పోతుల నరసింహా.తదితరులు పాల్గొన్నారు.

### ఫార్మాస్యూటికల్ పరిశోధనలో
# ఎం. అనూషకు పీహెచ్.డీ.

పటాన్చెరు ( వుదయం)



ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థిని ఎం.అనూషను డాక్టరేట్ వరించింది. 'బయోలాజికల్ మ్యాట్రిక్స్ లో ఎంచుకున్న ఔషధాల అంచనా కోసం ఎల్సీ–ఎంఎస్/ఎంఎస్ పద్ధతుల అభివృద్ధి, ధ్రువీకరణ' అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాంరెడ్డి గొడెల మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.అనూష పరిశోధన, మానవ ప్లాస్మాలో క్యాన్సర్ నిరోధక ఔషధాలైన అస్కిమినిబ్, ఫ్రక్విన్టినిబ్, లుర్బినెక్టెడిన్ లను లెక్కించడానికి సున్నితమైన ఎల్సీ–ఎంఎస్/ఎంఎస్ పద్ధతులను అభివృద్ధి చేసి ధృవీకరించినట్టు తెలియజేశారు. ధృవీకరించబడిన పద్ధతులు అద్భుతమైన ఖచ్చితత్వం, ఖచ్చితత్వంతో పాటు స్థిరత్వాన్ని చూపించాయన్నారు. అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ మండలి మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండడంతో పాటు, ఫార్మకోకైనెటిక్, జీవ లభ్యత, క్లినికల్ అధ్యయనాలకు అనుకూలతను ప్రదర్శించాయని వివరించారు.అనూష సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఫార్మసీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.శివకుమార్, పలు విభాగాల అధిపతులు,

సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అంబరాన్నంటిన హోలీ సంబరాలు




రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 3, (వుదయం ప్రతినిధి )

రామకృష్ణాపూర్ పట్టణంలో హోలీ పండుగ సందర్భంగా మంగళవారం పుర ప్రజలు రంగులు పూసుకొని సంబరాలు జరుపుకున్నారు.

ఈ పండుగను పేద, ధనిక అనే భేదం లేకుండా రంగుల మాదిరిగా కలిసిపోయి ఉల్లాసంగా, ఉత్సాహంగా జరుపుకోన్నారు.

# బిజినెస్

## ప్రపంచమే మన మార్కెట్
# నాణ్యతలో రాజీ పడొద్దు



భారత్ అంతర్జాతీయ వాణిజ్యం లో సరికొత్త మైలురాళ్లను అధిగమిస్తోందని, పరిశోధన, అభివృద్ధిపై భారీగా పెట్టుబడులు పెట్టాల్సిన సమయం ఆసన్నమైందని ప్రధాని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలతో భారత్ కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు మన పారిశ్రామికవేత్తలకు అపారమైన అవకాశాలను కల్పిస్తున్నాయని ఈ సందర్భంగా ప్రధాని పేర్కొన్నారు.

ఈ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే మనం ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా ఉత్పత్తులను తయారు చేయడమే కాకుండా, వాటిని మించిన నాణ్యతను సాధించాలని పిలుపునిచ్చారు. అలాగే మన శక్తి సామర్థ్యాలను, తెలివితేటలను కేవలం ఒక్క అంశంపైనే కేంద్రీకరించాల్సి వస్తే, అది కచ్చితంగా 'నాణ్యత' మాత్రమే కావాలని ప్రధాని నొక్కి చెప్పారు. అంతర్జాతీయ మార్కెట్లో భారత్ తన ముద్ర వేయాలంటే నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని హెచ్చరించారు. మన వస్తువులు కేవలం మేలైనవిగా ఉండటమే కాకుండా, ఇతర దేశాల ప్రజల అవసరాలను, వారి అంచనాలను మించి ఉండాలని సూచించారు. ఇందుకోసం నిరంతరం అధ్యయనం చేస్తూ, ప్రపంచ మార్కెట్ ధోరణులను అర్థం చేసుకోవడం అత్యవసరమని ఈ సందర్భంగా ఆమర వివరించారు. విదేశీ వినియోగదారులకు అనువైన ఉత్పత్తులను సృష్టించినప్పుడే మనం ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల ద్వారా లభించే ప్రయోజనాలను పూర్తిస్థాయిలో అందుకోగలమని మోదీ పేర్కొన్నారు. ''అభివృద్ధి అనే రహదారి

కోసం సిద్ధంగా ఉంది, దానిని ఉపయోగించుకోవాల్సింది రే'' అంటూ పారిశ్రామిక రంగానికి దిశానిర్దేశం చేశారు.

## 98.44 శాతం
# రూ.2 వేల నోట్లు వెనక్కి

చలామణీలో ఉన్న 98.44 శాతం రూ.2 వేల నోట్లు తిరిగి బ్యాంకులకు చేరాయని భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) సోమవారం ప్రకటనలో వెల్లడించింది.ఈ ఏడాది ఫిబ్రవరి 28 నాటికి ఇంకా రూ.5,551 కోట్ల విలువైన పెద్ద నోట్లు ఇంకా ప్రజల వద్దే ఉన్నాయని తెలిపింది. 2023, మే 19న రూ. 2,000 నోట్ల ఉపసంహరణ ప్రకటన వెలువడే సమయానికి వ్యవస్థలో మొత్తం రూ. 3.56 లక్షల కోట్ల విలువైన నోట్లు ఉన్నాయి. ఈ నోట్లను ఆర్‌బీఐ చలామణి నుంచి ఉపసంహరించుకున్నప్పటికీ అవి చట్టబద్ధంగా చెల్లుబాటు అవుతాయి. ఎవరి వద్దనైనా ఆ నోట్లు ఉంటే ఆర్‌బీఐ కార్యాలయాల్లో డిపాజిట్ చేయవచ్చు లేదా మార్చుకోవచ్చు. 2023, అక్టోబర్ 9వ తేదీ నుంచి ఆయా నోట్లను వ్యక్తులు, సంస్థలు ఆర్‌బీఐ ఆఫీసుల్లో అందజేస్తే, ఆ మొత్తాన్ని వారి అకౌంట్లలో డిపాజిట్ చేసే అవకాశం కల్పించింది. అదేవిధంగా దేశవ్యాప్తంగా ఉన్న పోస్టాఫీసుల నుంచి కూడా ప్రజలు తమ వద్ద రూ. 2,000 నోట్లను ఆర్‌బీఐకి పోస్టల్ రూపంలో పంపి, తమ అకౌంట్లలో క్రెడిట్ చేయించుకొనే వీలు కల్పించింది.




# 'హర్మూజ్'లోకి నౌకలు వస్తే పేల్చేస్తాం



ప్రపంచానికి చమురు సరఫరా చేసే అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేసిన సంగతి తెలిసిందే. హర్మూజ్ జలసంధిలోకి ఏవైనా నౌకలు వస్తే పేల్చేస్తామని ఇరాన్ తాజాగా హెచ్చరించింది. దీంతో మిడిల్ ఈస్ట్ యుద్ధం భయంకరమైన మలుపు తిరిగింది. అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన దాడులకు ప్రతీకారంగా, ఇరాన్ తన అత్యంత శక్తివంతమైన వ్యూహాన్ని అమలులోకి తెచ్చింది. ప్రపంచ చమురు రవాణాలో ఐదో వంతు వాటా కలిగిన హర్మూజ్ జలసంధిని తాము పూర్తిగా మూసివేస్తున్నామని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ అధికారికంగా ప్రకటించింది. కేవలం మూసివేయడమే కాకుండా, ఈ మార్గం గుండా ఏ దేశానికి చెందిన నౌకలు, ఆయిల్ ట్యాంకర్లు ప్రయాణించడానికి ప్రయత్నించినా, వాటిపై క్షిపణులతో దాడులు చేస్తామని ఇరాన్ కమాండర్ ఇబ్రహీం జబారి అత్యంత కఠినమైన హెచ్చరికలు జారీ చేశారు. ''ఆ ప్రాంతం నుండి ఒక్క చుక్క చమురు కూడా బయటకు వెళ్లనివ్వం'' అని ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను గడగడలాడిస్తున్నాయి. ఈ హెచ్చరిక వెలువడిన వెంటనే అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు ఒక్కసారిగా ఎగబాకాయి. ఈ దిగ్బంధం వల్ల ముఖ్యంగా భారత్ వంటి దేశాలపై తీవ్ర ప్రభావం పడనుంది. హర్మూజ్ మార్గం గుండానే సౌదీ అరేబియా, యూఏఈ, కువైట్ మరియు ఇరాక్ నుండి భారత్‌కు చమురు సరఫరా జరుగుతుంది. ఇప్పుడు ఇరాన్ యుద్ధ నౌకలు, ఆత్మాహుతి డ్రోన్లు ఈ సన్నని సముద్ర మార్గంలో పహారా కాస్తుండటంతో, వందలాది ఆయిల్ ట్యాంకర్లు సముద్రం మధ్యలోనే నిలిచిపోయాయి. షిప్పింగ్ కంపెనీలు తమ నౌకల భద్రత దృష్ట్యా ఈ మార్గంలో ప్రయాణాన్ని రద్దు చేసుకున్నాయి. మరోవైపు ఈ వ్యవహారంపై అమెరికా రక్షణ విభాగం స్పందిస్తూ.. హర్మూజ్ జలసంధి అంతర్జాతీయ మార్గమని,

దానిని మూసివేసే హక్కు ఇరాన్‌కు లేదని స్పష్టం చేసింది. కాగా ఇరాన్ తన క్షిపణి వ్యవస్థలను తీరప్రాంతం వెంబడి మోహరించడంతో, ఏ క్షణంలోనైనా సముద్రంలో నౌకలపై దాడులు జరిగే అవకాశం ఉందని రక్షణ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## ఖతార్‌లో గ్యాస్ ఉత్పత్తి నిలిపివేత..
# ప్రపంచవ్యాప్తంగా పెరగనున్న ధరలు!

- పశ్చిమాసియా సంక్షోభం
- గ్లోబల్ ఎనర్జీ మార్కెట్‌లో పెను ప్రకంపనలు 1. ఖతార్ ఎనర్జీ ఉత్పత్తి నిలిపివేత
- దాడుల భావంఖతార్‌లోని కీలక ఇంధన కేంద్రాలైన స్లఫాన్, మెసయ్యిద్‌లపై రిగిన డ్రోన్ దాడుల నేపథ్యంలో, ప్రపంచంలోనే అతిపెద్ద ఎల్ ఎన్‌జీ (LNG) ఉత్పత్తి సంస్థ 'ఖతార్ ఎనర్జీ' తన కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేసింది.
- ప్రపంచ మార్కెట్‌కు షాక్: 50% పెరిగిన గ్యాస్ ధరలు ప్రపంచ సరఫరాలో 20% వాటా కలిగిన ఖతార్ నుంచి ఎగుమతులు ఆగడంతో అంతర్జాతీయ మార్కెట్ ఒక్కసారిగా అస్థిరతకు గురైంది. ముఖ్యంగా యూరోపియన్ మార్కెట్‌లో ధరలు 50% పెరిగి, 2022 రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నాటి గరిష్ట స్థాయికి చేరుకున్నాయి.3. స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ్: ప్రశ్నార్థకమైన గ్లోబల్ ఎనర్జీ సెక్యూరిటీకీలకమైన సముద్ర రవాణా మార్గమైన స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ్ ద్వారా సరఫరా నిలిచిపోవడం ప్రపంచ దేశాల ఇంధన భద్రతను ప్రమాదంలో పడేసింది.



గత నెల 28న ప్రారంభం అయిన యుద్ధం ప్రస్తుతం పశ్చిమాసియాలో ముదురుతుంది. ఈ కారణంగా ఖతార్‌లోని కీలక ఇంధన కేంద్రాలైన రాస్ లఫాన్, మెసయ్యిద్‌లపై జరిగిన డ్రోన్ దాడుల నేపథ్యంలో ప్రపంచంలోనే అతిపెద్ద ఎల్ఎన్‌జీ (ఒఔఉ) ఉత్పత్తి సంస్థ అయిన 'ఖతార్ ఎనర్జీ' తన ఉత్పత్తిని తాత్కాలికంగా నిలిపి వేసింది.

ప్రపంచ ఎల్ఎన్‌జీ సరఫరాలో దాదాపు 20 శాతం వాటా కలిగిన ఖతార్ నుంచి సరఫరా ఆగడంతో అంతర్జాతీయ మార్కెట్ ఒక్కసారిగా షాక్‌కు గురైంది. దీని ప్రభావంతో యూరోపియన్ మార్కెట్‌లో గ్యాస్ ధరలు ఏకంగా 50 శాతం పెరిగి, 2022 నాటి రష్యా-ఉక్రెయిన్ యుద్ధం తర్వాత అత్యంత గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ్ దుగా రవాణా నిలిచిపోవడం గ్లోబల్ ఎనర్జీ సెక్యూరిటీని ప్రశ్నార్థకం చేస్తోంది. భారతదేశానికి ఖతార్ అతిపెద్ద ఎల్ఎన్‌జీ సరఫరాదారు కావడంతో, ఈ సంక్షోభం మనపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. భారత్ తన గ్యాస్ అవసరాలలో సుమారు 50 శాతం వాటాను దిగుమతుల ద్వారానే తీర్చుకుంటుండగా, అందులో సగం కంటే ఎక్కువ ఖతార్ నుంచే వస్తుంది. ఉత్పత్తి నిలిపివేత సుదీర్ఘ కాలం కొనసాగితే, దేశీయంగా సీఎన్‌జీ, పీఎన్‌జీ ధరలు పెరగడంతో పాటు ఎరువుల తయారీ, విద్యుత్ ఉత్పత్తి రంగాలపై భారం పడనుంది. ఇప్పటికే భారత పెట్రోలియం శాఖ ప్రత్యామ్నాయ మార్గాల కోసం ఆఫ్రికా,

ఆస్ట్రేలియా వైపు చూస్తున్నప్పటికీ, అంతర్జాతీయంగా డిమాండ్ రగడం వల్ల దిగుమతి ఖర్చులు పెరిగి సామాన్యుడి జేబుకు చిల్లు పడే ప్రమాదం ఉంది.


## ఇరాన్ దాడులతో
# అమెజాన్ క్లౌడ్ యూనిట్లలో అంతరాయం




పశ్చిమాసియా ప్రాంతంలో నెలకొన్న యుద్ధ పరిస్థితుల కారణంగా అంతర్జాతీయ వాణిజ్య, వ్యాపార కార్యకలాపాల్లో గందరగోళం నెలకొంది. అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు ప్రతిస్పందనగా ఇరాన్ ప్రతీకార దాడుల మధ్య గ్లోబల్ టెక్ దిగ్గజం అమెజాన్ క్లౌడ్ యూనిట్లలో సమస్యలు తెలత్తాయని వెల్లడించింది. ముఖ్యంగా బహ్రెయిన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ)లోని అమెజాన్ క్లౌడ్ యూనిట్ డేటా సెంటర్లలో సోమవారం కనెక్టివిటీ సమస్యలు ఎదురయ్యాయని కంపెనీ తెలిపింది. ఇరాన్ దాడులు గల్ఫ్ వ్యాప్తంగా విమానాశ్రయాలు, ఓడరేవులు, నివాస ప్రాంతాలను తాకాయి. ఈ క్రమంలోనే తమ డేటా సెంటర్లను కూడా తాకడంతో మంటలు ఏర్పడ్డాయి.

యూఏఈలోని క్లౌడ్ యూనిట్ ఏడబ్ల్యూఎస్ జోన్‌లలో ఒకదానికి పూర్తిగా విద్యుత్తు సౌకర్యం లేకుండా పోయింది. తర్వాత కొంత రికవరీ సాధించామని, అయినప్పటికీ అదనపు కనెక్టివిటీ సమస్యలు, ఎర్రర్ కొనసాగుతోందని అమెజాన్ వివరించింది. దీనికి సంబంధించి దర్యాప్తు చేస్తున్నందున కస్టమర్లు ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలని సిఫార్సు చేసింది.

అలాగే, కంపెనీకి చెందిన బహ్రెయిన్ డేటా సెంటర్‌లో కూడా కనెక్టివిటీ సమస్యలు నెలకొన్నాయని సమాచారం. దీనిపై కంపెనీ స్పష్టమైన వివరాలు వెల్లడించలేదు.




## పీఎఫ్ వడ్డీ రేటు ఈసారి 8.25%..
# వరుసగా మూడో ఏడాది యథాతథం




ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ(ఈపీఎఫ్‌వో) వరుసగా మూడో ఏడాది ఉద్యోగుల భవిష్య నిధి డిపాజిట్లపై వడ్డీరేటును 2025-26 సంవత్సరం కోసం 8.25 శాతంగా ఖరారుచేసింది. గత ఏడాది ఫిబ్రవరిలో 2024-25 సంవత్సరం కోసం వడ్డీ రేటును 8.25 శాతంగా ఈవీఎఫ్‌వో కొనసాగించింది. 2022-23లో 8.15 శాతం ఉన్న వడ్డీ రేటును 2023-24 సంవత్సరానికి 8.25 శాతానికి స్వల్పంగా పెంచిన ఈపీఎఫ్‌వో వరుసగా మూడో సంవత్సరం కూడా ఇదే రేటును కొనసాగించింది. కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మాన్సుఖ్ మాండవీయ నేతృత్వంలో సోమవారం సమావేశమైన సెంట్రల్ బోర్డు ఆఫ్ ట్రస్టీస్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఈపీఎఫ్ డిపాజిట్లపై 8.25 శాతం వడ్డీని జమచేయాలని సిఫార్సు చేసినట్లు మంత్రిత్వశాఖ ఓ ప్రకటనలో తెలిపింది. వడ్డీ రేటును కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన తర్వాత సభ్యుల ఖాతాల్లో వడ్డీని ఈపీఎఫ్‌వో జమచేస్తుందని పేర్కొన్నది. నిర్వహణలో లేని ఖాతాల మూసివేత కోసం ఓ పైలట్ ప్రాజెక్టుకు సీబీటీ ఆమోదం తెలిపింది. రూ.1,000 అంతకన్నా లోపు క్లెయిమ్ చేసుకోని బ్యాలెన్సులను చెల్లించేందుకు ఉద్దేశించిన ఈ పైలట్ ప్రాజెక్టు కింద ఎటువంటి దరఖాస్తు తీసుకోకుండా ఈపీఎఫ్‌వో సభ్యుల ఖాతాలో డబ్బు జమచేయడం జరుగుతుంది.

ఇది విజయవంతమైన తర్వాత దీన్ని రూ.1,000 కన్నా ఎక్కువ బ్యాలెన్సు ఉన్న ఖాతాలకు వర్తింపచేయాలని ఈపీఎఫ్‌వో భావిస్తున్నది.

*ఈపీఎఫ్ ఖాతాదారులకు వరుసగా మూడో ఏడాది 8.25% వడ్డీ ఖరారు!స్థిరంగా ఈపీఎఫ్ వడ్డీ రేటు: 2025-26 ఆర్థిక సంవత్సరానికి కీలక నిర్ణయం.EPF Interest Rate: మారని వడ్డీ రేటు.. ఉద్యోగుల భవిష్య నిధిపై 8.25 శాతమే!వరుసగా మూడో ఏడాది 8.25 శాతంగా ఈపీఎఫ్‌వో వడ్డీ రేటు కొనసాగింపు.వడ్డీ రేటు ఖరారు: 2025-26 ఆర్థిక సంవత్సరానికి 8.25% వడ్డీ రేటును ఖరారు చేసిన ఈపీఎఫ్‌వో.గత రికార్డులు: 2023-24 నుండి కొనసాగుతున్న అదే వడ్డీ రేటు (8.25%).వడ్డీ రేట్ల ప్రయాణం: 2022-23లో 8.15% నుండి 8.25% కి చేరిన వృద్ధి.ఉద్యోగులకు ఊరట: స్థిరమైన వడ్డీ రేటుతో కోట్లాది మంది పీఎఫ్ చందాదారులకు లబ్ధి.*

## రూ. 3.12 లక్షల కోట్ల
# ఐటీ ఎగుమతులు

'హైదరాబాద్ కేవలం టెక్నాలజీ సేవలు అందించే స్థాయి నుంచి, ప్రపంచస్థాయి ఆవిష్కరణలు సృష్టించే కేంద్రంగా మారుతోంది. జీసీసీల ఏర్పాటులోనూ నగరం ఎంతో కీలకంగా ఉంటోంది' అని హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్ (హైసియా) వెల్లడించింది. ఇక్కడి నుంచి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.3.12 లక్షల కోట్ల ఐటీ ఎగుమతులు నమోదయ్యే అవకాశముందని పేర్కొంది. 10 లక్షలకు మించి ఉద్యోగులు ఐటీ రంగంలో సేవలు అందిస్తున్నారని వివరించింది. అంకురాలు, ఇతర చిన్న సంస్థల్లోని సిబ్బందినీ కలిపితే, వ్యవస్థాపకులు కృష్ణ ఎల్ల, అనంత్ టెక్నాలజీస్ వ్యవస్థాపకులు సుబ్బారావు పావులూరి సహా పలువురు జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులు ప్రసంగించనున్నట్లు తెలిపారు.ఇంకా ఎక్కువగానే ఉంటారని వెల్లడించింది. తెలంగాణ ప్రభుత్వం, ఎస్టీపీఐ భాగస్వామ్యంతో హైసియా 33వ వార్షిక సదస్సును ఈ నెల 5న నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ముఖ్య అతిథులుగా హాజరవుతారని హైసియా అధ్యక్షుడు ప్రశాంత్ నందెల్ల సోమవారం తెలిపారు. 'ఇంటెలిజెన్స్ ఎవ్రీవేర్: లీడింగ్ ది న్యూ ఎరా ఆఫ్ ట్రాన్స్‌ఫర్మేషన్' ఇతివృత్తంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ ఐటీ ప్రస్థానాన్ని వివరించే 'మేకింగ్ ఐటీ హ్యాపెన్' టేబుల్ బుక్, 'స్కేల్ అట్ హైదరాబాద్' నివేదికలనూ విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఉత్తమ ఐటీ కంపెనీలు, స్టార్టప్‌లకు అవార్డులు ప్రదానం చేయనున్నట్లు వివరించారు. అంకురాల అవార్డుల కోసం 294 దరఖాస్తులు రాగా, తుది జాబితా కోసం 40 సంస్థలను ఎంపిక చేశామని.. 10 సంస్థలకు అవార్డులు ఇస్తామని హైసియా ఉపాధ్యక్షుడు బిపిన్ పెండ్యాల వివరించారు. ఎంపికైన వాటిలో 36% స్టార్టప్‌లు సిరీస్ ఏ, బీ రౌండ్ల ద్వారా నిధులు సకరించాయని పేర్కొన్నారు. 12% స్టార్టప్‌లు ఏటా రూ.9 కోట్ల వార్షిక ఆదాయాన్ని మించినట్లు తెలిపారు. ఈ సదస్సులో భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు కృష్ణ ఎల్ల, అనంత్ టెక్నాలజీస్ వ్యవస్థాపకులు సుబ్బారావు పావులూరి

సహా పలువురు జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులు ప్రసంగించనున్నట్లు తెలిపారు.

# వుదయం సినిమా



## ప్యారడైజ్ ఆయా షేర్ అద్భుతమైన రెస్పాన్స్



నేచురల్ స్టార్ నాని మోస్ట్ ఎవైటెడ్ ప్రాజెక్ట్ 'ది ప్యారడైజ్ ఫస్ట్ సింగిల్ ఆయా షేర్ వరల్డ్ వైడ్ సంచలనం సృష్టించింది. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, ఎస్ఎల్వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. ప్రస్తుతం ఆయా షేర్ ప్రపంచవ్యాప్తంగా టాప్ లో ట్రెండ్ అవుతూ భారీ రెస్పాన్స్ అందుకుంటుంది. 'ది ప్యారడైజ్ చిత్రం ఆగస్టు 21న వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ఆయా షేర్ సాంగ్ కొరియోగ్రాఫర్ సుధన్ మాస్టర్ విలేకరలు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ పాట జర్నీ ఎలా మొదలైంది?**

ఈ సినిమా అవకాశం రావడానికి మొదటి కారణం దర్శకుడు శ్రీకాంత్ గారు. నేను దసరా సినిమాకి ప్రేమ్ రక్షిత్ మాస్టర్ దగ్గర అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ గా పని చేశాను ఆ సినిమా అంతా ట్రావెల్ అయ్యాను. అప్పుడే శ్రీకాంత్ గారు 'నువ్వు ఎప్పుడు కొరియోగ్రాఫర్ అవుతావు' అని అడిగారు. 'కొరియోగ్రాఫర్ అయితే కచ్చితంగా నేను సాంగ్ ఇస్తాను' అన్నారు. నేను కొరియోగ్రాఫర్ అవ్వాలి అని నిర్ణయించుకున్న తర్వాత మొదటి కలిసిన వ్యక్తి శ్రీకాంత్ గారే. ఇంతలో తమిళ్ నుంచి జననాయకన్ సినిమా అవకాశం కూడా వచ్చింది.

**డైరెక్టర్ గారు ఈ కథ గురించి మీకు ఏం చెప్పారు?**

నాకు కథ మొత్తం చెప్పలేదు. ఒక రూటేడ్ ఏరియాలో జరుగుతున్న స్టోరీ. ఆ ఏరియాలో ఉన్న ప్రజలకి ఒక ధైర్యాన్ని ఇచ్చే క్యారెక్టర్. ఈ క్యారెక్టర్ ని ఎలా చూపించాలనే దాని మీదే డిస్కషన్ జరిగింది. ఈ సాంగ్ మొత్తంలో ఒక ఆటిట్యూడ్ క్యారీ చేయాలని, సిచువేషన్ క్లారిటీగా చెప్పిన తర్వాత నే కొరియోగ్రఫీ మొదలు పెట్టాను.

**కొత్త సినిమాలు గురించి?**

ఈ సాంగ్ చూసి చాలా మంది కాల్స్ చేస్తున్నారు. ఈ సాంగ్ చూసిన తర్వాత మా నిర్మాత గారిని కొరియోగ్రఫీ గురించి అడిగారు. అలాగే నాకు చెన్నై నుంచి కూడా కాల్స్ వస్తున్నాయి.

## పెద్ది నుంచి రై రై రారా



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తన మ్యాసీవ్ మాస్ ఎక్స్‌ట్రావగాంజా 'పెద్ది' తో బాక్సాఫీస్‌ను అదరగొట్టడానికి సిద్ధమవుతున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ షాట్ గ్లింప్స్, అలాగే ఫస్ట్ సింగిల్ "చికిరి చికిరి"కు వచ్చిన సెన్సేషనల్ రెస్పాన్స్‌తో సినిమా దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దర్శకుడు బుచ్చిబాబు సానా ఈ చిత్రాన్ని ఎపిక్ స్కేల్‌లో తెరకెక్కిస్తూ, రామ్ చరణ్‌ను పూర్తిగా రగ్గడ్ అవతార్‌లో చూపిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను వెంకట సతీష్ కిలారు ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. సంగీతాన్ని ఆస్కార్ విజేత ఎఆర్ రెహ్మాన్ సమకూరుస్తున్నారు. తాజాగా మేకర్స్ రెండో సింగిల్ "రై రై రా రా"ను విడుదల చేశారు.

ఏఆర్ రెహ్మాన్ స్వయంగా ఆలపించిన ఈ పవర్ ఫుల్ డ్యాన్స్ నంబర్ పల్సేటింగ్ బీట్స్, ఇన్ఫెక్షియస్ రిథమ్‌తో అదిరిపోయే మాస్ ఎనర్జీని అందిస్తోంది. స్టార్ ఎంట్రీ సాంగ్ ఎలా ఉండాలో కొత్త బెంచ్‌మార్క్ సెట్ చేస్తూ, భారతీయ సినిమాలోనే అత్యంత భారీ, ఎలక్ట్రిఫైయింగ్ ఇంట్రడక్షన్ నంబర్‌లలో ఒకటిగా నిలిచేలా రూపుదిద్దుకుంది.

రామ్ చరణ్ తన ట్రేడ్‌మార్క్ మాస్ ఎనర్జీ, గ్రేస్‌ఫుల్ ఫినెస్ తో అదరగొట్టారు. ఆయన ఫ్లూయిడ్ మూవ్‌మెంట్స్, పవర్‌ఫుల్ ఫుట్‌వర్క్, కరిస్మాటిక్ ఎక్స్‌ప్రెషన్స్ ఈ పాటను ఇన్‌స్టంట్ చార్ట్‌బస్టర్‌గా మార్చేశాయి. జానీ మాస్టర్ అందించిన డైనమిక్ కొరియోగ్రఫీ విజువల్ ట్రీట్ గా నిలిచింది.

అనంత శ్రీరామ్ రాసిన సాహిత్యం పూర్తి మాస్ అప్పీల్‌తో ఆకట్టుకుంది, ప్రతి లైన్ రామ్ చరణ్ స్క్రీన్ ప్రెజెన్స్‌ను మరింత ఎలివేట్ చేస్తోంది. ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్లా అందించిన విజువల్ సెటప్, సినిమాటోగ్రాఫర్ R. రత్నవేలు గ్రాండియర్ లెన్సింగ్‌తో ఈ సాంగ్ లార్జ్ స్క్రీన్ ఫీస్ట్‌గా నిలిచింది. ఈ భారీ స్టార్ ఎంట్రీ నంబర్ రామ్ చరణ్ అద్భుతమైన స్క్రీన్ ప్రెజెన్స్‌ను సెలబ్రేట్ చేస్తూ, సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లింది. భారతీయ సినీ చరిత్రలోనే బిగ్గెస్ట్ ఇంట్రడక్షన్ సాంగ్‌లలో ఒకటిగా నిలిచింది.

## సరస్వతి అందరికీ కనెక్ట్ అవుతుంది

### నిర్మాత పూజా శరత్ కుమార్



వెర్సటైల్ పాత్రలతో అలరిస్తున్న వరలక్ష్మి శరత్ కుమార్ స్వీయ దర్శకత్వంలో, తన సోదరి పూజా శరత్ కుమార్ తో కలిసి దోస డైరీస్ బ్యానర్ పై నిర్మిస్తున్న చిత్రం 'సరస్వతి'. హైకాన్సెప్ట్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులలో క్యురియాసిటీ పెంచింది. మార్చి 6న ఈ సినిమా థియేటర్స్ లో విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత పూజా శరత్ కుమార్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**సరస్వతి ఎలా ఉండబోతుంది?**

సరస్వతి మంచి థ్రిల్లింగ్ ఎలిమెంట్స్, ట్విస్టులు ఉన్న వన్ ప్యాకేజ్ పటాక. మీరందరూ చాలా ఎంజాయ్ చేస్తారు. రెండు గంటల సినిమాని ఎంత గ్రిప్పింగా చేయాలో అంత అద్భుతంగా సినిమాని తీర్చిదిద్దాం.

**ప్రియమణి క్యారెక్టర్ గురించి?**

ఆ క్యారెక్టర్ గురించి ఇప్పుడే ఎక్కువ రివిల్ చేయకూడదు. వరలక్ష్మి మంచి విజన్ తో ఆ క్యారెక్టర్ ని డిజైన్ చేసింది. ఆ క్యారెక్టర్ కి ప్రియమణి గారు పర్ఫెక్ట్ యాప్ట్. చాలా మంచి పెర్ఫార్మన్స్ ఇచ్చారు.

**మీ బ్యానర్ దోశ డైరీస్ గురించి ?**

బ్యానర్ కి ఏదైనా మంచి పేరు పెట్టాలి అనుకున్నప్పుడు ఫుడ్ తో కనెక్షన్ నా పేరు అయితే అందరికీ కనెక్ట్ గా ఉంటుందని అనుకున్నాం. వరలక్ష్మికి దోశ చాలా ఫేవరెట్. దోస డైరీస్ ఐడియా అందరికీ నచ్చింది.

**సరస్వతి సినిమాకి ఇన్స్పిరేషన్ ఏంటి?**

ఇదొక క్రైమ్ థ్రిల్లర్. చాలా మంచి సోషల్ మెసేజ్ ఉం.ది ఈ ట్రైలర్ లో ప్రతి అమ్మాయి సరస్వతి లాగా ఉండదు సమయం వస్తే కాళీలా మారుతుంది అనే ఒక డైలాగ్ ఉంది. ఈ కథ వెనుక ఉన్న ఆలోచన అదే. ఒక స్ట్రాంగ్ విమెన్ క్యారెక్టర్ ఇందులో చూస్తారు. చాలా బలమైన కథ ఇది. వరలక్ష్మీ చాలా పర్సనల్ గా కనెక్ట్ అయిన కథ.

**ఈవిన్ గురించి?**

ఈ కథ ఈటీవీ బాపినీడు గారి చెప్పాం, వారికి చాలా నచ్చింది. మేమే చేస్తామని చెప్పారు.

**ఇందులో కోర్టు సీన్స్ ఎలా ఉంటాయి?**

ఇందులో కోర్ట్ సీన్స్ చాలా ఇంపార్టెంట్. దాదాపు 7 నిమిషాల సింగిల్ షాట్ ఒకటి ఉంది. అది చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంటుంది. సినిమా చూస్తున్నప్పుడు ఆడియన్స్ కథకి చాలా కనెక్ట్ అవుతారు. అందరు ఆడియన్స్ చూడదగ్గ సిని ఇది.

**గీతా ఫిలిం డిస్ట్రిబ్యూషన్ గురించి?**

బన్నీ వాసు గారికి కంటెంట్ చాలా నచ్చింది. రిలీజ్ చేయడానికి ముందుకు వచ్చారు.

అలాగే బాలకృష్ణ గారికి ట్రైలర్ చాలా నచ్చింది. ఆయన విజివల్స్, డైలాగ్స్ చాలా ఎంజాయ్ చేశారు. దాదాపు గంటపాటు మాతో సమయాన్ని స్పెండ్ చేయడం చాలా హ్యాపీగా అనిపించింది.

**కొత్త ప్రాజెక్ట్స్ గురించి?**

కొన్ని స్క్రిప్ట్స్ మీద వర్క్ చేస్తున్నాము. ఫైనల్ అవ్వగానే పూర్తి వివరాలు తెలియజేస్తాం.

## రేపు ఉదయం 10 గంటలకు

### సస్పెన్స్ థ్రిల్లర్ ఫస్ట్ లుక్ విడుదల



సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాలకు ఎప్పుడూ ప్రేక్షకుల ఆదరణ ఉంటుంది. 'ఓ పిట్ట కథ', 'అన్నపూర్ణ ఫోటో స్టూడియో' సినిమాలకు దర్శకత్వం వహించిన చెందు ముద్దు నుంచి వస్తున్న తాజా సస్పెన్స్ థ్రిల్లర్ 'రేపు ఉదయం 10 గంటలకు'. మ్యాంగో మాస్ మీడియా సమర్పణలో విడుదలవుతోన్న చిత్రమిది. మార్చి 3, మంగళవారం ఇంటెన్స్ ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేశారు.

'రేపు ఉదయం పది గంటలకు' సినిమాలో అభినవ్ గోమటం, హెబా పటేల్, చైతన్య రావు, కిరీటి దామరాజు, వాసు ఇంటూరి, సాహితి అవంచ, మోహిత్ ప్రధాన తారాగణం. ఫస్ట్ లుక్ పోస్టర్ చూస్తే... గడియారాన్ని హైలైట్ చేశారు. టైటిల్ వెనుక ఒక క్లాక్, నటీనటులు అందరి వెనుక మరొక క్లాక్ ఉన్నాయి. టైటిల్ వెనుక గడియారంలో పది గంటలు చూపిస్తే... ఆర్టిస్టుల వెనుక గడియారంలో రెండు గంటల సమయాన్ని చూపించారు. వీటి వెనుక కథ తెలియాలంటే టీజర్, ట్రైలర్ విడుదల వరకు వెయిట్ చేయాలి.

చెందు ముద్దు దర్శకత్వం వహించిన 'రేపు ఉదయం పది గంటలకు' సినిమాను రామ్ వీరపనేని నిర్మిస్తున్నారు. త్వరలో థియేటర్లలో విడుదల చేయనున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో చిత్ర బృందం బిజీగా ఉంది. త్వరలో విడుదల తేదీని వెల్లడించనున్నారు.





## మూడేళ్ల వివాహా బంధాన్ని ఘనంగా సెలెబ్రేట్

మంచు మనోజ్, భూమా మౌనికా రెడ్డి ఈ రోజు (మార్చి 3) తమ మూడవ వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నారు. సన్నిహితులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషుల మధ్య ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. సినిమా, ఫ్యామిలీ మధ్య ఉన్న రిలేషన్ కారణంగా ఈ ఇద్దరూ ఒక్కటయ్యారని అంతా అనుకుంటారు. కానీ ఇద్దరిలో ఉన్న క్రమశిక్షణ, జీవిత లక్ష్యాల కారణంగా ఒక్కటయ్యారు. అలా పరిచయం ప్రేమగా మారి ఇద్దర్నీ జీవిత ప్రయాణంలో ఒకే దారికి తీసుకు వచ్చింది.



మూడు సంవత్సరాల వైవాహిక బంధం తర్వాత మనోజ్ భూమ కుటుంబం మరింత అందంగా పెరిగింది. కుమారుడు ధైరవ్‌తో పాటు ఏప్రిల్ 2, 2024న జన్మించిన దేవసేన శోభ ఎంఎంతో మనోజ్, మౌనికల జీవితం మరింత అందంగా, ఆదర్శవంతంగా మారింది. వృత్తిపరంగా మనోజ్‌కి వివాహం తరువాత మరింత కలిసి వచ్చింది. 'భైరవం', 'మిరాయ్' అంటూ వరుసగా బ్లాక్ బస్టర్ హిట్లను కొట్టేశారు. అతని అద్భుతమైన స్క్రీన్ ప్రజెన్స్, మాస్ అప్పీల్‌ను ఈ సినిమాలు పునరుద్ఘాటించాయి. ప్రేక్షకుల్లో మనోజ్‌కి ఉన్న చెరగని ప్రేమకు, అభిమానానికి ఈ చిత్రాలకు లభించిన ఆదరణే నిదర్శనం.

ప్రస్తుతం మనోజ్ 'డేవిడ్ రెడ్డి' షూటింగ్‌తో బిజీగా ఉన్నారు. ఇది ఇప్పటికే భారీ అంచనాల్ని క్రియేట్ చేసింది. ఇంకా మరిన్ని ప్రాజెక్టుల్ని మనోజ్ పట్టాలెక్కించే పనిలో ఉన్నారు. ఇక సినిమాలే కాకుండా మనోజ్ గత ఏడాది నవంబర్‌లో మోహన రాగ మ్యూజిక్‌ను ప్రారంభించారు. కొత్త వారిని, నూతన ప్రతిభను ప్రోత్సహించడానికి ప్రపంచ వేదికపై తెలుగు సంగీతాన్ని ఉన్నతీకరించడానికి అంకితమైన మ్యూజిక్ లేబుల్‌గా ఇది రానుంది. మౌనిక సైతం తన సొంత సామ్రాజ్యాన్ని నిర్మించుకుంటున్నారు.





## 6న కాక్రోచ్ గ్రాండ్ రిలీజ్





సొంత ఊరు, గంగపుత్రులు, ఒక రొమాంటిక్ క్రైమ్ కథ, గల్ఫ్, వలస వంటి చిత్రాలతో అవార్డులు, ప్రేక్షకుల రివార్డులు అందుకున్న డైరెక్టర్ పి. సునీల్ కుమార్ రెడ్డి రూపొందిస్తున్న తాజా చిత్రం "కాక్రోచ్". ఈ చిత్రంలో అభిలాష్ సుంకర, ప్రేమసన్, నవీన్, తీర్థ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. "కాక్రోచ్" సినిమాను శ్రీ లక్ష్మి పిక్చర్స్ బ్యానర్ పై బి.బాపిరాజు, ముతుకి నాగసత్యనారాయణ నిర్మిస్తున్నారు.ఈ సినిమా మార్చి 6న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతుంది. ఈ మూవీ దర్శకుడు పి. సునీల్ కుమార్ రెడ్డి, నిర్మాత బి. బాపిరాజు.

## ప్రేక్షకులకు నచ్చుతుంది

### హీరోయిన్ లయ



'మిస్సమ్మ', 'అదిరిందయ్యా చంద్రం', 'టాటా బిర్లా మధ్యలో లైలా' లాంటి క్లాసిక్ ఎంటర్‌టైనర్స్ తర్వాత శివాజీ, లయ జంటగా నటించిన సినిమా 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'. 'లిటిల్ హార్ట్స్', 'రాజు వెడ్స్ రాంబాయి' లాంటి విజయాల తర్వాత ఈటీవీ విన్‌తో కలిసి ప్రముఖ నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి విడుదల చేస్తున్న సినిమా ఇది. తాజాగా విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేసింది. క్రైమ్‌కామెడీ ఫ్యామిలీ థ్రిల్లర్‌గా వస్తున్న 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' సినిమాను ఈటీవీ విన్ అసోసియేషన్‌తో శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రిక్కి సమర్పణలో హీరో శివాజీ స్వయంగా నిర్మిస్తుండగా.. సుధీర్ శ్రీరామ్ తెరకెక్కించారు. మార్చి 6న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈసందర్భంగా హీరోయిన్ లయ ఈ చిత్ర విశేషాల గురించి విలేకరులతో మాట్లాడారు.

**20 ఏళ్ల తరువాత శివాజీ గారితో నటించడం ఎలా అనిపించింది?**

శివాజీ గారు నేను కలిసి నటించి 20 ఏళ్లు అవుతుంది. ఈ చిత్రంలో నటించాలి అనగానే ఫ్యామిలీ డ్రామా అనుకున్నాను. కానీ ఇది అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్‌టైనర్ అనగానే నాకు ఇష్టమైన జోనర్‌లో ఉంది అనిపించింది. నాకు కామెడీ సినిమాలంటే ఇష్టం. అందరికి కనెక్ట్ అయ్యే సినిమా ఇది.

**ఈ సినిమా మొదట్లో ఓటీటీకి అనుకున్నారు? ఇప్పుడుథియేటర్‌లో విడుదల కాబోతుంది?**

ప్రారంభంలో థియేటర్‌కే అనుకున్నాం. కానీ మధ్యలో అనుకోకుండా ఓటీటీలో స్ట్రీమింగ్ అన్నారు. నన్ను నేను పెద్ద స్క్రీన్‌లో చూసుకోవడం అలవాటు కాబట్టి ఓటీటీ అనగానే కొంచెం డిజప్పాయింట్ అయ్యాను. అయితే మళ్లీ చాలా మంది ప్రముఖులు సినిమా చూసి ఇది థియేటర్‌లో విడుదల చేసే సినిమా అని అనడంతో మళ్లీ థియేటర్‌లోకి రాబోతుంది.

**సినిమా మీద మీ అంచనాలు ఎలా ఉన్నాయి?**

ట్రైలర్ బాగుంది. అందరికి నచ్చింది అంటున్నారు. సినిమా కూడా చాలా ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుంది. అందరిని సంతృప్తిపరిచే సినిమా ఇది. అందరూ ఓ మంచి సినిమా శాటిస్‌ఫాక్షన్‌తో వెళ్లిపోతారు.

**మీ తదుపరి సినిమాలు?**

వదల అనే సినిమాలో జగపతిబాబు భార్యగా చేస్తున్నాను. శ్రీకాంత్‌తో కూడా ఓ సినిమా చేస్తున్నాను. నాగేశ్వర రెడ్డి దర్శకుడు. యమలీల తరహాలో సోషియో ఫాంటసీ సినిమా. వదల అనేది సైకలాజికల్ థ్రిల్లర్. డిఫరెంట్ జోనర్‌లో ప్రయత్నిస్తున్నాను.

**మీ పాత్ర ఈ సినిమాలో ఎలా ఉంటుంది?**

ఈ చిత్రంలో నేను ఉత్తర పాత్రలో నటించాను. ఇప్పటి వరకు నన్ను నేను ఇలాంటి పాత్రలో చూసుకోలేదు. నాకు కూడా ఈ పాత్ర వినగానే ఎంతో ఎక్సయిటింగ్‌గా అనిపించింది. మంగపతిలాంటి పవర్‌ఫుల్ పాత్ర చేసిన హీరోను డామినేట్ చేసే పాత్ర నాది. కానీ శివాజీ గారు ఎంతో ఎంకరైజ్ చేశారు. నా రోల్ బాగా నచ్చింది. నేను, శివాజీ కలిసి నటించిన సన్నివేశాలు ఎంతో హిలేరియస్ గా ఉంటాయి.

## 6న మిషన్ సి -1000 గ్రాండ్ రిలీజ్

ఎస్వి క్రియేషన్ తమ ప్రతిష్టాత్మక పాన్‌ఇండియా యాక్షన్ థ్రిల్లర్ ''మిషన్ సి 1000'' మార్చి 6న దేశవ్యాప్తంగా ఘనంగా విడుదల చేయనున్నట్లు ప్రకటించింది.

దర్శకత్వం వహించి, ప్రధాన పాత్రలో నటించిన తేజేశ్వర్, ఈ చిత్రాన్ని తెలుగు, హిందీతో పాటు అనేక భారతీయ భాషల్లో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. దేశభక్తి, శాస్త్ర విజ్ఞానం, హైవోల్టేజ్ యాక్షన్ మేళవింపుతో రూపొందిన ఈ కథలో రామ్ (తేజేశ్వర్) అనే ధైర్యవంతుడు, నిబద్ధత గల యువకుడు కీలక పాత్ర పోషిస్తాడు. భారతదేశ గౌరవాన్ని దెబ్బతీయాలని చూస్తున్న ఒక ప్రమాదకర ఉగ్రవాద సంస్థ లక్ష్యంగా మారిన అద్భుత శాస్త్రీయ సూత్రాన్ని కాపాడటమే అతని మిషన్. దేశ రక్షణ, జాతీయ సమగ్రత, సాంస్కృతిక అవగాహన, యువత సాధికారత వంటి శక్తివంతమైన అంశాలను ఈ చిత్రం ప్రతిపాదిస్తుంది. ఉత్కంఠభరిత యాక్షన్ సన్నివేశాలు, భావోద్వేగ ఘట్టాలు, బలమైన నేపథ్య సంగీతంతో ఈ చిత్రం ప్రేక్షకులకు ఓ మాస్ ఎలివేషన్ అనుభూతిని అందించనుంది.



Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda,RTC X Roads, Hyderabad - 500020, Telangana.
Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.